***రాజకీయ అవినీతిని అరికట్టకుండా దేశం నుంచి దాన్ని పారద్రోలడం అంత సులభం కాదు. అందుకు నడుం కట్టడం అంటే గొంగళిలో కూర్చొని వెంట్రుకలు ఏరుకున్నట్లుగా ఉంటుంది. ఏదిఏమైనా ఎన్నో ప్రయాసలకు ఓర్చి మరెన్నో సంస్థలను, బ్యాంకులను ఒప్పించి, మెప్పించి వేలాది కోట్ల రూపాయల అప్పును వడ్డీతోసహా ప్రతిపైసా చెల్లించాల్సింది ప్రజాధనం నుండే అనే విషయాన్ని విస్మరించకూడదు. అప్పులు తెచ్చుకుంటున్న నిధులు ఇలా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యంలో పాలకులపై ఉంది.***

**దామెర్ల సాయిబాబ**

ధర్మాధర్మాలు తెలియవని కాదు. మొదటిది వంటబట్టడం లేదు, రెండోది వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది అవినీతి విషయంలో కొందరు పెద్దలు వ్యవహరిస్తున్న తీరు. ఏ కోణంలో చూసినా అవినీతికి పాల్పడడం ధర్మం కాదని అందరికి తెలిసిందే. పైగా అది చట్టప్రకారం నేరం కూడా. కానీ అవినీతికి పాల్పడే వారు దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్నారు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామని పాలకపెద్దలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప ఏమాత్రం తగ్గడం లేదు. దేశ ప్రధాని నరేంద్రమోడీతోసహా అనేక మంది ముఖ్యమంత్రులు అవినీతిపై యుద్ధమే ప్రకటించారు. అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఎంతటివారినైనా వదిలే ప్రసక్తి లేదని మంత్రులు కూడా ఇందుకు మినహాయింపు కాదని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోసహా ఎందరో కీలక బాధ్యత వహిస్తున్న నేతలు పదేపదే చెప్తున్నారు. ఎంతమంది నేతలు ఎన్నిరకాల విన్యాసాలతో చెప్పినా, హెచ్చరికలు జారీ చేసినా అవినీతి మాత్రం అంతకంతకు పెరిగిపోతున్నది. ముఖ్యంగా ఉన్నత స్థాయిలో జరుగుతున్న అవినీతికి అడ్డులేకుండా పోతున్నది. ఆ స్థాయిలో అరికట్టేందుకు గతంలో కొన్ని ప్రయత్నాలు జరిగినా నిలువరించ లేకపోతున్నారు. కిందిస్థాయిలో అవినీతిని అరికట్టే ముందు ఉన్నత స్థాయిలో ముఖ్యంగా రాజకీయాల్లో అవినీతిని నియంత్రించే ప్రయత్నం చేస్తే బాగుంటుందనే అభిప్రాయంతో ఒక వ్యూహం ప్రకారం ఏకంగా ప్రత్యక్షంగా లంచం ఇచ్చి ఒక మంత్రినే ఇంటికి పంపారు. అప్పట్లో అది పెద్ద సంచలనం రేపింది. ఆ చర్యతో ఆ నాయకుడి రాజకీయ జీవితానికి ఫుల్‌స్టాప్ పడింది. కొంతకాలంలో అధికారుల్లో, నేతల్లో అవినీతిపట్ల కొంత భయాందోళనలు ఉన్నా ఆ తర్వాత క్రమేపీ సన్నగిల్లి గతంలో కంటే మించి ప్రబలిపోయింది. గత రెండు, మూడు దశాబ్దాలుగా అదుపు తప్పుతున్నదనే చెప్పొచ్చు. ఆశయం, నైతిక విలువలు, మానవత్వం వంటివి రానురాను అడుగంటిపోతున్నాయి. ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందుతున్నది. కష్టపడకుండా తెల్లవారే సరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశ చేయరాని, చేయకూడని పనులను చేయిస్తున్నది. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడులను పట్టించుకోవడం లేదు. అందుకే ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలు క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలుకు నోచుకోలేకపోతున్నాయి. ప్రభుత్వాలు మారి కొత్త ప్రభుత్వాలు వచ్చినప్పుడు గత ప్రభుత్వాలపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణలు చేయించడం సర్వసాధారణమైంది. వాటిలో కూడా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి రుజువులతో న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబెట్టలేకపోతున్నారు. నిరుపేదలకు ఇచ్చే ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డుల్లో కానీ వృద్ధాప్య పింఛన్, సంక్షేమ కార్యక్రమాలు ఏవి తీసుకున్నా దేశవ్యాప్తంగా దళారులతో ఈ అవినీతి అధికారులు చేయి కలిపి ప్రజాసొమ్మును ఎలా భోం చేస్తున్నారో తెలియని విషయాలు ఏమీ కావు. అదేకాదు ప్రాజెక్టుల నిర్మాణాలు కానీ, ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో ఏకంగా పర్సెంటేజీ నిర్ణయించి తీసుకుంటున్న విషయం బహిరంగ రహస్యమే, అందుకే అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లు పడకతప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుతూ ఉంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అవినీతి కూడా అక్కడే ఏదో ఒకరూపంలో ఉంటుంది. అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు. ఇది అందరికి తెలిసిందే. కానీ తెలుగు రాష్ట్రాలతో సహా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. లక్షలాది కోట్ల రూపాయల ప్రజా సొమ్మును గుమ్మరిస్తున్నారు. ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం ఒకటేమిటి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఈ అవినీతిని నియంత్రించకపోతే లక్ష్యాలను సాధించలేరనేది అందరికి తెలిసిందే. అవినీతిని అడ్డుకొని ప్రజాధనాన్ని కాపాడేందుకు ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగు తూనే ఉన్నాయి. అవినీతి అధికారులను వదిలిపెట్టం, అవినీతికి పాల్పడేవారు ఎంతటివారైనా కఠిన శిక్షల నుంచి తప్పించుకోలేరు. అవినీతిని కూకటివేళ్లతో నిర్మూలించడమే తమ ధ్యేయమంటూ ఎన్ని రకాల అభినయాలతో చెప్పవచ్చో అన్నిరకాలుగా విన్యాసాలు పాలకులు చేస్తూనే ఉన్నారు. అవినీతిని నియంత్రించేందుకు ఆరు దశాబ్దల క్రితమే

**ఒక్క మాట**

అవినీతి నిరోధక శాఖను ఏర్పాటు చేశారు. కేంద్రస్థాయిలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)ను నెలకొల్పారు. ఇవే కాక మరెన్నో నిఘా విభాగాలున్నాయి. ఎన్నోచట్టాలు చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చుచేశారు, చేస్తున్నారు. వేలాది మంది అధికారులను వలపన్ని పట్టుకున్నారు. మరెందరినో ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టినందుకు అరెస్టులు చేసి జైళ్లకు పంపారు. ఆస్తులను రికవరీ చేశారు. కానీ అవినీతి ఏమాత్రం తగ్గడంలేదు. ఊదురుగొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లార్పుతున్నట్లు ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా, ఎంత మంది అధికారులను నియమించినా, ఎంతమందిపై చర్యలు తీసుకున్నా అవినీతిని నియంత్రించలేకపోతున్నది. రోజురోజుకు విజృంభిస్తున్నది. ఇందుగలడు అందులేడన్న సందేహం వలదన్నట్లుగా అంతటా వ్యాపించిపోయింది. అవినీతి అధికారులకు భయభక్తులు లేకుండా పోతున్నది. పరాకాష్ఠకు చేరిందన్నా తప్పుకాకపోవచ్చు. కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు, ప్రజాసేవ ముసుగులో చెలామణి అవుతున్న మరికొందరు రాజకీయ నాయకుల దళారుల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. వారి రాజకీయ అధికారం దాటి సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అయితే మూడోకంటికి తెలియకుండా జరుగుతున్న అవినీతిని పట్టుకోవడం కష్టమైనా వాటిని వలపన్ని పట్టుకోగలుగుతున్నారు. కనుక బాహాటంగా నిర్లజ్జగా జరుగుతున్న అవినీతిని పసికట్టలేకపోవడం అనే ప్రశ్నే ఉదయించదు. అంతేకాదు అవినీతి ఏ శాఖలో, ఏ స్థాయిలో ఉన్నదో ఎసిబి అధికారులకే కాదు ప్రజలకు కూడా బాగా తెలుసు. ఎలా అదుపు చేయాలో అధికారులకు తెలుసు. నిత్యం లక్ష్మీప్రసన్నంతో కళకళలాడే కొన్ని ప్రభుత్వ విభాగాల్లో కొందరు అధికారులు బాహాటంగా డిమాండ్ చేసి వసూలు చేసుకుంటున్నారు. పబ్లిక్‌గా జరుగుతున్న ఈ దోపిడీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. శృతి మించిపోతున్నది. దేనికైనా హద్దూ అదుపు ఉండాలి. దారులుకొట్టి బతికే బందిపోట్లు సైతం దోపిడీకి దోపిడీకి కొంత వ్యవధి ఇస్తారు. ఇదంతా తెలిసినా రాజకీయ జోక్యంతో అధికారులు స్వతంత్రంగా, చట్టపరంగా వ్యవహరించలేకపోతున్నారు. పశువును కట్టేసి దూరంగా మేతవేస్తే ఎలాంటి ఉపయోగం ఉంటుందో వేరే చెప్పక్కర్లేదు. చట్టంలో కూడా కొన్ని లోపాలు ఉన్నాయి. చట్టం ముందు అందరూ సమానులే అంటారు. రాజ్యాంగం కూడా మనకు అదే ఉద్బోధిస్తున్నది. కానీ ఈ అవినీతి శాఖ వేరుగా ఉంది. సాధారణ ఉద్యోగుల విషయంలో మాత్రం తమకు అందిన సమాచారం ప్రకారం దాడులు చేయవచ్చు. ప్రత్యక్షంగా పట్టుకోవచ్చు, అరెస్టు చేయవచ్చు, జైళ్లకు పంపవచ్చు. కానీ ఉన్నతాధికారుల విషయంలో ఈ చట్టం వర్తించదు. ముందుగా ప్రభుత్వ అనుమతి పొందాలి. అనుమతి రాకపోతే ముందుకు అడుగు వేయడానికి ఉండదు. ఎంతోమంది ఉన్నతాధికారుల మీద విచారణ జరిపి దర్యాప్తులో తిరుగులేని రుజువులు సేకరించినా కేవలం అనుమతులు రాక ఏళ్లతరబడి పెండింగ్‌లో పడిపోతున్నాయి. కొన్ని కేసుల్లో అయితే సంబంధిత అధికారులు రిటైర్డ్ అయ్యే వరకు వెలుగు చూడకుండా ఉంచగలుగుతున్నారు. ఆ మధ్య ఒకసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి రాష్ట్ర విజిలెన్స్ మాజీ కమిషనర్ రామచంద్ర సమాల్ బయటపెట్టిన విషయాలు అందుకు అద్దంపడుతున్నాయి. అంతెందుకు గత రెండు దశాబ్దాల క్రితం తెలుగు రాష్ట్రాల్లోనే ఎసిబి అధికారులు ఉన్నతస్థాయిలో ఉన్న అవినీతి అధికారులను ఎంతమందిని పట్టుకున్నారు? ఏ మేరకు శిక్షలు వేయించారు? అలాగే కిందిస్థాయిలో పట్టుబడిన ఉద్యోగుల సంఖ్య ఎంత? శిక్షల శాతం ఎంతో పరిశీలిస్తే అనేక వాస్తవాలు చెప్పకనే చెబుతాయి. ఇకపోతే అధికారులు ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి పట్టుకున్న కేసుల్లో కూడా కొందరు దళారులు మోకాలొడ్డుతున్నారు. ఇక రాజకీయ అవినీతి గురించి కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. నాయకులే బాహాటంగా ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. పేర్లు రాసి ఇబ్బంది పెట్టడం ఎందుకు కానీ పెరిగిన ఆస్తులే ప్రత్యక్ష సాక్షులుగా కన్పిస్తున్నాయి. రాజకీయ అవినీతిని అరికట్టకుండా దేశం నుంచి దాన్ని పారద్రోలడం అంత సులభం కాదు. అందుకు నడుం కట్టడం అంటే గొంగళిలో కూర్చొని వెంట్రుకలు ఏరుకున్నట్లుగా ఉంటుంది. ఏదిఏమైనా ఎన్నో ప్రయాసలకు ఓర్చి మరెన్నో సంస్థలను, బ్యాంకులను ఒప్పించి, మెప్పించి వేలాది కోట్ల రూపాయల అప్పును వడ్డీతోసహా ప్రతిపైసా చెల్లించాల్సింది ప్రజాధనం నుండే అనే విషయాన్ని విస్మరించకూడదు. అప్పులు తెచ్చుకుంటున్న నిధులు ఇలా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యంలో పాలకులపై ఉంది.

# దేశానికి ఆహార భద్రత కల్పించిన స్వామినాథన్



డాక్టర్ శేషు తిరునహరి

భారతదేశం లాంటి వ్యవసాయక దేశం కూడా స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజులలో ఆహార కొరతను ఎదుర్కోవడమే కాదు ఆహార ధాన్యాలను అమెరికా నుండి దిగుమతి చేసుకున్న రోజుల నుండి భారతదేశం ఈ రోజు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని స్వావలంబనను సాధించి ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందంటే దానికి మున్కొంబు సాంబశివన్ స్వామినాథన్ కృషి ఫలితమే. వ్యవసాయశాస్త్రవేత్తగా జన్యుశాస్త్ర నిపుణుడిగా భారతదేశ హరిత విప్లవ పితామహుడుగా పేరుగాంచిన స్వామినాథన్ తన 98వ యేటా సెప్టెంబర్ 28న చెన్నైలో కన్నుమూశారు. 1943లో బెంగాల్ కరవు వలన ఆహారం దొరకక మూడు మిలియన్ ప్రజలు చనిపోవడంతో ప్రభావితమైన స్వామినాథన హరిత విప్లవ పితామహుడైన మెక్సికాన్ వ్యవసాయ శాస్త్రవేత్త నార్మల్ బోర్లాగ్ మార్గంలోనే భారతదేశాన్ని కూడా ఆకలి పేదరికం నుండి విముక్తి చేయడానికి కృషి చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తగా కీర్తి గడించారు. భారతదేశం ఈ రోజు 317 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించిందంటే అది ఎంఎస్ స్వామినాథన్ వేసిన పునాదితోనే సాధ్యమైందని చెప్పాలి. నార్మల్ బోర్లాగ్ అధిక దిగుబడి నిచ్చే మిరాకిల్ వీట్ వరి వంగడాలు, హైబ్రిడ్ విత్తనాలు కనిపెట్టిన తరువాత అదే వరవడిలో వరి గోధుమ బంగాళదుంప జనపనార జన్యువులపై స్వామినాథన్ చేసిన పరిశోధనల ఫలితంగా భారతదేశం వ్యవసాయ ఉత్పత్తి ఉత్పాదకతలలో ప్రపంచ స్థాయి దేశంగా ఎదిగింది. హరిత విప్లవానికి పూర్వం భారత దేశం ఆహార కొరతను ఎదుర్కొంటున్న దేశాల జాబితా నుండి స్వయం సమృద్ధివైపు అడుగులు వేయడానికి స్వామినాథన్ పరిశోధనలే దోహదం చేశాయి. మద్రాస్ వ్యవసాయ కళాశాల నుండి వ్యవసాయ శాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీ పొందిన స్వామినాథన్‌న్యూ ఢిల్లీ ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో మొక్కల పెంపకం, జన్యుశాస్త్రం లాంటి అంశాలలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి 1950లో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ప్లాంట్ బ్రీడింగ్ ఇన్స్టిట్యూట్‌లో పరిశోధనలు కొనసాగించాడు. భారత వ్యవసాయ మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శిగా అంతర్జాతీయ పరిశోధనాసంస్థకి డైరెక్టర్ జనరల్‌గా కూడా స్వామినాథన్ సేవలు అందించారు. 2004లో వ్యవసాయరంగ సుస్థిరత, లాభదాయకత, వ్యవసాయరంగ అభివృద్ధి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకి పరిష్కారాల కోసం స్వామినాథన్ నేతృత్వంలో నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తన కమిషన్ రిపోర్టులో కనీస మద్దతు ధరలు రుణమాఫీ పంట నష్టపరిహారం క్రెడిట్ పంటల బీమా లాంటి అనేక అంశాలపై సూచనలు చేశారు. వ్యవసాయ రంగంలో సంక్షోభం తలెత్తిన ప్రతి సందర్భంలో రైతులు, రైతు సంఘాలు స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారంటే స్వామినాథన్ సిఫారసులు ఎంత నిబద్ధతకలవో అర్థమవుతుంది. వ్యవసాయం పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి పట్ల అనేక సందర్భాల్లో స్వామినాథన్ తన అసంతృప్తిని తెలియచేశారు. ఇటీవల భారత ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ సాగు చట్టాలను కూడా వ్యతిరేకించి తన అభిప్రాయాలను రైతుల పక్షాన నిక్కచ్చిగా చెప్పే మనస్తత్వం స్వామినాథన్‌ది. తాను చేసిన సేవలకు గుర్తింపుగా రాజ్యసభ సభ్యునిగా అవకాశం పొందటమే కాదు పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్ రామన్‌మెగాసెస్, ఇందిరాగాంధీ శాంతి బహుమతి, ఇందిరాగాంధీ జాతీయ సమైక్యతా అవార్డులుపొందారు. భారత రత్న అవార్డు పొందడానికి కూడా స్వామినాథన్ అర్హుడే. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వ్యవసాయరంగంపై చేపట్టిన భూసంస్కరణలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోయినా హరిత విప్లవం వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తేగలిగింది. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తిలో ఉత్పాదకతలో ఈ విప్లవాత్మకమైన మార్పులకు బీజంవేసింది స్వామినాథన్. తాను భౌతికంగా మరణించవచ్చు. కానీ ఆకలి, పేదరికాన్ని రూపుమాపాలనే అతని సంకల్పం గొప్పదిగానే కనబడుతుంది. ●



ఎం.ఎస్.స్వామినాథన్

# బదలీలు సాగాలి, బడులు నిండాలి

**వరగంటి అశోక్**

మేం ఎన్నికల విధుల్లో ఉన్నాం. మమ్మల్ని వేరే చోటికి బదలీ చేయడం వల్లసాధారణ ఎన్నికల నిర్వహణకు ఆటంకం ఏర్పడుతుంది. కావున ఈ బదలీల ప్రక్రియను నిలుపుదల చేయాలి' అని కొంత మంది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించారు. సీనియార్టీ జాబితాలో అనేక తప్పులున్నాయి. ఈ జాబితాలతో పదోన్నతులు నిర్వహిస్తే మాకు అన్యాయం జరుగుతుందని రంగారెడ్డి జిల్లాకు చెందిన కొందరు ఉపాధ్యాయులు న్యాయస్థానంలో కేసువేశారు. లోపాలను సవరించే వరకు పదోన్నతుల ప్రక్రియ చేపట్టరాదని వాదిస్తున్నారు. ఇవి అస్తిత్వవాద పోకడలు. తమ స్వార్థంకోసం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వ్యవస్థకు మేలు చేసే ప్రక్రియలకు సైతం ఆపేయాలని కోరడం అమానుషం, అహేతుకం. సంకుచితత్వ ధోరణులతో విద్యారంగానికి తీరని నష్టం చేకూర్చే ఇలాంటి కుట్రపూరిత చర్యలను ప్రతీ ఒక్కరు అడ్డుకోవాలి. ఉపాధ్యాయుల బదలీల వలన ఎన్నికల ప్రక్రియకు ఇబ్బందులు ఎదురవుతాయనుకుంటే దానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించే బాధ్యత ఎన్నికల కమిషన్‌ది. అవసరమైతే ఎన్నికలు పూర్తయ్యేవరకు ఉపాధ్యాయులందరినీ యధావిధిగా పాతస్థానాల్లోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరే అవకాశం, అధికారం ఎన్నికల సంఘానికి ఉన్నది. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థ అధికారాలను, విధులను కూడా తామే నిర్వహిస్తున్నట్లు నటించడం సదరు ప్రధానోపాధ్యాయులకు మంచిదికాదు. అలాగే సీనియారిటీ జాబితాలో లోపాలుంటే ఫిర్యాదుల ద్వారా వాటి సవరణకు అప్పీల్ చేసేఅవకాశం విద్యాశాఖ కల్పించింది. ఇది తెలిసి కూడా బదలీ ప్రక్రియకు ఆటంకం కలిగించాలని కొంత మంది ఉపాధ్యాయులు ప్రయత్నించడం అవివేకం. రాజధాని నగరానికి సమీపంలోని మొదటి కేటగిరి పాఠశాలల్లో పనిచేస్తున్న తాము బదలీల వల్ల నగరానికి దూరం కావాల్సి వస్తుందనే కోపంతో ఈ ప్రక్రియను ఆటంకపరిచే కుతంత్రాలివి. 23 శాతం హెచ్‌ఆర్‌ఎ కోల్పోవాల్సి రావడంతో ఇలాంటి చర్య లకు పాల్పడుతున్న వైనమిది. ఎంతో కాలంగా బదలీలు, పదోన్నతులు లేక నైరాశ్యంలో ఉన్న మెజారిటీ ఉపాధ్యాయుల ప్రయోజనాలకు అడ్డుకట్ట వేస్తున్న స్వార్థ చింతన ఇది. పదోన్నతుల వల్ల ఉపాధ్యాయులకు ఆర్థికంగా ప్రయోజనం, హోదాపరంగా ఉన్నతి చేకూరుతుందనేది వాస్తవం. అయితే దీనివల్ల ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు



ఉపాధ్యాయుల కొరత కూడా తీరుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 22వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని విద్యావేత్తలు చెబుతున్నారు. ఖాళీగా ఉన్న 13,086 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. గత ఐదుసంవత్సరాలుగా విద్యా వలంటర్లీను నియమించకపోవడం వల్ల సబ్జెక్టు టీచర్ల కొరతతో విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నది. పదోన్నతుల వల్ల ఉన్నత పాఠశాలల్లోని ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఇక బదలీల్లో మెజారిటీ ఉపాధ్యాయులు తాము కోరుకున్న స్థానాలను పొందుతారనేది కూడా నిజమే. అయితే పాఠశాల మార్పు వల్ల ఉపాధ్యాయుల్లో మానసిక ఉల్లాసం పెరిగి, బోధనాపరమైన ఆసక్తి, నైపుణ్యం మెరుగవుతాయి. అంటే బదలీలు, పదోన్నతుల వల్ల అంతిమంగా విద్యార్థులకు, పాఠశాలలకు సమాజానికి మేలు జరుగుతుందనేది కాదనలేని వాస్తవం. అలాగే ఏర్పడిన ఖాళీల భర్తీ కోసం ఉపాధ్యాయ నియమకాల ప్రక్రియ చేపట్టడం మూలంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయి. గత ఎనిమిది సంవత్సరాలుగా పదోన్నతులు లేవు. ఐదు సంవత్సరాలుగా బదలీలు లేవు. తెలంగాణరాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2015లో పదోన్నతులు, 2018లో బదలీలు నిర్వహించారు. కొన్నేళ్లుగా ఉపాధ్యాయ సంఘాలు అనేక పోరాటాలు, ప్రాతినిధ్యాలు చేసిన ఫలితంగా ప్రభుత్వం ఎట్టకేలకు స్పందించి బదలీలు, పదోన్నతులకు అంగీకరించింది. జీవో ద్వారా మార్గదర్శకాలను విడుదల చేసింది. ఫిబ్రవరి ఒకటినుండి షెడ్యూల్‌ను ప్రారంభించింది. జీవో 9 ద్వారా 317 కేటాయింపుల్లో వివిధ జిల్లాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయుల మినిమం సర్వీసుతో సంబంధం లేకుండా పాత సర్వీసులను పరిగణనలోకి తీసుకొని బదలీల్లో అవకాశం కల్పించింది. అయితే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పు ఫలితంగా 317 ఉపాధ్యాయుల ప్రయోజనార్థం వచ్చిన జీవో 9తో మిగిలిన బాధిత ఉపాధ్యాయుల్లో ఆశలు చిగురించాయి. కోర్టు సహకారంతో తమ డిమాండ్లు నెరవేర్చుకునే అవకాశాల కోసం దారులు వెతికేవారు పెరిగిపోయారు. ఎట్టకేలకు ఆగస్టు30న బదలీల ప్రక్రియకు మార్గం సుగమం చేస్తూ ఉన్నత న్యాయస్థానం ఇచ్చినతీర్పుతో ఉపాధ్యాయుల్లో మళ్లీ ఆశలు మొలకెత్తాయి. బదలీలు, పదోన్నతులను వ్యక్తుల ప్రయోజనాల దృష్ట్యా కాకుండా వ్యవస్థ కోణంలో చూడాలి. విద్యార్థుల భవిష్యత్తుకు ఇది బాటగా పరిగణించాలి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనగా భావించాలి. ప్రభుత్వ పాఠశాలల మనుగడ కోసం తీసుకుంటున్న చర్యలుగా నమ్మాలి. ●

# ప్రజావాక్కు



### అమెరికన్లు గణితంలో వెనుకంజ

గణితం సబ్జెక్టులన్నింటిలో రాజువంటిది గణితం. అన్ని సబ్జెక్టులు గణితంతో ముడిపడి ఉంటాయి. అలాంటి గణితం అగ్రరాజ్యమైన అమెరికాను కలవరపెడుతోంది. దేశంలో గణితంలో నిష్ణాతులైన ఉద్యోగుల కొరత ఉందని పలు యూనివర్సిటీలు తమ నివేదికలో పేర్కొన్నాయి. ఇదే తీరు కొనసాగితే రాబోయే రోజుల్లోప్రపంచ ఆర్థికవ్యవస్థతో అమెరికాపోటీపడలేదని విద్యారంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలో పలు కీలకరంగాలకు విదేశాల నుంచివిద్యార్థులుగా వచ్చి ఉద్యోగులుగా మారిన వారు నాయకత్వం వహిస్తున్నారని తేలింది. తాజా గణాంకాలప్రకారం అమెరికాలోని పలు యూనివర్సిటీలలో గణితం ఇంటెన్సివ్ సబ్జెక్టుగా కంప్యూటర్ సైన్స్ చదివే ప్రతి ఐదుగురిలో ఒక్కరు మాత్రమే అమెరికన్ ఉన్నారు.

-చల్లాచంద్రశేఖర్ రావు, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రజాధనం వృధా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్లస్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటుచేయని పాలకులు పేదలకుస్థలం ఇవ్వడంవలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలన సాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు. కనీసం ఆ వ్యర్థాలను కూడాతొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు. పాలకులతీరుమారాలి. ప్రజల ఉపయోగపడేపథకాలు చేపట్టాలి.

-కె.కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సాగునీటి వ్యవస్థను మెరుగుపరచాలి

రాష్ట్రంలో పెద్ద జలాశయాలనుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిధిలావస్థకు చేరుకున్నాయి. వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకు పోయి 17నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్ట కపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజార్వయర్ల నుంచి పంట కాలు వల వరకు గేట్లు, షట్టర్లు, లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలోఉన్నాయి.

-జి.రాములు, కృష్ణాజిల్లా

### ప్రజా సమస్యలపై స్పందించాలి

ఎలక్ట్రానిక్ మీడియా రంగంకాని, ప్రింట్ మీడియా రంగం కాని దశాబ్దాల కాలం క్రితంనాటితో పోలిస్తే ప్రస్తుతం చాలా వేగవంతంగా సమాచారాన్ని సేకరించగలుగుతోంది. ఒక పాతిక సంవత్సరాల క్రితం సమాచార వ్యవస్థ విస్తరించడానికి టెక్నాలజీ అందుబాటులో లేక చాలా అవరోధాలు ఉండేవి. సరైన రోడ్డు రవాణా లేక, సేకరించిన సమాచారాన్ని చేరవేసే అవకాశం లేక అత్యవసర వార్తలు కూడా వెంటనే ప్రసారం అయ్యేవి కాదు. ఆనాడు రేడియో వార్తలకు చాలా ప్రాధాన్యత ఉండేది. కానీ నేడు టెక్నాలజీ పెరిగి అన్ని రంగాలతోపాటు సోషల్ మీడియా విస్తృతంగా వాడకం పెరిగాక క్షణాల్లో ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా వెంటనే మీడియాకు అందుతోంది. ప్రస్తుతం వార్తలు ఎవరికైనాప్రతికూలంగా రాసినా, కేసులు, న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవల్సి వస్తుందనేది కూడా ఒక భయం. ఏదిఏమైనా గ్రామాల్లోను, చిన్న పట్టణాల్లోనూ జరుగుతున్న కష్టనష్టాలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, పిల్లలు, ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు వెలుగులోకి రావడం లేదని, సామాన్య ప్రజానీకం క్షేత్రస్థాయిలో పడుతున్న అనేక ఇబ్బందులను అడ్రస్ చేయడంలేదని ప్రజల భావన.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### నకిలీ వైద్యుల ఆటకట్టించాలి

వైద్యులు అందరూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జాతీయ వైద్య కమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారి పేరు, తండ్రి పేరు, వైద్యునిగా నమోదు తేదీ, వైద్య విద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, అంతేకాక ఈవెబ్‌సైట్‌ని ప్రతీఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీ చేయడం హర్షణీయం. ఇది దేశ ప్రజలందరికి చాలా ఉపయోగకరం. ఇలా చేయడం వలన నకిలీ వైద్యులను, ఆస్పత్రులను గుర్తించడం సులభమవుతుంది. ప్రజలకు మరిన్ని నాణ్యమైన వైద్య సేవలు లభ్యమవుతాయి.

-జి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### ప్రశ్నించేవారే లేరా?

ప్రజావ్యతిరేక నిర్ణయాల గురించి ప్రశ్నిస్తుంటే తిట్టడమను కోకూడదు. కాని ప్రధాని మోడీ అలానే అనుకుంటున్నారు. తానేమీ చేసినా ఎవరూ అగడకూడదంటున్నారు. తననెవరూ ఏమీ అనకూడదంటున్నారు. అటుగుతుంటే తిడుతున్నారని వాపో తున్నారు. ఇదెక్కడి చోద్యం. మనం ఉన్నది ప్రజాస్వామ్య దేశంలోనేనా! లేక ఇతర దేశాల్లో ఉన్నామా?

-రాశి, హైదరాబాద్

# బెలూచిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి, 52 మంది మృతి



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 29:** పాకిస్తాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో శక్తిమంతమైన బాంబుపేలుడు సంభవించింది. ఓ మసీదు ప్రాంగణంలో జరిగిన ఈ ఘటనలో ఆత్మాహుతి దాడిగా తెలుస్తోంది. మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని మస్తుంగ్ జిల్లాలోని ఓ మసీదు వద్ద శుక్రవారం మధ్యాహ్నం ర్యాలీ నిర్వహించారు. ఇందులో పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఆ సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 52 మంది మృతిచెందగా మరో 50 మంది పైగా గాయపడినట్లు పాక్ మీడియా వెల్లడించింది. క్షతగాత్రుల్లో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ర్యాలీ పర్యవేక్షణ విధుల్లో ఉన్న డీఎస్పీ నవాజ్ గాష్కోరి కూడా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు. డీఎస్పీ కారు వద్దే పేలుడు సంభవించినట్లు తెలిపారు. ఆత్మాహుతి దాడిగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. ఓ సూసైడ్ బాంబర్ డీఎస్పీ కారు పక్కనే నిలబడి తను తాను పేల్చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనాస్థలంలో ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మిలాదున్నబీ సందర్భంగా నిర్వహించిన దాడిలో ఈదుర్ఘటన చోటుచేసుకుంది. మరో 130 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిలోకూడా పలువురిపరిస్థితి మరింత విషమంగా ఉంది. పండగ వేళ మసీదువద్దజరిగిన భారీ బాంబు పేలుడుతో భారీగా ప్రాణ నష్టం చెలరేగినట్లు పాకిస్థాన్ మీడియా ప్రకటించింది. చనిపోయినవారిలో ఒక పాకిస్థాన్ పోలీస్ అధికారి కూడా ఉన్నట్లు తేలింది. బెలూచిస్థాన్‌ప్రావిన్స్‌లోని మస్తుంగ్ జిల్లాలోని మసీదువద్ద మధ్యాహ్నం భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున జనం హాజరుకావడంతో శక్తివంతమైన బాంబు పేలిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇది ఆత్మాహుతి దాడి అని పోలీసులు అధికారులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. విధినిర్వహణలో ఉన్న డీఎస్పీ నవాజ్ గాష్కోరీ కూడా బాంబు పేలుడులో దుర్మరణం పాలయ్యారు.

డీఎస్పీ ఉన్న కారువద్దనే ఆ బాంబు పేలుడు జరిగింది. ఒక సూసైడ్ బాంబర్ డీఎస్పీ కారు పక్కనే నిలబడి తనను తాను పేల్చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన ఎలా జరిగింది అనేది మాత్రం ఇంకా వెల్లడికాలేదు. ఈ దాడికి మేమే కారణం అంటూ మరే ఇతర ఉగ్రవాద సంస్థకూడా ప్రకటించుకోలేదు.

# 'కావేరీ' పోరుతో స్తంభించిన కర్ణాటక



## 44 విమానాలు రద్దు, స్కూళ్లు బంద్

బెంగళూరు, సెప్టెంబరు 29: కర్ణాటక ప్రభుత్వం పొరుగున ఉన్న తమిళనాడుకు కావేరీ నీటిని విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ కన్నడ, రైతు సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ శుక్రవారం ఉద్రుతంగా కొనసాగింది. బంద్‌కు మద్దతుగా హోటళ్లు, విద్యా, వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. ట్యాక్సీలు, ఆటోలు కూడా ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. యాప్ ఆధారిత ట్యాక్స్ సేవలు కూడా పనిచేయలేదు. దీంతో కర్ణాటక స్తంభించింది. అటు బంద్ ప్రభావం విమాన రాకపోకలపైనా పడింది. బెంగళూరు విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం 44 విమాన సర్వీసులు రద్దయ్యాయి. బంద్ నేపథ్యంలో చాలా మంది ప్రయాణికులు తమ టికెట్లను క్యాన్సిల్ చేసుకోవడంతో ఈ విమాన సర్వీసులను రద్దుచేసినట్లు తెలుస్తోంది. కర్ణాటక రక్షణ వేదికె, జయ కర్ణాటక సంఘం, ఇతర కన్నడ సంఘాలు, రైతు సంఘం, హసిరుసేన, చెరకు సాగుదారుల సంఘం, ట్యాక్సీ-ఆటోరిక్షా సంఘాలు, కర్ణాటక చలనచిత్ర వాణిజ్య మండలి, సినిమా కళాకారుల సంఘం తదితర 100కుపైగా సంస్థలు ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. శుక్రవారం ఉదయం ఆరు నుంచే బంద్ మొదలైంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు చోట్ల ఆందోళన కారులు నిరసన చేపట్టారు. మైసూరులో బస్టాండ్ ఎదుట రైతు సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. దీంతో బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చిక్కమంగళూరులో కొందరు ఆందోళనకారులు పెట్రోల్ బంక్‌లోకి దూసుకొచ్చి బలవంతంగా మూసివేయించే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటి వరకు 50 మందికిపైగా ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బంద్ దృష్ట్యా శుక్రవారం అర్ధరాత్రి వరకు రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ విధించారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పలు చోట్ల సిఆర్‌పిఎఫ్ బలగాలను మోహరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, కెఆర్‌ఎస్ ఆనకట్ట, పర్యాటక, చారిత్రక కట్టడాల వద్ద ప్రభుత్వం భద్రతను పెంచింది. అటు తమిళనాడు సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. తమిళనాడు వెళ్లే వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. గురువారం రాత్రి 10 గంటల తర్వాత తమిళనాడుకు వెళ్లే కెఎస్‌ఆర్టీసీ బస్సులను ముందు జాగ్రత్త చర్యలు శుక్రవారం అర్ధరాత్రి వరకు నిలిపివేశారు. మరోవైపు కన్నడ సంఘాలకు వ్యతిరేకంగా తమిళనాడులోనూ కొన్ని చోట్ల ఆందోళనలు కొనసాగాయి.

# ట్రూడో అనుకున్నదొకటి..అయ్యిందొకటి: నిజ్జర్ ఊసెత్తని అమెరికా!

**ఒట్టావా, సెప్టెంబరు 29:** నిజ్జర్ హత్య విషయంలో ఓ పక్క అమెరికా మద్దతు మాకే అని కెనడా చెబుతున్నా, ఆ విషయంపై బహిరంగంగా మాట్లాడేందుకు వాషింగ్టన్ ఇష్టపడడం లేదు. తాజాగా భారత విదేశాంగ మంత్రి జైశంకర్, అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాల్లో కీలక అంశాలపై చర్చించారు. కెనడాతో దౌత్యవివాదం తలెత్తిన తర్వాత ఇరు దేశాల మధ్య జరిగిన ఉన్నతస్థాయి సమావేశం ఇదే కావడంతో ప్రాధాన్యం సంతరించుకొంది. ఈ భేటీపై జైశంకర్ ట్వీట్ చేశారు.' నా మిత్రుడు, అమెరికా విదేశాంగశాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో భేటీ కావడం సంతోషంగా ఉంది.



విస్తృత స్థాయి అంశాలు, అంతర్జాతీయ విదేశాంగ శాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో భేటీ కావడం సంతోషంగా ఉంది. విస్తృతస్థాయి అంశాలు, అంతర్జాతీయ పరిణామాలపై చర్చించాం. త్వరలో జరగబోయే 2ప్లస్2 భేటీకి సంబంధించిన అంశాలపై చర్చించాం' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. అమెరికా విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. మరోవైపు ఈ సమావేశంపై అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ మాట్లాడుతూ' జీ20 భారత్ నేతృత్వంలో లభించిన ఫలితాలు, ఇండియా-మిడిల్‌ఈస్ట్-యూరప్ కారిడార్, అత్యున్నత శ్రేణి మౌలిక వసతులపై పెట్టుబడులు వంటి అంశాలను మాట్లాడుకొన్నారు. భవిష్యత్తులో జరగబోయే 2ప్లస్2 భేటీఅ కోసం ఇరు దేశాల మధ్య ముఖ్యంగా రక్షణ, స్పేస్, క్లీన్ ఎనర్జీ రంగాల్లో సమన్వయం కొనసాగడం అవసరమని బలంగా విశ్వసిస్తున్నారు' అని వెల్లడించారు. ఇరు దేశాల మంత్రుల భేటీ అనంతరం ఈ ప్రకటన వెలువడింది. 2ప్లస్2 భేటీ తేదీలను మాత్రం వెల్లడించలేదు. సాధారణంగా యేటా ఈ సమావేశం నవంబరు తొలి అర్ధ భాగంలో జరుగుతుంది. ఈ సమావేశాల్లో ఇరు దేశాల విదేశాంగ, రక్షణ శాఖ మంత్రులు పాల్గొంటారు. భారత్-అమెరికా విదేశాంగ మంత్రులు, నిజ్జర్ వ్యవహారంపై గుంభనంగా వ్యవహరించారు. ఈ విషయం చర్చకు వచ్చిందా, రాలేదా అనే విషయం కూడా వెల్లడించలేదు. దీనిపై అడిగిన ప్రశ్నలకు జవాబు ఇచ్చేందుకు అమెరికా మంత్రి ఆంటోనీ బ్లింకెన్ నిరాకరించారు.' నా మిత్రుడు, సహచరుడు జైశంకర్‌ను విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయానికి ఆహ్వానించడం సంతోషంగా ఉంది. జీ20, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వంటి చాలా అంశాలపై చర్చలు జరిగాయి' అని వెల్లడించారు. స్టేట్ డిపార్ట్‌మెంట్ ట్రీటీ రూమ్‌లో జరిదిన ఫోటో సెషన్‌లో ఇరు దేశాల మంత్రులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ జీ20 సదస్సుకు సహకరించినందుకు అమెరికాకు ధన్యవాదాలు తెలిపారు. నిజ్జర్ హత్యపై అమెరికన్లు తమతోనే ఉన్నారని కెనడా ప్రధాని ట్రూడోప్రకటించారు. కానీ ఈ భేటీపై ప్రకటన సమయంలో ఆ ప్రస్తావనే లేకపోవడం విశేషం. అంతకుముందు జైశంకర్ అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సలీవాన్‌తో శ్వేత సౌధంలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల బంధాన్ని ముందుకు తీసుకెళ్లడంపై చర్చించినట్లు జైశంకర్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## 28వ విడత ఎన్నికల బాండ్ల జారీ - అక్టోబరు 4నుంచి 13వరకూ బాండ్ల సేల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలకు గడువు సమీపిస్తుండటంతో కేంద్ర ప్రభుత్వం మరోసారి ఎన్నికల బాండ్లను విడుదలచేసేందుకు నిర్ణయించింది. ఇప్పటికి 27సార్లు ఎన్నికల బాండ్లను విడుదలచేసిన కేంద్రం 28వ సారి కూడా విడుదలచేస్తోంది. అక్టోబరు నాల్గవ తేదీనుంచి 13వ తేదీవరకూ ఎన్నికల బాండ్లను విక్రయిస్తోంది. అధీకృత బ్యాంకు భారతీయ స్టేట్‌బ్యాంకు ఈ బాండ్లను జారీచేస్తుంది. మొదటిసారిగా ఈ బాండ్లను 2018 జనవరిలో విడుదలచేసింది. ఎన్నికల విరాళాలను క్రమబద్ధీకరించి ఆ వ్యవస్థనుప్రక్షాళనచేసేక్రమంలోనే అధికారంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల బాండ్ల జారీ ప్రక్రియను చేపట్టింది. ఇప్పటికి ప్రభుత్వం ఎస్‌బి ఐ ద్వారా 26 విడతలుగా ఎన్నికల బాండ్లను జారీచేసింది. ఎంతమొత్తం బాండ్లరూపంలో రాబడులు వచ్చాయన్నది మాత్రం గోప్యంగానే ఉంచారు. ఈ బాండ్ల జారీలో కొనుగోలుచేసిన వ్యక్తులు, సంస్థలపేర్లుమాత్రం గోప్యంగానే ఉంటాయని కేంద్రం భరోసా ఇస్తోంది. సహజంగానే పారిశ్రామికరంగాలనుంచే ఎక్కువగా రాజకీయ పార్టీలకు విరాళాలరూపంలో అందుతుంటాయి. అందులోనూ అధికారంలో ఉన్న పార్టీకయితే మరింతగా విరాళాలు అందుతాయి. వీటిని హేతుబద్ధీకరించి పారదర్శకతను పెంచేందుకుగాను నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల బాండ్లతను జారీచేస్తోంది.






# మేనకా గాంధీపై ఇస్కాన్ రూ.100 కోట్ల పరువు నష్టం దావా!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** తమపై బిజెపి ఎంపి మేనకా గాంధీ చేసిన ఆరోపణలను ఇస్కాన్ తీవ్రంగా పరిగణించింది. ఆమెపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేసింది. గోశాలల్లోని గోవులను ఇస్కాన్ కబేళాలకు అమ్ముకుంటోందని మేనకాగాంధీ ఆరోపించారు. ఈ ఆరోపణలను ఇస్కాన్ ఖండించింది. ఆమె వ్యాఖ్యలు భక్తులను తీవ్రంగా గాయపరిచాయి. ఈ నేపథ్యంలో రూ.100 కోట్ల పరువునష్టం నోటీసులు పంపించింది. కోల్‌కతాలోని ఇస్కాన్ ఉపాధ్యక్షుడు రాధారమణ్ దాస్ మాట్లాడుతూ మేనకాగాంధీ వ్యాఖ్యలు దురదృష్టకరమని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్కాన్ భక్తులను ఆమె వ్యాఖ్యలు బాధించాయని, ఆమెకు వంద కోట్ల పరువు నష్టం నోటీసులు పంపించామన్నారు. ఆమె చేసిన నిరాధార ఆరోపణలపై తాము అన్ని విధాలుగా న్యాయపరంగా పోరాడుతామన్నారు. ఇస్కాన్‌పై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఎలాంటి ఆధారాలు లేకుండా ఇంత పెద్ద సంస్థపై ఎలా ఆరోపణలు చేశారని ప్రశ్నించారు. కబేళాలకు గోవుల్ని అమ్ముకుంటున్నారని, ఇది దేశంలో జరుగుతున్న అతిపెద్ద మోసమని మేనకాగాంధీ ఆరోపించారు. ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుతున్న ఇస్కాన్ తమ గోశాలల్లో ఉన్న గోవుల్ని అమ్ముకుంటున్నారని చెప్పిన వీడియో ఒకటి వైరల్‌గా మారింది. ఇటీవల ఎపిలోని అనంతపురంలో ఉన్న గోశాలను సందర్శించినట్లు ఆమె చెప్పారు. అక్కడ పాలిచ్చే ఆవు ఒక్కటి కూడా లేదని, దూడలు కూడా లేవని, మొత్తం డెయిరీలో ఒక్కటి కూడా పాలిచ్చే ఆవు లేదని, అంటే అక్కడ ఉన్న ఆవుల్ని అమ్ముకున్నారని తెలుస్తోందని ఆమె ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను ఇస్కాన్ ఖండించింది. ఆమె చేసిన ఆరోపణలు నిరాధారమని పేర్కొంది. గోవులు, ఆవుల సంరక్షణకు అధిక ప్రాధాన్యతిస్తామని ఇస్కాన్ జాతీయ ప్రతినిధి యుధిష్టర్ గోవింద దాస్ తెలిపారు. భారత్‌లోనే కాకుండా యావత్ ప్రపంచంలో గాము గోవుల్ని పోషిస్తున్నట్లు తెలిపింది. గోవులకు జీవితాలను ప్రసాదిస్తున్నామని, వాటికి కబేళాలకు అమ్మడంలేదని ఇస్కాన్ స్పష్టంచేసింది.

# రెండువేల నోట్ల మార్పిడి గడువు పెంపు? నేటితో ముగుస్తున్న కరెన్సీ మార్పిడి గడువు

**ముంబయి, సెప్టెంబరు 29:** రెండువేల రూపాయల కరెన్సీ నోట్లను మార్పిడిచేసుకోడానికి ఈనెల 30వ తేదీ చివరి తేదీగా ఉన్న గడువును రిజర్వుబ్యాంకు పొడిగించాలన్న విజ్ఞప్తులు అందుతున్నాయి. అయితే చెలామణిలో ఉన్న రెండువేల రూపాయల నోట్లలో ఇప్పటివరకూ 93శాతం మార్పిడిచేసుకోవడం లేదా బ్యాంకుల్లో డిపాజిట్‌చేయడం వంటివిజరిగాయని చెపుతున్నారు. మొత్తంగాచూస్తే 3.32 లక్షల కోట్లవరకూ నోట్లు చెలామణిలో ఉన్నవాటిని మార్పిడిచేసున్నట్లు ఈనెల ఒకటవ తేదీ రిజర్వుబ్యాంకుప్రకటించింది. అయితే మరింతగా ఒత్తిడి పెరుగుతున్నందున అక్టోబరు నెలాఖరువరకూ ఈ గడువును పెంచాలని ఆర్బీఐ యోచిస్తున్నట్లు తేలింది. ప్రాథమికంగా ఆర్బీఐ సెప్టెంబరు 30వ తేదీని చివరి తేదీగా నిర్ణయించింది. ఆలోపే రెండువేల రూపాయల కరెన్సీనోట్లను మార్పిడ ీచేసుకోవాలని సూచించింది. మొత్తంగా ఈనెల ఒకటవ తేదీనాటికి 93శాతం కరెన్సీనోట్లు తిరిగి బ్యాంకులకు చేరాయని ఆర్బీఐ ప్రకటించింది. ఆగస్టు 31వ తేదీ నాటికి 0.24 లక్షలకోట్ల నోట్లు ఇప్పటికీ చెలామణిలో ఉన్నాయని, బ్యాంకునోట్లు 3.14 లక్షల కోట్లుగా ఉంటే 88శాతం చెలామణిలో ఉన్నాయని ఈనోట్లు జులై బ్యాంకులకు 31నాటికే చేరినట్లు వెల్లడించింది. గడచిన మే 19వ తేదీ రిజర్వుబ్యాంకు రెండువేల రూపాయల నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లుప్రకటించింది. కరెన్సీ నోట్ల ప్రక్షాళనలోభాగంగా ఈప్రక్రియ చేపడుతున్నట్లు వెల్లడి అయింది. క్లీన్‌నోట్ పాలసీ కింద ఆర్బీఐ రెండువేల నోట్లను తప్పించి చిన్న డినామినేషన్‌నోట్లను మాత్రమే చెలామణిలో కొనసాగించింది. నూరుశాతం లక్ష్యాల సాధన దిశగా ఉన్నట్లు ఒక బ్యాంకరు తెలిపారు. కొందరు విదేశాల్లో ఉన్నారని, మరికొందరు అస్వస్థతకు గురికావడం ఇతరత్రా కారణాలవల్ల



మార్పిడిచేసుకోలేనందున గడువును కూడా పెంచుతున్నట్లు బ్యాంకర్లు చెపుతున్నారు. విదేశీయులకోసం ఆర్బీఐ ఈ ప్రత్యేకగడువు పెంచే అవకాశం ఉందని ఆర్బీఐ మాజీ డిప్యూటి గవర్నర్ ఆర్‌గాంధీ అన్నారు. అయితే బ్యాంకులవద్ద మాత్రం ఈ నోట్ల మార్పిడికి ఎలాంటి రద్దీ కనిపించడంలేదు. రోజువారి నోట్లమార్పిడి, డిపాజిట్‌చేయడం వంటివి అత్యంత తక్కువగా ఉన్నాయి. సెప్టెంబరు చివరికల్లా కొంతపెరగవచ్చని అయితే ఈ గడువును పెంచాల్సిన అవసరం ఉందని కొందరు బ్యాంకర్లు చెపుతున్నారు. రెండువేల నోట్లకు బదులుగా మార్పిడి చేసుకునేవారికి చిన్న డినామినేషన్ నోట్లు అందుబాటులో ఉన్నాయని, ఆర్బీఐ ప్రకటించింది. ఆర్బీఐ ఇందుకోసం ఐసిఆర్ఆర్ వ్యవస్థనుప్రవేశపెట్టి బ్యాంకింగ్ వ్యవస్థలో నగదు లభ్యతను పెంచింది. కేవలం ఈ రెండువేల నోట్ల మార్పిడికోసమే ఐసిఆర్ఆర్‌ను మరింత విస్తృతంచేసినట్లు తేలింది.

# వ్యక్తి పొట్టలో 100 రకాల వస్తువులు

**చండీగఢ్, సెప్టెంబరు 29:** రెండేళ్లుగా కడుపు నొప్పితో బాధపడుతోన్న ఓ వ్యక్తి తాజాగా ఆసుపత్రికి వెళ్లాడు. వైద్య పరీక్షల్లో భాగంగా వైద్యులు స్కానింగ్ చేశారు. స్కానింగ్ చేస్తున్న సమయంలో సదరు వ్యక్తి కడుపులో ఉన్న వాటిని చూసి డాక్టర్లు షాక్ అయ్యారు. అనంతరం ఆపరేషన్ చేసి కడుపులో ఉన్న ఇయర్‌ఫోన్స్, తాళం, తాళం చెవి, బోల్టులు, నట్లు, వాచర్లు, తదితర వస్తువులను వైద్యులు శాస్త్ర చికిత్స చేసిన తొలగించారు. వివరాల్లోకి వెళితే, పంజాబ్‌లోని మోగా జిల్లా మోగాకు చెందిన 40 యేళ్ల వ్యక్తి కొన్నేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. మానసిక స్థితి సరిగ్గా లేని ఆ వ్యక్తి గత రెండేళ్లుగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో రెండు రోజులుగా కడుపు నొప్పితో పాటు వాంతులు, తీవ్రమైన జ్వరం తోడయింది. దీంతో అతను రాత్రిళ్లు నిద్రలేకుండా ఉండడంతో కుటుంబసభ్యులు మెడిసిటీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు పరీక్షించి కొన్ని మందులు ఇచ్చారు. అయినా ఫలితం లేకపోవడంతో స్టమక్ ఎక్స్‌రే, స్కాన్ చేయాలని డాక్టర్లు నిర్ణయించారు. స్కాన్ చేస్తున్న సమయంలో బాధితుడి కడుపులో ఇనుప, ప్లాస్టిక్ వస్తువులు ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. దాంతో వైద్యులు మూడు గంటల పాటు శాస్త్ర చికిత్స చేసి ఆ వస్తువులన్నింటినీ తొలగించారు. వ్యక్తి కడుపులో నుంచి తీసిన వస్తువుల్లో ఇయర్ ఫోన్‌లు, వాషర్లు, నట్స్, తాళం చెవి లాకెట్‌లు, బటన్‌లు, రేపర్‌లు, హెయిర్‌క్లిప్‌లు, జిప్పర్ ట్యాగ్, సేఫ్టీపిన్స్, బోల్ట్‌లు, వైర్లు, రాఖీలు, తాళం, మార్బుల్ వంటి దాదాపు వంద వస్తువులు ఉన్నాయి. మానసిక స్థితి సరిగా లేని ఆ వ్యక్తి వాటిని ఎప్పుడు మింగేశాడో తమకు తెలియదని కుటుంబసభ్యులు చెబుతున్నారు. ఇలాంటి కేసును తన వైద్య వృత్తిలో తొలిసారి చూశానని మెడిసిటీ డైరెక్టర్ డాక్టర్ అజ్మీర్ కర్లా తెలిపారు. రెండేళ్ల నుంచి బాధితుడి కడుపులో ఆ వస్తువులు బాధితుడి కడుపులో ఉండడంతో అనారోగ్యానికి గురయ్యాడు. దాదాపు 3 గంటల పాటు ఆపరేషన్ చేసి వస్తువుల్ని తొలగించామని ఆయన అన్నారు. వ్యక్తి కుటుంబసభ్యులు మాట్లాడుతూ, మానసిక స్థితి సరిగా లేని సదరు వ్యక్తి ఎప్పుడు మింగేశాడో తమకు అవగాహన లేదని కుటుంబసభ్యులు చెబుతున్నారు. బాధితుడి కడుపులో అన్ని వస్తువులు ఉండడం తెలిసి తాము కూడా ఆశ్చర్యానికి గురయ్యామని అన్నారు. కడుపు నొప్పి గురించి అప్పుడప్పుడు చెప్పేవాడని, కొద్ది రోజులుగా నొప్పి ఎక్కువై నిద్ర కూడా పోకపోవడంతో డాక్టర్లను సంప్రదించామని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం

నిట్ నం॥లు 391 నుండి 393/2023-24 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన** తేది: 26.09.2023

శ్రీకాకుళం జిల్లాలో వివిధ గ్రాంట్‌ల క్రింద రూ.78.00 లక్షల అంచనా ధరతో 3 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. కాగోరు బిడ్డర్లు ఇ-ప్లాట్ ఫాంపై 03.10.2023 తరువాత బిడ్స్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. తదుపరి వివరాలు దిగువ సంతకందారుని నుండి పొందవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ PIU- శ్రీకాకుళం.

DIPR.No.11090/CL/Advt/1/1/2022-23 తేదీ: 29.09.2023



# మహిళా బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్రవేసారు. పార్లమెంటు ఉభయసభల్లో మెజార్టీ సభ్యుల మద్దతుతో ఆమోదం పొందిన ఈ బిల్లు ఇక చట్టరూపంలోకి వస్తున్నంది. కొత్త చట్టం ప్రకారంచూస్తే 33 శాతం మహిళలకు రిజర్వేషన్లులోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో విధిగా కల్పించాల్సి ఉంటుంది. రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ అంతకుముందు ఈ బిల్లును సంతకం చేసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభిప్రాయం, ఆమోదం కోసం పంపించారు. రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభ సుమారు ఏకగ్రీవంగానే ఆమోదించింది. ఇద్దరు మజ్లిస్ సభ్యులు మాత్రమే ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఇక రాజ్యసభలో అయితే ఒక్కరు కూడా ఈ బిల్లును వ్యతిరేకించలేదు. వచ్చే జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం ఈ బిల్లు చట్టరూపంలో అమలుకు వస్తుందని కేంద్రం ప్రకటించింది. అంతేకాకుండా నియోజకవర్గాలవారీగా ఈ బిల్లుఆధారంగా మహిళా కోటా ఎంపికపై కసరత్తులుచేస్తారు. ఈ బిల్లుపై ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళల క్రియాశీలపాత్రలేకుండా అభివృద్ధిని సాధించలేమని పేర్కొన్నారు. మహిళల పాత్రలేకుండా సమ్మిళిత సమాజం ఉండదని, ప్రజాస్వామ్య పునరేకీకరణ అసాధ్యమని అన్నారు. దీన్‌దయాల్ ఉపాధ్యాయ విగ్రహాన్ని ఆవిష్కరించిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ ఈ బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొందడం అంటే ప్రజాస్వామ్య విజయమని, పార్టీ సిద్ధాంతాల విజయమని పేర్కొన్నారు.

# ఆజాద్‌పూర్ మండీలో భారీ అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** ఆసియాలోనే అతిపెద్ద కూరగాయల మార్కెట్‌గా ఉన్న ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. మార్కెట్‌లో ఉన్న ఒకషెడ్డు పూర్తిగా దగ్ధం అవుతుండటం కనిపించింది. మొత్తం 11 అగ్నిమాపక శకటాలు ప్రమాదస్థలానికి వచ్చాయి. అయితే మంటల్లో ప్రాణహాని కానీ, తీవ్ర గాయాలు పాలయినట్లుకానీ సమాచారం వెల్లడికాలేదు. ప్రస్తుతం ఎగిసిపడుతున్న మంటలను ఆర్పివేసేందుకు ఫైర్ సిబ్బంది కృషిచేస్తున్నారు. టమోటాలు విక్రయించే షాపువెనుక పెద్ద ఎత్తున పేరుకునిపోయి ఉన్న చెత్తనుంచి ఈ మంటలు వ్యాపించాయని, అక్కడినుంచే మార్కెట్‌లోని షెడ్డు దగ్ధం అయిందని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. ప్రమాదంలో ఆస్తినష్టం ఎంతమేర ఉంటుందనేది ఎవ్వరికీ అంతుబట్టడంలేదు.

# భారత్‌లో అఫ్గాన్ ఎంబసీని మూసేస్తున్నారా: కేంద్రానికి మెసేజ్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** భారత్‌లో తమ దౌత్య కార్యకలాపాలను మూసివేస్తున్నట్లు అఫ్గానిస్థాన్ ఎంబసీ పేరుతో కేంద్ర ప్రభుత్వానికి తాజాగా ఓ సందేశం వచ్చింది. రాబోయే రెండు రోజుల్లో తమ కార్యాలయాన్ని మూసివేయాలని నిర్ణయించినట్లు భారత విదేశాంగ శాఖకు ఢిల్లీలోని అఫ్గాన్ ఎంబసీ సమాచారం పంపినట్లు తెలిసింది. దీంతో కేంద్రం ఆ సందేశాన్ని సునిశితంగా



పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి.' ఎంబసీ పేరుతో వచ్చిన ఆ సమాచారం కచ్చితమైనదేనా? అందులో ఉన్న సందేశం వాస్తవమేనా? అన్నదాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. గత కొన్ని నెలలుగా అఫ్గాన్ రాయబారి భారత్‌లో లేరు. ఢిల్లీలోని అఫ్గాన్ దౌత్యవేత్తలు కూడా వరుసగా ఇతర దేశాలకు వెళ్లి అక్కడ ఆశ్రయం పొందుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఎంబసీ సిబ్బంది మధ్య అంతర్గత విభేదాలు చోటు చేసుకునక్నట్లు కథనాలు వచ్చాయి' అని సదరు వర్గాలు పేర్కొన్నాయి. భారత్‌లోని అఫ్గాన్ ఎంబసీ హెడ్ అంబాసిడ్ ఫరీద్ మమున్‌జే ప్రస్తుతం లండన్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈయనను గత అష్రాఫ్ ఘనీ ప్రభుత్వం నియమించింది. 2021 ఆగస్టులో అఫ్గాన్‌లో తాలిబన్ల ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కూడా ఫరీద్, ఢిల్లీకి రాయబారిగా కొనసాగుతున్నారు. అయితే ఈ యేడాది ఏప్రిల్-మే నెలలో ఎంబసీలో అధికారం కోసం అంతర్గత కుమ్ములాటలు మొదలయ్యాయి. ఢిల్లీలోని అఫ్గాన్ ఎంబసీ హెడ్‌గా ఫరీద్ స్థానంలో ఇంఛార్జ్‌గా ఖాదిర్ షాను తాలిబన్ నియమించిందవి. ఈయన 2020 నుంచి ఎంబసీలో ట్రేడ్ కౌన్సిలర్‌గా ఉన్నారు. తన నియామకాన్ని తెలియచేస్తూ ఈ యేడాది ఏప్రిల్‌లో ఖాదిర్, భారత విదేశాంగ శాఖకు లేఖ రాశారు. దీంతో ఈ వివాదం మొదలైంది. అయితే కొన్ని రోజుల తర్వాత దౌత్య కార్యాలయం దీనిపై ఓ ప్రకటన చేసింది. ఎంబసీ నాయకత్వంలో ఎలాంటి మార్పు జరగలేదని ప్రకటించింది.

# సమ్మతి వయసును 16కు తగ్గించడం శ్రేయస్కరం కాదు

## కేంద్రానికి లాకమిషన్ సిఫారసులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** బాల్యవివాహాలు, పిల్లలపై జరిగే లైంగికనేరాలనుంచి రక్షణగా నిలిచే పోక్సో చట్టం పరిధిలోశృంగారానికి సమ్మతి వయసును 18 నుంచి 16 ఏళ్లకు తగ్గించడం మంచి సాంప్రదాయం కాదని లాకమిషన్ భావిస్తోంది. పోక్సో చట్టంపరిధిలో ఈసమ్మతి వయసును తగ్గించవద్దని కేంద్రానికి లాకమిషన్ సిఫారసు చేసింది. 16 లేదా 18 సంవత్సరాల మధ్య వయసు ఉన్న పిల్లలనుంచి మౌనం ఆమోదం ఉన్న సందర్భాల్లో పరిస్థితిని సరి దిద్దేందుకు చట్టంలో సవరణలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని ప్యానెల్ వెల్లడించింది.

ఈ విషయాల్లో మార్గదర్శక న్యాయవం ఇచక్షణ వర్తించవచ్చని సూచించింది. గత ఏడాదిచివరిలోనే భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ పోక్సో చట్టం కింద సమ్మతి వయసుపట్ల పెరుగుతున్న ఆందోళనలను పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న బాలల రక్షణ చట్టాలు, వివిధ తీర్పులను జాగ్రత్తగా సమీక్షించిన తర్వాత మన సమాజాన్ని పీడిస్తున్న పిల్లల దుర్వినియోగం, పిల్లల అక్రమ రవాణా పిల్లల వ్యభిచారం వంటి అనారోగ్యాలను పరిగణనలోనికి తీసుకున్న తర్వాత కమిషన్ పోక్సో చట్టంప్రకారం ఇప్పటికే ఉన్న సమకృతి వయసుతో టింకరింగ్ చేయ కూడదని లాకమిషన్ సూచించింది.

కర్ణాటక హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగాపనిచేసిన జస్టిస్ రీతూ రాజ్ అవస్థి ఆధ్వర్యంలోని కమిటీ 16 నెఉంచి 18 ఏళ్లమధ్యవసున్నవారికి సంబం ధించిన కేసుల్లో ఇచ్చిన అన్ని అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోనికి తీసుకున్నట్లు తెలిపింది.

**STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED**
3rd Floor, Door No. 5-9-15, opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Telangana- 500063
Contact No. 040-23295940, Email Id: stars.mpcsl@mcsl.in (Regd. No. - MSCS/CR/940/2014)

**NOTICE**

**This is to inform all the members that in compliance with provisions of Section 45 of The Multi-State Co- operative Societies Act, 2002, Rules & Schedule made there-under, the Society is conducting elections as per schedule below to elect 09 members as new Board of Directors of the Society :**

1. **Last Date, Time & Place of Filing Nominations:** 16/10/2023 (Monday) from 10:30 AM to 2:00 PM at 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Telangana-500063.
2. **Date and Time of Scrutiny and Publication of List of Nominations:** 16/10/2023 (Monday), 3:00 PM to 4:00 PM
3. **Last date, Time of withdrawal of Nominations:** 17/10/2023 (Tuesday)from 10:30 AM to 12:00 Noon
4. Date of declaration of list of final valid nominations: 17/10/2023 (Tuesday), 12:30 PM
5. **Date, Time & Place of Voting:** 28/11/2023 (Tuesday) from 8:00 AM to 6:00 PM at the venues mentioned below.
6. Date and place of counting & declaration of results: 02/12/2023 (Saturday) from 10:00 AM at 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Telangana-500063

| S.No | Place of Election | Address |
|---|---|---|
| 1 | Ahmedabad | 301, 302 3rd Floor Rajlaxmi Plaza, NR Hajipura Garden, Ahmedabad, Gujarat-380004 |
| 2 | Andaman | Sri Jagadeeswara Sangam, Boddapadu Haddo Ward No-1, Jetty Road, Port Blair, Andaman and Nicobar-744103 |
| 3 | Bengalore | 4th Cross 5th Main Bettachambers, Upstair Canara Bank, Near Srinivasa Kalyana Mantapa, Chamarajpet, Bengalore, Karnataka-560018 |
| 4 | Bhopal | 1st Floor, Sahara India Kunj, Bhopal, Madhya Pradesh-462011 |
| 5 | Bikaner | Near Champaram Jewellers, Bikaner, Rajasthan-334001 |
| 6 | Chennai | No. 42, Gee Gee Complex, Opp. Annasalai HPO, Annasalai, Chennai, Tamil Nadu-600002 |
| 7 | Daman | The Blue Moon Devka Beach Road, Opp. Mirasal Water Park, Kadaiya Bhimpore Nanai, Daman, Daman & Diu (U.T.)-396210 |
| 8 | Goa | 3rd Floor, Kamath Commercial Complex, Old Railway Station Road, Margoa, South Goa, Goa-403601 |
| 9 | Hyderabad | D No. 5-9-15, Sahara Manzil, 2nd Floor, Opp. Secretariat, Saifabad, Hyderabad, Telangana-500063 |
| 10 | Indore | 792, Kartar Kripa Building, Indore, Khati Wala Tank, Indore, Madhya Pradesh-452001 |
| 11 | Jabalpur | Shri Kutch Gurjar Kshatriya Samaj B, Nagpur Road Near Mandan Mahal Circle, Jabalpur, Madhya Pradesh-482001 |
| 12 | Jaipur | 3rd Floor,102 Above Bank of BOB, Opp. Pinjara Pole Gosala Tonk Road, Sanganer, Jaipur, Rajasthan-302011 |
| 13 | Jodhpur | Sahara India, Plot No. 11, Balaji Nagar, Near Kanhaiya Gau Shala Pal Road, Jodhpur, Rajasthan-342008 |
| 14 | Mumbai | Flat No. 110-11, Building No. 2A, Apna Ghar Cooperative Society, Opp. Ginger Hotel Teli Gali, Andheri (East), Mumbai, Maharashtra-40006 |
| 15 | Puducherry | Chakali, Kalyan Mandapam, Dhobi Street, Yanam, Puducherry-533463 |
| 16 | Raipur | Aviral Complex, 1st Floor, Raipura Chowk, Ring Road No. 2, Raipur, Chhattisgarh-492013 |
| 17 | Rajkot | Shivalik-3, 1st Floor, Behind SBI, Pushkardham, Main Road, Rajkot, Gujrat -360005 |
| 18 | Vijayawada | D No. 52-1/1-1/B, 3rd Floor, Sri Surya Premier, Veterinary Colony, Gunadala, Vijayawada, Krishna, Andhra Pradesh-520008 |

**Please note the following :**
1. At the time and place of election, voters are requested to bring their photo-ID card with them as per the government norms.
2. Nomination papers are available at the Sectors/Regional Offices, Registered Office of the Society.
3. List of members who are eligible to vote are available at Registered Office and all election centres.
4. List of valid candidates shall be published in the Registered Office of the Society.

For and on behalf of
**Stars Multipurpose Co-operative Society Limited**
S/d
Returning Officer

Date: 28/09/2023
Place: Hyderabad

30-09Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:32 AM Page 1



# తిరుపతి జిల్లాను పలకరించిన ఈశాన్య రుతుపవనాలు

## నిధుల లేమితో అభివృద్ధి శూన్యం

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లో ఈశాన్య రుతుపవనాలు శుక్రవారం పలకరించాయి. ఈ ప్రాంతాల్లో ఈశాన్య రుతుపవనాల వల్ల మూడు నెలల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి సమృద్ధిగా వర్షాలు కురుసాయి. అక్టోబర్ మాసంలో 229మిమి.ల సాధారణ వర్షపాతం కురుస్తుంది. ఓ వైపు రుతుపవనాలు మరో వైపు అల్పపీడనాల వల్ల వర్షాలు ప్రారంభమయ్యాయి. అయితే మున్సిపల్ పరిధిలో నిధులు లేమితో కనీసం రోడ్డుమీద తట్టడుమట్టి పోసే పరిస్థితి లేదు. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అద్వాన్నంగా మారింది. ఏ వీధి చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లు మారింది. ఓ వైపు రోడ్లు బురదమయం కాగా పట్టణంలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఓ వైపు డెంగీ జ్వరాలు భయ భ్రాంతుల్ని చేస్తున్నాయి. ప్రధాన రోడ్లు సింగారించారు, కానీ వీదుల్లోనిరోడ్లు పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. రోడ్లు జారుడు బండల్లా మారింది. కాలుమోపటానికి కూడా వీలు లేని దుస్థితి.

**శాఖల మధ్య సమన్వయ లోపం:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం ప్రజలకు శాపంగా మారింది. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ఓ వైపు. వర్షపు నీటితో సమస్యలు మరో వైపు. దాంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే పరిపాలనలో సమన్వయంతో పని చేయాల్సిన ప్రభుత్వ శాఖలు ఎవరికి వారు అనటంతో జనం తల్లడిల్లుతున్నారు.



వర్షానికి అధ్వాన్నంగా మారిన రోడ్లు

శుక్రవారం జోరున వర్షం కురిసింది. దాంతో వీధులు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు మోకాలు లోతుతో నిండుకున్నాయి. కొన్ని చోట్ల ఆర్అండ్‌బి రోడ్లు నిర్మించింది. కానీ మురుగునీటి కాలువల్లేదు. కురిసిన వర్షం నీరు రోడ్లు మీదనే నిలిచింది. ఇక కొన్ని ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు పురాతన కాలం నాటివి. అవి నేటి అవసరాలల్ని తీర్చలేకుంది. సినిమావీధి, జయ రామారావు వీధిలో రోడ్ల మీద రోడ్లు వేశారు. కానీ కాలువల ఎత్తు పెంచలేదు. దాంతో వర్షం కురిస్తే ఎక్కడ కాలువలో ఎక్కడ రోడ్డో? తెలియని దుస్తితి చోటు చేసుకుంది. జయరామారావు వీధిలో పరిస్థితి దయనీయంగా మారింది.

**కొత్త కాలనీల్లో పరిస్థితి దయనీయం:** మున్సిపల్ కేంద్రంగా ఉన్న ఈ మున్సిపాలిటిలో పట్టణంలో 18వేలు పైగా అసెస్‌మెంట్లున్నాయి. ఇవి కాక శివారు ప్రాంతాల్లో కొత్త కాలనీలు వెలిసాయి. మున్సిపల్ పరిధిలో అన్ ఆథరైజడ్ లే అవుట్లు వెలిసాయి. ఇవి కాకుండా పట్టణానికి చెందిన లబ్దిదారులతో 2008లో ఏడు వేల ఇంటి స్థలాల్ని రాజీవ్‌నగర్‌ను ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం 6వేల ఇళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇవన్ని శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోనే వస్తాయి. అయితే ఇక్కడ వెసులుబాట్లు సదుపాయాల కల్పనలో వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ఏదైనా సమస్య వచ్చినపుడు పరిష్కారానికి మున్సిపాలిటి 'తలలు పట్టుకోవాల్సిన దుస్థితి' చోటు చేసుకుంది. ఇక దక్షిణకైలాస్‌నగర్‌లో నివాసముంటున్న వారి దుస్థితి తెలియందికాదు. ఇక్కడి ప్రజలు దుస్థితిని పట్టించుకునే వారులేరు. ఇక నగరివీధి, జయరామరావు వీధి, కుమారస్వామితిప్ప ప్రాంతాలు జలమయం అయ్యాయి.

**అవగాహన లేని పనులతో...**

శ్రీకాళహస్తి మున్సిపాలిటి లోని పలు నిర్మాణాలు వివాదాస్పదంగా మారాయి. నిర్మాణాల్ని జాగ్రత్తగా పరిశీలించాల్సిన పట్టణ ప్రణాళికా విభాగం మున్సిపల్ కార్యాలయంలోని నాలుగు గోడలకే పరిమితమైంది. సాక్షాత్తు పట్టణంలోని పలు వివాదాల్ని పరిశీలించి సూచించిన సమస్యల్ని కూడా పట్టణ ప్రణాళికా విభాగం పరిష్కరించకపోగా తరువాత ఏమైందో కూడా కమిషనర్‌కు నివేదిక ఇవ్వని దుస్థితిలో ఈ విభాగం కొట్టుమిట్టాడుతుందంటే ప్రభుత్వంలో ప్రగతి ఎలా ఉందో తెలుస్తుంది. పట్టణంలో అక్రమ నిర్మాణాలు విచ్చల విడిగా సాగుతున్నాయి. కానీ పట్టణ ప్రణాళికా విభాగం మాత్రం పట్టించుకోదు. పట్టణంలో బహుళ అంతస్థుల భవనాలు యుద్ధప్రాతిపదికపై సాగుతున్నాయి. కానీ ఒక్క నిర్మాణానికి అయినా అభ్యంతరం చెప్పిన దాఖలాలు లేదంటే పర్యవేక్షణ ఎలా ఉందో అర్థమౌతుంది. ఇక పట్టణం చుట్టూ పదుల సంఖ్యలో లేఅవుట్లు వెలిసాయి. కానీ ఒక్కదానికి కూడా మున్సిపల్ అనుమతిలేదు. కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు అన్ని అనుమతులున్నట్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారినుంచి వసూళ్లచేసుకుంటూ టోపి వేస్తున్నారు.



## కోడి కత్తి కేసు విచారణ వచ్చే నెల 13కి వాయిదా

**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కోడి కత్తికేసు మరోసారి వాయిదా పడింది. విశాఖపట్నంలోని ఎన్ఐఎ -ఎడిజే కోర్టులో శుక్రవారం కోడి కత్తి కేసుపై విచారణ జరగగా, న్యాయవాదుల వాదోపవాదాలను విన్న న్యాయస్థానం తదుపరి విచారణను వచ్చేనెల 13కి వాయిదా వేసింది. విచారణ నిమిత్తం నిందితుడు జనుపల్లి శ్రీనివాసరావును పోలీసులు కోర్టుకు తీసుకొచ్చారు. ఈ కేసు విషయమై కోడి కత్తి కేసు నిందితుడు శ్రీనివాసరావు తరపు న్యాయవాది సలీం గతంలో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌కచ్చితంగా కోర్టుకుహాజరుకావాలన్నారు. విశాఖ ఎయిర్‌పోర్టులో ఘటన జరిగిన రోజున వైఎస్సార్‌సీపీ నాయకులపై కూడా కేసు నమోదైందని గుర్తుచేశారు. కానీ, ఆ కేసుపై కోర్టులో విచారణ జరగడం లేదని వాపోయారు. న్యాయవాదిగా వైసీపీ నాయకులపై నమోదైన కేసుపై కూడా కోర్టులో విచారణ జరగాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ కోర్టుకు హాజరు కాలేని పక్షంలో ఎన్‌వోసి ఇవ్వాలనికోరారు. శ్రీనివాస్‌కు బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరానన్న న్యాయవాది సలీం ప్రతివాదిగా ఉన్న సీఎం జగన్ నేరుగా కోర్టుకు హాజరు కాలేకపోతే, వీడియోమోడ్ ద్వారా విచారించాలనికోర్టును అభ్యర్థించినట్లు వెల్లడించారు.



శుక్రవారం రాత్రి శ్రీవారి ఆలయంలో గరుడసేవ ఊరేగింపు

## వైభవంగా భాద్రపదమాస పౌర్ణమి వేడుక

### గరుఢవాహనంపై భక్తకోటికి కనువిందుచేసిన మలయప్పస్వామి

**తిరుమల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** భాద్రపద మాస పౌర్ణమి వేడుక శుక్రవారం రాత్రి తిరుమల కొండలపై కనువిందు చేసింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామి గరుడునిపై ఆలయ మాఢవీధుల్లో విహరిస్తూ భక్తులకు కనువిందుచేశారు.. వర్షం కారణంగా ఘటాటోపం లోపల స్వామివారు మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. పౌరాణిక నేపత్యంలో 108 వైష్ణవ దివ్యదేశాల్లోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది.. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేకాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు, జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తికోటికి తెలియజెబతున్నాడు. ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

# సంక్షేమంతోనే అభివృద్ధి సాధ్యం

## విద్యారంగ సంస్కరణల్లో ఎపి టాప్, చర్చా కార్యక్రమంలో వక్తలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు29, ప్రభాతవార్త:** అభివృద్ధి జరగాలంటే దానికి సంక్షేమం మొదటి భాగమని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఓపెన్ మైండ్స్ అనే సంస్థ శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమం-అభివృద్ధి అనే అంశంపై సెమినార్‌ను నిర్వహించింది. ఈ సెమినార్‌కు రీసోర్స్ పర్సన్స్‌గా ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ వీసి ఆచార్య జంధ్యాల బి.జి.తిలక్ హాజరయ్యారు. ఆయన ఉదహరించారు. ఆయన ప్రజలే నా బిడ్డలుగా పరిగణించి వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. చైనా, రోమ్, మిడిల్ ఈస్ట్, సౌదీ అరేబియా, ఫ్రాన్స్, అమెరికా,స్వీడన్ వంటి వంటి దేశాలు కూడా సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాయన్నారు. వాటిని అనుకరిస్తూ ఏపి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమంకు ప్రధాన్యత ఇచ్చారన్నారు. వ్యక్తి అభ్యున్నతికి తొలి ప్రాధాన్యం ఇచ్చారన్నారు. తద్వారా





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి విజయసాయి రెడ్డి

## మరోమారు క్లీన్ స్వీప్ లక్ష్యంగా ముందడుగు : విజయసాయి

**తిరుపతి టౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లాలో 2019 లాగానే 2024 ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ, తిరుపతి లోక్ సభ స్థానాన్ని కైవసం చేసుకుని పార్టీని గెలుపించుకోవాలని వైఎస్ఆర్‌సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, దక్షిణ కోస్తా జిల్లాల పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి జిల్లా పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లాకి వచ్చిన ఆయన శుక్రవారం పట్టణంలో పార్టీ నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇప్పటికే జిల్లా పరిధిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమన్వయకర్తలతో ఇప్పటికే తాడేపల్లిలో విజయసాయిరెడ్డి విడివిడిగా సమావేశమయ్యారు. అలాగే శుక్రవారం శ్రీకాళహస్తి, వెంకటగిరి, తిరుపతి, గూడూరు శాసన సభ నియోజకవర్గాల పార్టీ సమీక్ష సమావేశాలను విడివిడిగా నిర్వహించారు. ప్రధానంగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులు, సంస్థాగత నిర్మాణం, సిఎం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.







ప్రసంగిస్తున్న వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్,ఆచార్య తిలక్

మాట్లాడుతూ విజ్ఞత గల పాలకులుంటే విజయవంతమైన సంక్షేమం, అభివృద్ధి సాధ్యమౌతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమంతోనే అభివృద్ధి కనిపిస్తుందని వివరించారు. ముఖ్యంగా విద్యారంగంలో తీసుకొచ్చిన వినూత్న సంస్కరణలు రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపాయన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు చేసి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా కోట్ల రూపాయాలు ఖర్చుచేసి విద్యకు అధికప్రాధాన్యం ఇచ్చిన రాష్ట్రంగా పేరొందని చెప్పారు. విద్యపై చేసే ప్రతీ రూపాయి ఖర్చు రాన్ను రోజుల్లో మేథోసంపత్తిని సృష్టిస్తుందని ముఖ్యమంత్రి ఆలోచనా విధానం చాలా గొప్పదన్నారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి సంక్షేమంతోనే సాధ్యమైందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా రాష్ట్ర ప్రగతి కొత్తపుంతలు తొక్కుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే ప్రభుత్వం కూడా పాఠశాలల్లో, కళాశాల్లో, యూనివర్సిటీలలో ఉన్న టీచింగ్ పోస్టుల ఖాళీలను భర్తీచేయాలని సూచించారు. ఇంగ్లీష్ మీడియంతో పాటు హిందీని కూడా ప్రవేశపెట్టాలని, ప్రయివేట్ విద్యా సంస్థల పనితీరుపై సమగ్ర అధ్యయనాలు జరగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరొక వక్తగా పాల్గోన్న ఏఎన్‌యు వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఏరాష్ట్రానికైనా అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు అన్నారు. సంక్షేమంతోనే అభివృద్ధి అనే అంశంపై మాట్లాడుతూ క్రీ.పూ.3వ శతాబ్దంలో మౌర్యుల పాలన సమయంలో అశోక చక్రవర్తి పాలనను సమాజం అభివృద్ధి సాధ్యమౌతుందని తలంచినట్లు వివరించారు. అభివృద్ధి అంటే పెద్ద భవనాలు, భారీ పరిశ్రమలు, విలాసవంతమైన రోడ్లుగా భావిస్తున్నారని, వ్యక్తి అభివృద్ధి లేకుంటే అవి ఉన్నాకూడా అర్థం ఉండదనే అభిప్రాయం వ్యక్తంచేశారు. దీనికి కేరళ రాష్ట్రాన్ని ఉదహరించారు. అలాగే భారతరాజ్యాంగంలోని ఆర్టికల్ 38, 41ల ప్రకారం రాష్ట్ర ప్రజలకు కనీస అవసరాలు తీర్చుతూ, వారికి తగిన సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని సీఎం జగన్ అభివృద్ధికి దిక్చూచీగా మార్చారన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరొక వక్తగా పాల్గొన్న శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ వీసి ఆచార్య ఎస్.వెంకటరావు మాట్లాడుతూ దేశంలో ఏపిలో ఉన్నన్ని సంక్షేమ పథకాలు ఏరాష్ట్రంలో లేవన్నారు. విద్య ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ విద్యకు ప్రభుత్వం చేపటడుతున్న సంక్షేమ కార్య క్రమాలను సోదాహరణంగా వివరించారు. ఏఎన్‌యు రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సంబంధ కార్యక్రమాల అమలు మంచి ఫలితాలను ఇస్తుందని దీనికి ఏపి విద్యార్థులు యునెస్కో నిర్వహించిన ఇంటర్నేషనల్ సదస్సులో పాల్గొని ప్రసంగించడం ఒక ఉదాహరణ అన్నారు. ఓపెన్‌మైండ్స్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించి సదస్సు లక్ష్యాలను, సంస్థ ఆశయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ కె.బి.జి తిలక్, ఏఎన్‌యు ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి, వర్సిటీ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నగరిలో రిలే నిరాహారదీక్ష చేపడుతున్న గాలి భానుప్రకాష్, టీడీపీ నాయకులు

## ప్రజా క్షేత్రంలో జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెబుతారు: గాలి భానుప్రకాష్

**నగరి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టను ఖండిస్తూ వెంటనే చంద్రబాబుని విడుదల చేయాలని బాబు కోసం మేము సైతం అంటూ నగరిలో పుత్తూరు పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. శుక్రవారం మేము సైతం చంద్రబాబు వెంట ఉన్నామంటూ పుత్తూరు టీడీపీ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగ ఓటరు కార్డులు సృష్టించి ఎన్నికల్లో గెలిచేందుకు ఒక ఎత్తుగడ జరుగుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో తప్పుడు ఓట్లు చేర్పించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను 9 మార్గాల ద్వారా ఉపయోగించుకుంటూ ఓటర్ల ఐడి కార్డులు తయారు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో మహిళలను కించపరిచే విధంగా వైసీపీ ఎమ్మెల్యేలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఇసుక, మద్యం, మైనింగ్ తదితర కుంభకోణాలతో నల్లధనాన్ని దాచిన సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆర్థిక ఉగ్రవాది అని విమర్శించారు. చంద్రబాబు బుత్వరగా బయటకు రావాలని 2024 ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆయన కోరారు. రాజకీయ కక్షతోనే అరెస్టు చేసినట్టు ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని కుట్ర కుతంత్రాలు చేసే ప్రభుత్వాలు ఎన్నాళ్లో నిలబడవన్నారు. చంద్రబాబు క్షేమంగా విడుదల కావాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పుత్తూరు టీడీపీ నాయకులు ప్రెసిడెంట్ జీవరత్నంనాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్. ధనపాల్, చిత్తూరు పార్లమెంట్ బీసీసెల్ ప్రెసిడెంట్ షణ్ముగరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగ వైస్ ప్రెసిడెంట్ డి.ఎస్.గణేష్, పుత్తూరు మున్సిపాలిటీ మాజీ చైర్మన్‌లు కరుణాకరన్, యుగంధర్, మాజీ వైస్ చైర్మన్ ఆనంద్, చిత్తూరు పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ గంజిమాధవయ్య, అధికార ప్రతినిధిధనంజయలునాయుడు, టీఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ మాధవ నాయుడు, శ్రీరామ్, బాబునాయుడు, ప్రసాద్, నాయుడు, వేలు, ఈశ్వర్, రజని, నాగరత్న, డి.జి.ధనపాల్, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, కేశవాచారి పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో తితిదే ఇవో ధర్మారెడ్డి

## తిరుమల ఘాట్‌రోడ్డులో ఆంక్షల సడలింపు: ఇఒ ధర్మారెడ్డి

### రాత్రి 10గంటల వరకు ద్విచక్రవాహనాలకు అనుమతి

**తిరుమల,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల ఘాట్‌రోడ్డులో ద్విచక్ర వాహనాల రాకపోకలపై విధించిన ఆంక్షలను తితిదే సడలించింది.. శుక్రవారం సాయంత్రం ఇక్కడి తిరుమల అన్నమయ్య భవనంలో ఇవో ధర్మారెడ్డి ఆలయ అధికారులతో సమీక్ష జరిపి ఈమేరకు వెల్లడించారు.. అలిపిరి కాలినడకన మార్గంలో చిరుత పులుల సంచారం నేపథ్యంలో భక్తుల భద్రతా దృష్ట్యా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ద్విచక్రవాహనాల రాకపోకలను తితిదే నిలిపివేసిన సంగతి విదితమే.. కాగా తితిదే అటవీశాఖతోపాటు రాష్ట్ర అటవీ శాఖ అధికారులు ఆ పాంతంలో ఆరు చిరుతలను బంధించటం తోపాటు వారం రోజులపాటు పూర్తిగా పరిశీలించిన తర్వాత ఎలాంటి ముప్పులేదని నిర్ధారించారు. దీంతో శుక్రవారం నుంచి ఘాట్‌రోడ్డులో రాత్రి 10 గంటల వరకు ద్విచక్రవాహనాలను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అక్టోబర్ 14న అంకురార్పణ, అక్టోబర్ 15 నుంచి 23 వరకు జరగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల సంసిద్ధతపై శాఖలవారీగా అధికారులతో ఇఒ సమీక్షించారు. దసరా సెలవుల కారణంగా రద్దీ ఎక్కువగా ఉంటుందని, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరిసంహ కిశోర్, ఎస్‌విబిసి సిఇఒ షణ్ముఖ్‌కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్‌రెడ్డి, పిఆర్వో డాక్టర్ తలారి రవి, పలువురు అధికారులున్నారు.

## తిరుపతిలో రెండు మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణానికి 50 కోట్లతో టెండర్లు

### టిటిడి చీఫ్ ఇంజినీర్ ఉత్తర్వులు జారీ

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిలో రెండు మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణానికి మొదటి అడుగు పడింది. పట్టణాభివృద్ధిలో భాగంగా కీలక రోడ్లను అభివృద్ధి చేసేందుకు తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ పాలకవర్గం చేసిన కృషి ఫలించింది. టిటిడి నిధులతో రెండు కీలక రోడ్లను 49.50 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు తిరుపతి చీఫ్ ఇంజనీర్ శుక్రవారం టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. తిరుపతి మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భాగంగా ఆర్‌టిఒ ఆఫీసు జంక్షన్ నుంచి కరకంబాడి -రేణిగుంట శ్రీ పద్మావతి ఫ్లోర్‌మిల్లు వరకు 80 అడుగుల రోడ్డును 2.90 కిలోమీటర్ల పొడవునా అభివృద్ధి చేసేందుకు 19.50 కోట్లతో టెండర్లు పిలిచారు. అలాగే పుద్దిపట్ల జంక్షన్ నుంచి జాతీయ రహదారి మీదుగా వకలుమాత ఆలయం వరకు 4 వరుసల రహదారిని 30 కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచారు. 2 రోడ్ల నిర్మాణాన్ని 12 నెలల్లోగా పూర్తి చేయాలని టిటిడి ఇంజనీరింగ్ విభాగం టెండరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.





చంద్రబాబుపై అక్రమ కేసుల బనాయింపు, అరెస్టులను వ్యతిరేకిస్తూ నిరాహార దీక్షలు నిర్వహించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు.

## చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ 21 రోజులుగా కొనసాగుతున్న నిరాహార దీక్షలు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అక్రమంగా కేసులు నమోదు, అరెస్ట్ చేశారని నిరసిస్తూ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన నిరాహార దీక్షలు శుక్రవారానికి 21వ రోజుకు చేరుకున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ నాయకత్వంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో ప్రతి రోజూ పార్టీ శ్రేణులు తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. శుక్రవారం జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు ఆధ్వర్యంలో వత్సవాయి మండలంలోని పెద్దమోదుగపల్లి, చిన్న మోదుగపల్లి గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరాహార దీక్షలు వహించారు. పార్టీ నాయకులు శ్రీరాం ధనుంజయ, నూకల కుమారరాజ, వడ్లమూడి రాంబాబు, కెవి నరసింహారావు, జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, మేకా వెంకటేశ్వర్లు, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, కళ్యాణం సోదరులు, గింజుపల్లి రమేష్, వైవిఎస్ రెడ్డి, యానాల గోపీచంద్, పేరం సైదేశ్వరరావు, చావా నాగేశ్వరరావు, బొల్లా వెంకటేశ్వరరావు, చెన్న బాలకృష్ణ దీక్షలు వహించిన వారికి పార్టీ కండువాలు కప్పి దీక్షలను ప్రారంభింపజేశారు. వీరికి పలు విభాగాలకు చెందిన నాయకులు, శ్రేణులు సంఘీభావం తెలిపారు. కాగా మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో పట్టణంలో పేదల ఆకలి తీర్చేందుకు ఏర్పాటుచేసి నిత్యం నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్ అన్నదాన మహాయజ్ఞం శుక్రవారం నాటికి 452 రోజులకు చేరుకున్నాయి. పట్టణంలో టిడిపి నాయకులు పలు కళాశాలల వద్దకు వెళ్ళి విద్యార్థినీ, విద్యార్థులకు మేముసైతం బాబు కోసం కరపత్రాలు పంపిణీచేశారు.



## 22 కిలోల గంజాయి స్వాధీనం: ఏడుగురు అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరం రూరల్ కడియం మండలం వేమగిరి బహిరంగ ప్రదేశంలో 7గురు వ్యక్తులు వద్ద గంజాయి ఉన్నట్లు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు కడియం సిఐ పివిజి తిలక్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ కేసుకు సంబంధించి డిఎస్పి కె.శ్రీనివాసు కడియం పోలీస్ స్టేషన్లో వివరాలను వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బిపాడ బంజన్ పాణిగ్రహి, కడియపులంకకు చెందిన మంగ పట్టాభి, ఇస్సా నాసి మణికంఠ, బుర్రిలంకకు చెందిన బెహరా చంద్రశేఖర్, పొట్టిలంకకు చెందిన నాగిరెడ్డి దుర్గా ప్రసాద్, వంగా శివరాం, వీరవరంకు చెందిన కొత్తపల్లి అయ్యప్ప వద్ద 22 కిలోల గంజాయితో పాటుగా ఆరు సెల్ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పర్చుకున్నట్లు సిఐ తెలిపారు. ముద్దాయిలను విచారించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బంజన్ పాణిగ్రహి నుండి గంజాయిని కొనుక్కుని వారు సేవిస్తూ, చిన్న ప్యాకెట్లుగా చేసి ఎక్కువ రేటుకు కడియం పరిసర ప్రాంతాల్లో గంజాయి సేవించే వారికి అమ్ముతున్నట్లు వారు పోలీసులకు తెలిపారు. వీరందరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సిఐ తెలిపారు.

## ఆపద వేళ జక్కంపూడి ఫౌండేషన్ సేవలు - బాలికను ఆదుకున్న డాక్టర్ వైఎస్సార్ జక్కంపూడి రామ్మోహనరావు బ్లడ్ సెంటర్

**రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** ప్రాణాంతకమైన లుకేమియా వ్యాధితో బాధపడుతున్న 14 ఏళ్ల ఆలీషా ప్రవీణ పాట్నాకు చెందిన బాలికకు రాజమహేంద్రవరం దానవాయిపేటలో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ జక్కంపూడి రామ్మోహనరావు బ్లడ్ సెంటర్ నుంచి రక్తం సరఫరా చేసి బాలిక ప్రాణాలను రక్షించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. పాట్నాలోని లుకేమియా వ్యాధితో బాధపడుతున్న బాలికకు ప్రపంచంలో అత్యంత అరుదైన బ్లడ్ గ్రూప్ ఓప్లస్‌విఈ పాజిటివ్ బొంబాయి బెనెటీన్ గ్రూపునకు చెందిన రక్తం అవసరం అవ్వడంతో దేశంలో ఎక్కడా దొరక్కపోవడంతో శాంతి బ్లడ్ సర్వీస్ ఆర్గనైజర్ ద్వారా రాజమహేంద్రవరంలో ఉన్న జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ను సంప్రదించారు. తక్షణమే స్పందించిన ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ జక్కంపూడి రాజశ్రీ, జాగృతి నాగేశ్వరరావు, ట్రస్టీ పట్నాయక్ తమ దగ్గర ఉన్న ఆ బ్లడ్ గ్రూప్ రక్తాన్ని తమ వ్యక్తిగత సిబ్బందితో ఫ్లైట్ ద్వారా పాట్నాకు పంపించారు.



దగ్గుబాటి పురందరేశ్వరిని గజమాలతో స్వాగతం పలుకుతున్న బిజెపి నాయకులు

## కమిటీలు బిజెపి విజయానికి కృషి చేయాలి

### బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు

**తిరుపతి రవాణా, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** బూత్, మండల లెవల్ కమిటీలు పటిష్టంగా పని చేసి రాష్ట్రంలో బిజెపి విజయానికి కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. శుక్రవారం రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో తిరుపతి చేరుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, బిజెపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గుండాల గోపినాథ్ రెడ్డి, బిజెపి ధార్మిక సెల్ అధ్యక్షులు ఆకేపల్లి మునికృష్ణ యాదవ్, బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కవిత, మాజీ ఎంపి దుర్గా రామకృష్ణ, తిరుపతి జిల్లా బిజెపి నాయకులు వెంకటముని, రాటకొండ విశ్వనాథ్, శీను, తొండమనాటి సుబ్రమణ్యం రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షురాలు హోదాలో మొదటిసారి తిరుపతి చేరుకోగా బిజెపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గుండాల గోపినాథ్ రెడ్డి గజమాలతో స్వాగతం పలికారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం, 30 సెప్టెంబర్, 2023


# 16న సీఎం రాక

**ఇన్ఫోసిస్ ప్రారంభం -విశాఖలో ఐటీ కంపెనీలకు ఐటీ నిపుణులు అవసరం**


11లో

మంత్రి కారుమూరికి

# నగర మేయర్ కృతజ్ఞతలు


11లో

వరుసగా ఐదవ ఏడాది

# వైఎస్సార్ వాహనమిత్ర

**జిల్లాలో 21,134 మంది వాహనదారులకు రూ.21.13కోట్లు లబ్ది**


11లో

# వైఎస్సార్ వాహన మిత్ర ద్వారా జిల్లా వ్యాప్తంగా 13.41కోట్ల చెక్ పంపిణీ

**రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ఇచ్చిన మాటకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని వాహన నిర్వహణ భారం, ఇన్సూరెన్స్ ప్రీమియం,ఫిట్నెస్ ఫీజులు మొదలైన ఖర్చులు దృష్టిలో డ్రైవర్ అన్నలకు అండగా నిలబడుతున్నమని మండల కేంద్రంలో టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ వాహన మిత్ర కార్యక్రమం లో మంత్రి తెలిపారు. అనంతరం ఆటో టాక్సీ క్యాబ్ మాక్సి క్యాబ్ వాహన యాజమానులు, డ్రైవర్ల సంక్షేమానికి ఈ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా రూ.13,41,30,000 కోట్ల రూపాయల చెక్కును 13,590 మంది లబ్దిదారులకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవిపఠాన్‌శెట్టి జిల్లా ఆర్డిఒ అధికారులు వైసీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ, ఎంపిపి కిలపార్తీ రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రీ సత్యం, పులువురు ప్రజా ప్రతినిధులు మండల అధికారులు వాహన మిత్ర పథక లబ్దిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆపు బాబు నాటకం..జగన్ మా నమ్మకం!

**ప్రభుత్వ అభివృద్ధిని ప్రజలకు వివరించే కార్యక్రమాలు -మండల స్థాయి నాయకులకు బాధ్యతలు అప్పటించిన అధిష్టానం -అనకాపల్లి జిల్లా ఎమ్మెల్యేలు, రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, మంత్రి అమర్నాథ్**




11లో

చంద్రబాబు అరెస్టుకు

# నిరసనగా నిరసన కార్యక్రమం


11లో

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

**వాడవాడలా విజయవంతం చేయాలని ముత్తంశెట్టి పిలుపు**


11లో

ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా

# గ్రీవెన్స్ నిర్వహించిన కెకె రాజు


11లో

విశాఖలో అంతర్జాతీయ

# క్రికెట్ బెట్టింగ్ రాకెట్

**పట్టుబడిన రూ.350కోట్లు -మహాదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ను నిషేధించిన కేంద్రం -విశాఖ వేదికగా గుట్టుచప్పుడు కాకుండా కార్యకలాపాలు -ఓ బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు**



11లో

విశాఖను బాలల హక్కుల

# పరిరక్షణ నగరంగా తీర్చిదిద్దుదాం

**నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్**



జగదాంబ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

బాలల హక్కుల పరిరక్షణ నగరంగా విశాఖను తీర్చిదిద్దుదామని విశాఖ నగర పోలీస్‌కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ అన్నారు. ఇటీవల నూతన పోలీస్‌కమిషనర్‌గా భాధ్యతలు చేపట్టిన ఆయనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండుసీతారాం శుక్రవారం ఆయనఛాంబర్‌లో మర్యాదపూర్వకంగాకలిసి పుష్పగుచ్చాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉవురి భేటిలో విశాఖనగరంలోని బాలల హక్కుల మిగతా 11లో

శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో పద్మశ్రీ చింతలపాటి వెంకటపతిరాజుచే

# ఏటికొప్పాక బొమ్మల తయారీ వర్క్‌షాప్


11లో



# కోడి కత్తి కేసు విచారణ వచ్చే నెల 13కి వాయిదా

విశాఖ క్రైం - ప్రభాతవార్త



రాష్ట్రంలో సంచలనం సృష్టిం చిన కోడి కత్తికేసు మరోసారి వాయిదా పడిం ది. విశాఖపట్నంలోని ఎన్ఐఎ - ఎడిజే కోర్టులో శుక్రవారం కోడికత్తి కేసుపై విచారణ జరగగా, న్యాయవాదుల వాదోపవాదాలను విన్న న్యాయ స్థానం తదుపరి విచారణను వచ్చే నెల 13కి వాయిదా వేసింది. విచారణ నిమిత్తం నిందితుడు జనుపల్లి శ్రీనివాసరావును పోలీసులు కోర్టుకు తీసుకొచ్చారు. ఈ కేసు విషయమై కోడి కత్తి కేసు నింది తుడు శ్రీనివాసరావు తరపు న్యాయవాది సలీం గతంలో మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్‌కచ్చితంగా కోర్టుకుహాజరు కావాలన్నారు. విశాఖ ఎయిర్‌పోర్టులో ఘటన జరిగిన రోజున వైఎస్సార్‌సీపీ నాయకులపై కూడా కేసు నమోదైందని గుర్చు చేశారు. కానీ, ఆ కేసుపై కోర్టులో విచారణ జరగడం లేదని వాపోయారు. న్యాయవాదిగా వైసీపీ నాయకులపై నమోదైన కేసుపై కూడా కోర్టులో విచారణ జరగాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ కోర్టుకు హాజరు కాలేని పక్షంలో ఎన్‌వోసి ఇవ్వాలని కోరారు. శ్రీనివాస్‌కు బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరానన్న న్యాయవాది సలీం ప్రతివాదిగా ఉన్న సీఎం జగన్ నేరుగా కోర్టుకు హాజరు కాలేకపోతే.. వీడియో మోడ్ ద్వారా విచారించాలని కోర్టుకు అభ్యర్థించినట్లు వెల్లడించారు.

సీడ్‌బాల్స్ వేయడానికి

# అనుకూల ప్రాంతాలు చూపించండి

**జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్‌వర్మ**


11లో

రూ.11 కోట్లతో గాజువాక కూర్మన్నపాలెం

# వంద అడుగుల రోడ్డు నిర్మాణం

**వైసిపి నాయకులు దామా సుబ్బారావు**

జగదాంబ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

గాజువాక, కూర్మన్నపాలెం 86వ వార్డు మెయిన్ రోడ్డును 3జిల్లాల ఇన్‌చార్జి వై.వి.సుబ్బారెడ్డి,ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డిల సహకారంతో రూ.11 కోట్లతో 100 ఫీట్‌రోడ్డుగా నిర్మించనున్నట్టు వైసిపి నాయకులు 86వ వార్డు అధ్యక్షుడు, వైసిపి నాయకులు దామా సుబ్బారావు తెలిపారు. వీరి సహకారంతో వంద అడుగుల రోడ్డు నిర్మాణానికి రెండు,మూడు రోజుల్లో శ్రీకారం చుట్టనున్నట్టు తెలిపారు.రోడ్డు విస్తరణలో ప్రజలంతా సహకారం అందించాలని కోరారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులున్నా మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదిం చాలని కోరారు. ఈ కార్యక్రమానికి మిగతా 11లో



# జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

## వైఎస్సార్‌సిపి పబ్లిక్‌వింగ్ జిల్లా అధ్యక్షుడు : సాయిబాబా

పాయకరావుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



ఈనెల 30వతేదీన ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్యసురక్షా కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సిపి అనకాపల్లిజిల్లా పబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా పిలుపుఇచ్చారు. 30వ తేదీన పాయకరావుపేట సచివాలయం-4పరిధిలో వారం దరికీ స్థానిక ఎల్‌టికోలనీ ప్రెమరీపాఠశాలలో వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈవిధంగా నెలరోజుల పాటు ఆయాగ్రామాల్లో జగనన్న ఆరోగ్యసురక్షా కార్యక్రమం జరుగనుందని చెప్పారు. ఈకార్యక్రమం కింద వాలంటీర్లు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్ళి రోగులను గుర్తించి ఆరోగ్యసురక్షాపథకం కింద సేవలు అందిస్తారని అన్నారు. ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించడంతోపాటు మందులు కూడా ఉచితంగానే పంపిణీ చేస్థారన్నారు. ఆరోగ్యసమస్యలు ఉన్నవారు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఫ్యామిలీ కాన్సెప్ట్ డాక్టర్లు వచ్చి వైద్యసేవలు అందిస్థారని అన్నారు. వైద్యసేవలు అనంతరం రోగులకు అదనంగా పరీక్షలు అవసరమైతే ప్రభుత్వమే పైస్థాయిలో పరీక్షలు ఉచితంగా చేయిస్తుందని చెప్పారు. దేశంలో ఎక్కడా అమలుచేయని కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మన రాష్ట్రంలో అమలుచేయడం అభినందనీయమన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆనాడు ప్రజలకు వైద్యసేవలు అందిం చేందుకు ఎంతగానో తపన పడ్డారని నేడు జగన్మోహన్‌రెడ్డి ఒక అడుగు ముందుకువేసి ప్రజలకు వైద్యసేవలు అందించడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని సాయిబాబా ఈసంధర్భంగా తెలియచేసారు.

# వ్యూవర్సుకాలనీ వినాయకుని నిమజ్జన వేడుకలు



పాయకరావుపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :

పాయకరావుపేట పట్టణ మంగవరం రోడ్ వ్యూవర్సుకోలనీ వద్ద నిర్వహించిన వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9రోజులపాటు పూజాప్రక్రియలు అనంతరం నిమజ్జనం కార్యక్రమం చేపట్టారు. చెట్టుబల్లీవీది వినాయక ఆలయకమిటీ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిమజ్జన కార్యక్రమం జరిపారు. వీదుల్లో వినాయకుని ఊరేగింపుగా తీసుకువెళ్ళారు. ప్రాంత వాసులు భక్తిశ్రద్దలతో పూజలు ఆచరించారు. నిభందనల ప్రకారం విగ్రహాన్ని నీటిలో కలిపివేసారు.

# నామవరంలో కొవ్వొత్తులతో నిరసన

పాయకరావుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:



టిడిపి మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు నిరశిస్తూ పాయకరావుపేట మండలం నామవరంగ్రామంలో గతరోజు రాత్రి టిడిపి నాయకులు క్రొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. రాష్ట్రతెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడిఅనిత ఆదేశాలమేరకు పేటమండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు సమక్షంలో గ్రామసర్పంచ్ కురందాసు శివ,గ్రామశాఖ అధ్యక్షులు గొర్లలక్ష్మీ నారాయణ, బిసిసెల్ అధ్యక్షులు ఈగల సూరిబాబు, కొర్రాశివ తదితరుల ఆధ్వర్యంలో క్రొవ్వొత్తులతో నిరసన తెలియచేసారు. చంద్రబాబు నాయుడు అరెస్టు అమానుషంగా తెలిపారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపట్ల రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, సూరా సుబ్రహ్మణ్యం, పల్లావిలియంకేరి, సూరాసుబ్రహ్మణ్యం, గుల్లానాగరాజు, జూరెడ్డిప్రసాద్, పిన్నింటి సూరిబాబు, బొందుకాశీవ్వినాదం, వేములపూడిఅప్పారావు, భాస్కరచౌదరి, సిహెచ్ పేర్రాజు, గంపలచినరాజు, లెక్కలగోవిందు, ఆది, దువ్విశ్రీను, కర్ణ గ్రామానికి చెందిన పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కడిగిన ముత్యంలా బాబు బయటకు రావాలి!!

## కనకమహాలక్ష్మి ఆలయంలో టిడిపి పూజలు



పాయకరావుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులకు నిరసనగా టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పేటమండల, పట్టణ పార్టీల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పెదిరెడ్డి శ్రీను సూచనలతో విశాఖపట్నంలో నిప్రముఖ దేవాలయం కనకమహాలక్ష్మి ఆలయంలో పేట టిడిపి నాయకులు జూరెడ్డిప్రసాద్, లెక్కలగోవిందు, దంతులూరినాగు, దివ్య నాగేశ్వరరావు, డిశ్రీహరి, తదితరులు ప్రత్యేకపూజలు ఆచరించారు. చంద్రబాబునాయుడుమీద ఉన్న అక్రమకేసులు కొట్టివేయాలని కడిగిన ముత్యంలా చంద్రబాబు బైటకు రావాలని ఆకాంక్షించారు.

# బాలలు బాగా చదివి భవిష్యత్‌లో ఎదగాలి

పాయకరావుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



రోటరీక్లబ్ ఆధ్వర్యంలో తునిరూరల్ ప్రాంతంలో ఉన్న రామకృష్ణనగర్, కొలిమేరు, ఎన్‌సూరవరం, తేటగుంట గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలకు స్కూల్‌బెంచీలు, 500 ఎగ్జామ్స్‌ప్యాడ్‌లు అందచేసారు. పిల్లలు బాగా చదవి విద్యద్వారా మరింతగా ఎదగాలని అలాగే అందరూ సేవాకార్యక్రమాలలో భాగం అవుతూ అందరికీ ఆదర్శంగా నిలవాలని రోటరీసభ్యులు స్కూలు పిల్లలకు తెలియచేసారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి కర్రికిషోర్‌రెడ్డి, అసిస్టెంటు గవర్నర్ జిబుచ్చిరాజు, సిహెచ్‌మంగరాజు, ఉమాశంకర్ సాయి, ఎస్‌రామచంద్రరావు, పిప్రసాద్, ఎన్‌వీర్రాజు వీరితోపాటుగా శ్రీసరస్వతీ విద్యాసేవాసమితి వ్యవస్థాపకఅధ్యక్షులు గొర్రెల శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్డంగిలో వినాయకచవితి అన్నదానం



రాజవొమ్మంగి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

మం దలం జెడ్డంగి ఏడూళ్ళమ్మతల్లి ఆలయం వద్ద వినాయక చవితి సందర్భంగా గణేష్ యూత్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. జెడ్డంగి గ్రామానికి చెందిన 900 మంది భక్తులు పాల్గొని బోజనాలను చేసారు. వినాయకుడు లడ్డూని ప్రసాదంగా భక్తులకు ప్రత్యేక ప్యాకింగ్ చేసి అందించారు. కార్యక్రమంలో కమిటీ పెద్దలు సుంకు నాగప్రసాద్, సుంకర సూర్యప్రకాశం, అడపా నూకరాజు, కురుముళ్ళ వెంకటరమణ, అడపా రామకోటి, కురుముళ్ళ చిట్టిబాబు, యూత్ సభ్యులు భక్తులకు బోజన, నీటి సౌకర్యాలను ఏర్పాటు చేసారు.

# పాలితులుగా ఉన్న వారిని పాలకులుగా

# తీసుకుని రావడమే డిబిపి పార్టీ లక్ష్యం!!

## జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్

పాయకరావుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



పాలితులుగా ఉన్న జాతులను పాలకులుగా తీసుకుని రావడంతోపాటుగా సామాజిక న్యాయం సాధించడమే డిబిపి పార్టీ లక్ష్యంగా పార్టీ జాతీయవ్యవస్థాపకులు వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపు ఇచ్చారు. ఈసందర్భంగా వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలియచేస్తూ ప్రజలందరికి సామాజిక న్యాయం అందించాలంటే ఇండియా రాజ్యంగఫలాలు సమాజంలో ప్రతిపౌరునికి దరిచేరాలని తెలిపారు. పీడిత తాడిత ప్రజల హక్కులకు రక్షణ కావాలంటే బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ఆలోచన విధానం వెలుగులో సామాజిక న్యాయం పోలిటికల్ పవర్ ఉద్యమం చేస్తున్న దళిత బహుజన పార్టీ డిబిపిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలోఆదరించాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో డిబిపి అభ్యర్థులకు ఓట్లువేసి చట్టసభలకు పంపించే భాద్యత ప్రజలు అందరిపైన ఉందన్నారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో అధికారంచెలాయిస్తున్న పార్టీల నుండి బాదితకులాలు, శ్రామికజాతులంతా బైటకు రావాలన్నారు.జనాభాలో అత్యంత మెజార్టీగా ఉన్న దళితబహుజన జాతుల భవిష్యత్‌కోసం పోరాటం చేస్తున్న డిబిపి పార్టీకి మద్దతు ఇవ్వాలని రాజ్యాధికారసాధన ద్వారానే బాదితుల సమాజం విముక్తి అవుతుందన్నారు. రాజ్యాంగం కల్పించిన అన్నిజీవనహక్కులు సాధించుకోగలమన్నారు. దళారీ, దోపిడి, అవినీతి మనువాదపార్టీలకు ఓట్లు వేసి అధికారం అందిస్తే ఈజాతులకు భవిష్యత్ లేదని సామాజిక బానిసత్వం తప్పదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి,క్రిస్టియన్, ముస్లిం, బౌద్ధ, సిక్కు, మైనారిటీ, ఓసిసామాజికవర్గంనకు పాలితులుగా ఉన్న ఈజాతులను పాలకులుగా తీసుకుని రావడమే అని సామాజిక న్యాయం సాధించడమే డిబిపి పార్టీ లక్ష్యంగా అన్నారు. ప్రజలు అందరికీ స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రజాస్వామ్యం లౌకికవాదం, సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధనకోసం రానున్న అన్ని అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు దళితబహుజనపార్టీ తరుపున పోటీచేస్తామని అన్నారు. ప్రస్తుత తెలంగాణాలో పోటీచేసే అభ్యర్థులు జాబితా తయారుచేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నాటికిభావసారుప్యత కలిగిన రాజకీయపార్టీలతో ఎన్నికల పొత్తు పెట్టుకుంటామని అన్నారు. సాధ్యం కాకపోతే ఒంటిరిగానే బరిలోనికి దిగుతామని చెప్పారు. డిబిపి పార్టీతరుపున ఎన్నికల బరిలోనికి దిగేందుకు అనేకమంది ఆసక్తిచూపిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీతరుపున టికెట్‌లు 50శాతం ఎసీ స,ఎస్టీ, దళితక్రిస్టియన్లలకు కేటాయిస్థామని, 40శాతం టికెట్‌లు బిసిలకు 5శాతం మైనారిటీలకు 5శాతం ఓసి సామాజికవర్గంనకు కేటాయిస్థామని దళితబహుజనపార్టీ జాతీయఅధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఈసంధర్భంగా తెలియచేసారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పెదబోదుగల్లం (నక్కపల్లి)సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలలో భాగంగా సత్యసాయి సేవాసంస్థ ప్రతినిదులు విశ్వేశ్వరరావు, భగవాన్ కక్కిరాల సురేష్‌ల ఆధ్వర్యంలో మండలంలోని పెదబోదుగల్లం హైస్కూలులో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. 8,9,10లకు చెందిన విద్యార్థులకు ఆచార్యదేవోభవ అనే అంశంపై ఈపోటీలను నిర్వహించినట్లు తెలుగు ఉపాధ్యాయుడు ఎన్‌వివిఎస్ ఆచార్యులు తెలియచేసారు. ఈసందర్భంగా ఆచార్యులు మాట్లాడుతూ ఒక్కసారి మాత్రమే పాఠశాల స్థాయిలో వ్రాసిన సమాధానపత్రాలను మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలను ఎంపిక చేస్థారని అన్నారు. వచ్చేనెల 15న మండలస్థాయిలోనూ, 25వతేదీన జిల్లాస్థాయిలోనూ, నవంబర్ 5న రాష్ట్రస్థాయిలోనూ ఎంపికచేసి మొదటిమూడు స్థానాలను సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రం, పతకం, బహుమతులు ఇచ్చి సత్కరించడం జరుగుతుందన్నారు. విద్యార్థులలో మానవీయ విలువలు పొంపొందించేందుకుఈపోటీలు దోహదపడతాయని అన్నారు. హెచ్‌ఎం సిహెచ్‌సత్యనారాయణ, ఆచార్యులు, ఫల్గుణరావు, చిన్నారావు, శ్రీదేవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్‌కు ఎంపిక



నక్కపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

జెడ్పీహెచ్ఎస్ పెదముసిలివాడ పరవాడ మండలంలో ఈరెస్టు వైల్‌లో జరిగిన టెన్నికాయిట్ యు-14 ఆటలో అనకాపల్లి జిల్లానక్కపల్లి మండలం దేవవరం గ్రామానికి చెందిన విద్యార్థిని గొర్లపావని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం వేమగిరినూకరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు దుంగా నాగరాజు, కెబాలు తెలియచేసారు. డినరసింహమూర్తి, ప్రభావతి, ఉపాధ్యా యులు, గ్రామపెద్దలు ప్రజలు ఈ సంధర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని గొర్లపావనిని 3అభినందించారు.

# అమ్మకానికి 20 టన్నుల యూరియా సిద్ధం : ఏఓ

రాజవొమ్మంగి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి రైతు బరోసా కేంద్రానికి శుక్రవారం 20 టన్నులు యూరియా వచ్చిందని మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్‌నాయుడు తెలిపారు. ఒక్కో బస్తా 45 కిలోలు విలువ రూ.270లు చెల్లించి రైతులు తీసుకుని వెళ్ళవచ్చునని అన్నారు. రైతు ఆధార్, ఫోన్‌నెంబరుతో వచ్చి నమోదు చేయించుకుని తీసుకుని వెళ్ళవచ్చునని సచివాలయ వ్యవసాయ సాహాయకులు ప్రవీణ్‌కుమార్ అన్నారు.

# నేడు అంగన్వడీ హెల్పర్లు ఇంటర్వ్యూలు వాయిదా : సిడిపిఓ

రాజవొమ్మంగి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఐసిడియస్ పరిధిలో ఖాళీ అయిన అంగన్‌వాడీ హెల్పర్లుకు ఈనెల 30 తేదీన నిర్వహించే ఇంటర్వూలు వాయిదా పడినట్లు రాజవొమ్మంగి సిడిపిఓ దేవమణి తెలియజేస్తున్నారు. రాజవొమ్మంగి బిసి కాలనీ, దూసరపాము..1, కింద్ర..2, బోయిపాడు అంగన్‌వాడీ కేంద్రాల హెల్పరు పోస్టులకు అర్జీలు చేసుకున్నవారికి ఇంటర్వూ తేదీ మరలా తెలుపుతామని సిడిపిఓ అన్నారు.

# మహిళల ఆర్థిక జీవనోపాధ మెరుగుదలకు చర్యలు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్యల పరిధిలో మహిళలు ఆర్థిక జీవనోపాధుల మెరుగుదలకు స్రీనిధి రూ.2కోట్లు, ట్రైబుల్ సబ్‌ప్లాన్ నిధులు రూ.2కోట్లుతో ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని ఏపియం ఆదినారాయణ అన్నారు. 28 తేదీన మండల సమైఖ్య కార్యాలయంలో మండల మహిళా సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన సమావేశం జరిగిం స్రీనిధిలో ఒక్కో మహిళకు రూ.50వేలు నుండి రూ.లక్ష వరకూరుణతోడ్పాటును అందిస్తామ న్నారు. 36వాయిదాల్లో రుణాన్ని తిరిగి చెల్లించాలన్నారు.ట్రైబుల్ సబ్‌ప్లాన్ నిధులు రూ.2కోట్లుతో మహిళల ఆర్థిక ప్రగతి చెందటానికి ఒక్కో మహిళలకు రూ.5లక్షలు వంతున షేడ్ నెట్లులో కూరగాయలు పెంపకానికి తోడ్పాటును అందిస్తున్నట్లు వెల్లడించారు. 10 మందికి రూ.50లక్షలు ఇచ్చే ఈవ్యవసాయ తోడ్పాటు రుణంలో భాగంగా ఒక్కో మహిళకు ఇచ్చే రూ.5లక్షలులో 50శాతం హార్టీకల్చర్ సబ్సిడీ, 35 వేలు లబ్ధిదారుని వాటా చెల్లించాలన్నారు. మిగతా సొమ్మును ఉన్నతి పథకం ద్వారా తక్కువ వడ్డీతో రుణాన్ని ఇస్తామన్నారు. ఈరుణాన్ని 5సం.లో వాయదాల పద్ధతిలో చెల్లించాలన్నారు. మండల సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి, పూసం లింగమ్మ, చిర్లం దేవి, బీరబోయిన జోగారత్నం, వెలుగు సిసి పూర్ణిమ, నిర్మల, గౌరమ్మ, నానిబాబు, సూర్యనారాయణ, సింహాచలం, సిబ్బంది రాజశేఖర్, అనూష పాల్గొన్నారు.

# స్టేట్ ఫెర్మార్మెన్సులో అనిత అదుర్స్!!

## గంటాతో మాజీ ఎమ్మెల్యే అనిత ఇటీవల భేటీ!!

పాయకరావుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



రాష్ట్రమహిళా అధ్యక్షురాలుగా పీఠం అధిరోహించిన తర్వాత ఫైర్‌బ్రాండ్‌గా మారినా పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీల దుమ్ము దులుపుతున్నారు. నియోజకవర్గానికి వచ్చేసరికి ప్రతిపక్షపార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నప్పటికీ స్వపక్షంలో ఉన్న కొంత అసమ్మతిని సరిదిద్దుకోలేకపోవడంలో ఆమె మైనస్‌గా మారింది. ఒకప్రక్క సస్పెండ్ నేతలకు మద్దతుగా కొంతమంది టిడిపి నాయకులు తయారుకావడం వీరంతా మాజీఎమ్మెల్యే అనితకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో పావులు కదుపుతున్నారు. టిడిపితో ఇటీవల పొత్తు పెట్టుకున్న జనసేన రాష్ట్రంలో పరిస్థితి ఒకలా ఉంటే పాయకరావుపేట నియోజకవర్గపరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. జనసేన నాయకులు గెడ్డంబుజ్జితో గత ఎనిమిదేళ్ళుగా విభేదాలు ఉన్నాయి.అనిత ఆమె చేసిన మోసానికి ఎట్టిపరిస్థితులలోనూ నమ్మనని టిడిపి తరుపున టికెట్ ఇస్తే జనసేన సఫోర్టు చేయదని గెడ్డంబుజ్జి కుండబద్దలుకొట్టినట్లు స్పష్టంగా చెపుతున్నారు. ఈపరిసితుల్లో ఇక్కడ రాజకీయం చేయిదాటిపోయిందని తెలిసిన మాజీ ఎమ్మెల్యే అనిత మాజీమంత్రి గంటాతో ఇటీవల భేటీ అయ్యారు. నియోజకవర్గ పరిస్థితులపై సమీక్షించినట్లు తెలిసింది. ఈసమయంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న కొంతమందిని ఎందుకు సస్పెండ్ చేయాల్సివచ్చిందని సస్పెండ్ నేతలు తనను కలిసిన తరువాతే పార్టీ నుండి సస్పెండ్ కాబడ్డారని, ఎందుకు అలాచేయవలసి వచ్చిందని వివరణ అడిగారు. అంతేకాక జనసేన నాయకులు గెడ్డంబుజ్జి కూడా మీరు సఫోర్టు చేయమంటే సఫోర్టుచేసే పరిస్థితులు కనిపించడంలేదని మీరే వెళ్ళి గెడ్డంబుజ్జితో చర్చించుకుని అందరూ కలిసి పనిచేసే విధంగా ఉండాలని చెప్పినట్లు తెలిసింది. రాబోయే 2024 ఎన్నికల్లో సస్పెండ్ నేతల వర్గం ప్రభావం ఏస్థాయిలో ఉంటుందో ఊహించలేము. కానీ జనసేన పార్టీప్రభావం తెలుగుదేశం పార్టీపై తీవ్రస్థాయిలో ఉంటుంది. రెండుపార్టీలు కలిసి పనిచేస్తేనే గాని ఇక్కడ వైసిపికి పోటీ ఇచ్చే పరిస్థితులు కనిపించడంలేదు. అందువల్ల మనస్పర్థలు ప్రక్కన పెట్టి పవన్‌కళ్యాణ్ చెప్పినట్లు రాష్ట్రభవిష్యత్ కోసం ఎవరో ఒకరు ఒక మెట్టుదిగితే మంచిదని లేకపోతే చేజేతులా ఇక్కడ ఎమ్మెల్యే స్థానాన్ని పోగొట్టుకునే పరిస్థితులు వస్థాయని విశ్లేషకుల అంచనా.

# పురుగుల మందు తాగిన గిరిజన మహిళ మృతి

రాజవొమ్మంగి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:



భర్తను మద్యం మాన్పించాలంటూ పురుగులు మందు త్రాగిన గిరిజన మహిళ ప్రభుత్వ వైద్యసేవలు పొందుతూ మృతి చెందింది. అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వంచంగి గ్రామానికి చెందిన జర్తా లోవమ్మ తన భర్త వీర భద్రరావుతో కలిసి ఈనెల 26 తేదీన పొలానికి కలిసి వెళ్ళారన్నారు. అప్పటికే వీరభద్రరావు మద్యం సేవించి ఉండటంతో గొడవ పడి నువ్వ ఎన్నిసార్లు చెప్పినా వినవంటూ లోవమ్మ పొలం నుండి వంచంగి గ్రామంలో ఇంటికి వచ్చి నువ్వులు చేసుకు కొట్టగా ఉన్న పురుగులు మందును తాగి వాంతులు చేసుకోవడంతో చుట్టుప్రక్కలవారు లోవమ్మ తల్లి ఏటాలమ్మకు చెప్పడం జరిగింది. స్థానికులు సహాకారంతో ఏలేశ్వరంలో గల ఓ్రపవేటు హాస్పటల్‌కు తీసుకుని వెళ్ళిటం జరిగింది. అక్కడ వైద్యసేవలను 28 తేదీ తెల్లవారుజాము వరకూ అందించారు. ఏలేశ్వరం నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి 28 తేదీన తెల్లవారు జామున తీసుకుని వెళ్ళారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ 28 తేదీ సాయంత్రం లోవమ్మ మరణించడంతో అక్కడ పోలిసు ఔట్ పోస్టు నుండి సమాచారం వచ్చిందని ఎస్ఐ తెలిపారు. శుక్రవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సర్పంచ్ కూంట్రు కాంతం, మృతురాలు తల్లి ఏటాలమ్మ, సోదరుడు నవీన్‌కుమార్, కోసూరి ఈశ్వర్, విఆర్వో సీతారపు నానాజీ సమక్షంలో శవపంచనామాను నిర్వహించామన్నారు. పోస్టుమార్టమ్ అనంతరం మృతదేహాన్ని బందువులకు అప్పగించామని తెలిపారు. లోవమ్మకు వీరభద్రరావుతో 18 సం. క్రితం వివాహం అయ్యింది, ఇద్దరు సంతానం మరణించారు. మూడో సంతానమైన వెంకట దేవీశ్రీ అవినాష్ అడ్డతీగల ఏపిఆర్ స్కూల్‌లో ఆరోతరగతి చదువుచున్నాడు. మృతురాలు తల్లి ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎస్ఐ టి.రఘనాధరావు, హెడ్ కానిస్టేబుల్ విళ్ళా కిషోర్, సర్పంచ్ కూంట్రు కాంతం, పెద్దలు జర్తా నాగేశ్వరరావు, కోసూరి ధర్మరాజు, కూంట్రు అర్జున్, విఆర్వో సీతారపు నానాజీ కుటుంబీకులు పాల్గొన్నారు.

# వేగవంతంగా రహదారి పనులు



రాజవొమ్మంగి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ దోనెలపాలెం నుండి గొబ్బిలమడుగు గ్రామాలు మధ్య 1,500 కి.మీ, కొండప్రాంతంలో రహదారి ఆరు సంవత్సరాల క్రితం ఆగిపోయింది. రాజవొమ్మంగి.. అడ్డతీగల రెండు మండలాలను కలిపే ఈ అసంపూర్తి రహదారి పనులకు ఈనెల 16 తేదీన రూ.1.50 కోట్లు ఎన్.ఆర్.ఇజియస్ నిధులతో జరిగే ఈ సిసి రహదారి పనులను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్ శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమానికి మండలస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, గొబ్బిలమడుగు, దోనెలపాలెం గ్రామస్థులు పాల్గొన్నారు. రహదారి పనులు గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో వేగవంతంగా జరుగుతున్నాయి. పనులను సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఏఇ యాళ్ళ వీరభద్రరావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, గృహసారధి పొత్తూరి నాగరాజు, సచివాలయ కన్వీనరు చలుమర్తి రమేష్‌బాబు, గొబ్బిలమడుగు గ్రామపెద్ద చలుమర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

గాజువాక, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



స్కిల్ డవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, తేదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబును అరెస్టు చేయడం అక్రమమని, ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వైకాపా ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. శుక్రవారం గాజువాకలోని తెదేపా నిరసన దీక్షా శిభిరంలో గాజువాక నియోజకవర్గం తెదేపా బీసీ సెల్ కార్యదర్శి పోతిన వెంకట్రావు చేపట్టిన ఒకరోజు దీక్షకు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ అరాచకపాలనకు తెరతీసి, రాష్ట్ర ప్రజలజీవితాలతో ఆడుకుంటున్నాడని, సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడని విమర్శించారు. ప్రశ్నించేవారిపై కక్షపూరిత చర్యలకు పాల్పడి జైలు పాలు చేస్తున్న జగన్ రానున్న రోజులలో తప్పక మూల్యం చెల్లించుకుంటాడని అన్నారు. తేదేపా కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, బొండాజగన్ నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీఒక్కరూ సేవాభావంతో మెలగాలి

ములగాడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



మల్కాపురం ఏడు గుళ్ళ వద్ద వినాయక చవితి ఉత్స వాలను పురష్కరించుకొని గుండు రవి ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గం జీవీయంసీ 61వ వార్డులో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్ర మాన్ని వార్డు కార్పొరేటర్ కోణతాల సుధ తన చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన, సేవా భావం కల్గిఉం డాలని అన్నారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతీ ఏడాది వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, అన్నసమారాధన కార్యక్రమాన్ని చేపట్టడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆనంద్‌కుమార్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో భక్తులు,మహిళలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ కులగణనకు సీఎం గ్రీన్‌సిగ్నల్

## -ఆయనకు రుణపడి ఉంటాం -ఆల్ ఇండియా జ్యోతీబా బీసీ అసోసియేషన్



విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: ఎన్నో ఏళ్ళుగా కుల గణన జరగాలని తాము కోరుతున్నాం ఇప్పటి వరకు పాలకులు పట్టించుకోలేదు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ విషయంలో ముందుకు వచ్చి జీ.ఓ ఇచ్చారని ఆల్ ఇండియా జ్యోతాబా బీసీ అసోసియేన్ నేషనల్ ప్రెసిడెంట్ పోతల ప్రసాదనాయుడు, తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు ఈ గణన త్వరలో ప్రారంభం అవుతుందని బిసి కులాలను జాగృతం చేస్తూ పలు సమావేశాలు నిర్వహి స్తామని పోతల ప్రసాద్ నాయుడు అన్నారు. 77ఏళ్ల స్వతంత్ర చరిత్రలో కుల గననపై ఎవరు వత్తిడి తేలేదన్నారు బీహార్ లో నితీష్, మూలయం అల్లూ ప్రసాద్ యాదవ్, కరుణా నిధి తదితరులు వేసిన ఈ బీజాన్ని మన రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి వేసారన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోయిన దాన్ని సమూలంగా మార్చటానికి బీసీ కులస్తులను ఏకతాటిపైకి తీసుకురావడానికి కృషి చేసేలా తాను ప్రయత్నం చేస్తానని పోతల ప్రసాద్‌నాయుడు అన్నారు. ఉత్తర ప్రదేశ్ మహారాష్ట్ర, బీహార్ రాజస్థాన్ కర్నాటక ఆయా రాష్ట్రాల ఆల్ ఇండియా జో ్యతిబా బీసీ నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ల మణికంఠ రెడ్డి ఆధ్వర్యంలో సరస్వతిదేవి పూజ







విశఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: శ్రీ వరసిద్ధి వినాయక పూజ మహోత్సవం సందర్భంగా విశాఖపట్నం రేశపువానిపాలెం 24వ వార్డు గుడ్ల మణికంట రెడ్డి ఆధ్వర్యంలో సరస్వతి దేవి పూజ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైరమన్ కాయల వెంకటరెడ్డి కుమారుడు కాయల రవికృష్ణరెడ్డి, కాయల వెంకటరెడ్డి బావ బాలిరెడ్డి, 14, 24, 25 వార్డు ఇంచార్జి కర్రి మురళికృష్ణరెడ్డి సరస్వతి దేవి పూజలో పాల్గొనడం జరిగింది. అనంతరం కాయల రవికృష్ణ రెడ్డి చిన్న పిల్లలకు పూజా సామగ్రి చదవుకు సంబంధంచిన పుస్తకాలు పెన్సిల్స్ అన్ని అందజేయడం జరిగింది.

# టిడిపి జనసేన ప్రయాణం కలకాలం కొనసాగాలి

## -బొగ్గు శ్రీను మొదటి నుంచి నాకు మంచి ఆప్తుడు
## -ఆర్థిక నేరగాడు సీఎం కావడం దురదృష్ణకరం
## -రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడింది
## -రాజకీయ కక్షతోనే చంద్రబాబును అక్రమంగా అరెస్టు
## -జగన్ విశాఖ వస్తే పులివెందుల రాజకీయాల పునారావతం
## -రానున్న ఎన్నికల్లో వైకాపా కు గుణపాఠం చెప్పాలి
## -మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



కష్టకాలంలో మిత్ర ధర్మం పాటించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు రుణపడి ఉంటామని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు ను అక్రమంగా అరెస్టు చేశారంటూ గ్రేటర్ విశాఖ 49వ వార్డులో టిడిపి ప్రధాన కార్యదర్శి సంగువాసు ఆధ్వర్యంలో శుక్రవారం అక్రమ అరెస్టు ఖండిస్తూ స్థానిక శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన గంటా శ్రీనివాసరావు ముందుగా అమ్మవారికి ప్రతే ్యక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గంటా మీడియాతో మాట్లాడుతూ ఆపదలో ఆదుకునే వారే నిజమైన స్నేహితులన్నారు. టిడిపి జనసేన ప్రయాణం కలకాలం కొనసాగాలని ఆశభావం వ్యక్తం చేశారు టిడిపి జనసేన కలయిక రానున్న రోజుల్లో రాష్ట్రానికి శుభసూచకమని తెలియజేశారు. జైభారత్ నగర్ గ్రామ అధ్యక్షుడు బొగ్గు శ్రీను నాకు మొదటి నుంచి మంచి ఆప్తుడని గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో కలసి చురుగ్గా పనిచేశారని అన్నారు ఏ కార్యక్రమం చేసిన నన్ను అభిమానంతో పిలిచి భాగస్వామ ్యం చేసి ఘనంగా సత్కరించి తన కృతజ్ఞతలు తీరు ్చకుంటడని అన్నారు అర్థిక నేరాల్లో అరెస్టై 16నెలలు జైల్లో ఉండి బెయిల్ పూ వచ్చిన వ్యక్తి ఈ రాష్టానికి ముఖ ్యమంత్రి కావడం దురదృష్టకరణమని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కుటుంపడిందని రాష్ట్ర భవిష్యత్తును విస్మరించి స్వార్ధ ప్రయోజనాల కోసమే రాజకీయాలు చేస్తున్నారని గంటా మండిపడ్డారు. ఇచ్చిన హామీలలో 98శాతం హామీలు నెరవేర్చడంలో వైకాపా ప్రభుత్వం విఫలం చెందారాని అన్నారు. వైకాపా అధికారంలోకి వస్తే ఢిల్లీ పెద్దలు మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తాం అన్న వైకాపా పెద్దలు 23మంది ఎంపీలు ఢిల్లీకి వెళ్లి మెడలు వంచకుండా కాళ్లు పట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రానున్న 2024ఎని ్నకలలో వైకాపా కు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నిప్పుతో తలగోకున్నా చందంగా జగన్ వ్యవహారం ఉందని అన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమరాలేదుని అన్నారు. ఎన్నికల రానున్న తరుణంలో భోగాపురం ఎయిర్పోర్ట్ మెట్రో రైలు అంటూ కల్లబొల్లి మాటలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. దసరా నుంచి విశాఖ రాజధాని అంటున్న తరుణంలో విశాఖకు శుభవార్త కాదు దురవార్త అన్నారు. విశాఖలో అధికార పార్టీ ఎంపీ కుటుంబ సభ్యులను కిడ్నాప్ వ్యవహారంతో నగరంలో శాంతిభద్రతలును ఎలా నీరు కారుస్తున్నారో అర్థమవుతుందన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి విశాఖ వస్తే పులివెందల రాజకీయాలు పునరావతం అవుతాయన్నారు స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేశారని ఏపీలో స్కూల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటులో నేను భాగస్వామిని అప్పటికి నేను విద్యాశాఖ మంత్రిగా వున్నానన్నారు. స్కిల్ డెవలప్మెంట్లో సుమారు రెండు లక్షల మంది ట్రైనింగ్ పొందుతే 70వేల మందికి ఉద్యోగాలు దేశవా ్యప్తంగా వచ్చాయి. అందుకే దేశవ్యాప్తంగా వచ్చాయి అందుకే దేశవ్యాప్తంగా వచ్చాయి. అందుకే దేశవా ్యప్తంగా ఐటీ ఉద్యోగాలు నిరసనలు తెలుపుతున్నారన్నారు. ఇప్పటికైనా సీఎం జగన్ తన తప్పును తెలుసుకొని రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులను వెనక్కు తీసుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, టీడీపి ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి విజయబాబు, జనసేన రాష్ట్ర డాక ్టర ్స సెల్ అధ్యక్షుడు డాక ్టర్ బొడ్డేపల్లి రఘు, ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి పసుపులేటి ఉషాకిరణ్, వార్డు అధ్యక్షులు కార్తీక్ కుట్టా, సనపల వరప్రసాద్, ఈతలపాక సుజాత, సనపల కీర్తి, జాన్ దొడ్డేటి మోహన్, ముక్కా కిషోర్, కోయిలాడ వెంటకేశ్ గొంప ధర్మారావు, బొడ్డేపల్లి లలిత కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పెదగదిలిలో దేదీప్యమానంగా దీపారాధన



ఆరిలోవ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: వరసిద్ధి వినాయక ఉత్సవాలలో భాగంగా స్థానిక 12వ వారు ్డ పెదగదిలి ప్రాంతంలో యంగ్ స్టార్ బాయ్స్ ఆధ్వర్యంలో వైభవంగా దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానకి మహిళలు అధిక సంఖ్యలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని పందిరి ప్రాంగణం వద్ద దీపాలు వెలిగించారు. అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దువ్వి సంతోష్, శివ, రాజశేఖర్, దువ్వి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం



ఆరిలోవ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: స్థానిక 12వ వార్డు ఆరిలోవలో సచివాలయం-21 పరిధిలో శుక్రవారం వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో గడపగడపక మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ఆయన ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో.. లేవో అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజలుకు అండగా ఉంటూ వారికి ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో జగనన్న మరల సీఎం కావాడం కాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కన్నెటీ సుబ్బారెడ్డి, చొక్కర శేఖర్, గూడపాటి విక్టర్, బోని శ్రీనివాస్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# అపోలోలో ప్రపంచ హృదయ దినోత్సవం



ఆరిలోవ, సెప్టె ంబర్ 29, ప్రభాతవార్త: ప్రపంచ హృదయ దినోత్స వం సందర్భంగా శుక్రవారం ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగంలో ఉన్న అపోలో ఆసుపత్రిలో ఘనంగా హృదయ దినోత్స వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలో కార్డియాలజిస్టుల బృందం డా॥ డి.కె. బారువా, డా॥ పాణిగ్రహి, ఎస్.కె. డా॥ శశాంక చుండూరి, డా॥ చక్రధర్ పెడాడ, డా॥ రవికాంత్ విలేఖర్ల సమావేశంలో ప్రశంగించారు. ప్రస్తుత జీవన శైలిలో అతి చిన్న వయస్సులోనే ఎక్కువ మంది గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నా రని, ఇది కోవిడ్ -19 తర్వాత మరణాల సంఖ్య మరింత పెరిగాయన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో గుండె జబ్బుల గురించి అవగాహన కల్పించి, ఈ వ్యాధి రాకుండా అందరినీ అప్రమత్తం చేయాలనే ఉద్దేశ్యంతో ఆర్‌కె బీచ్‌లో గుండె జబ్బులపై అవగాహన కోసం వాకథాన్ నిర్వహించినట్లు తెలిపారు. అంతేకాక ప్రతి ఒక్కరికి గుండెకి సంబంధించిన స్క్రీనింగ్ పరిక్షలు చేయించుకోవాలనే ఆలోచనతో అపోలో యాజమాన్యం సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా రెగ్యులర్ హై వాల్యూ హెల్త్ ప్యాకేజీలు రూపొందించినట్లు తెలిపారు. రూ. 999 మరియు రూ. 4999 ప్యాక్‌లు విడుదల చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఇండియన్ ఆయిల్, ఎఐసిఎఫ్ పరివర్తన్

# ఆన్‌లైన్ ప్రిజన్‌చెస్ టోర్నమెంట్-2023

జగదాంబ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆల్ ఇండియా చెస్‌ఫెడరేషన్ (ఎఐసిఎఫ్) భాగస్వామ్యంతో ఈనెల 26,27 తేదీలలో పరివర్తన్ ప్రిజన్ టు ఫ్రైడ్ ఆన్‌లైన్ చెస్ టోర్నమెంట్ రెండో ఎడిషన్‌ను విజయవంతంగానిర్వహించింది. ఈ టోర్నమెంట్ లో దేశంలోనిఒ 21 జైళ్ళ నుంచి 90 మంది ఖైదీలు 23 టీమ్‌లుగా ర్పడడంతో ఈ విశేషమైన ఈవెంట్ ఉత్సాహభరితంగా జరిగింది. ఈ జట్లలో పద్దెనిమిది ట్టు ఒపెన్ కేటగిరిలో, మూడు యూత్ విభాగంలోఇద్దరు మహిళల విభాగంలో పాల్గొన్నాయి. ఇంటర్‌కాంటినెంటల్ ఆన్‌లైన్ ప్రిజన్‌చెస్-2023కి అర్హత సాధించినజట్టు పుణె,భువనేశ్వర్, బెంగుళూరు ఓపెన్ కేటగిరిలో భారత్‌కు ప్రాతినిధ్య వహిస్తాయి. ఢిల్లీ జూనియర్, భోపాల్ జూనియర్ విభాగాల్లో విభాగంలో , మహిళా విభాగంలో భోపాల్ జువైనల్ ఉంటాయి. ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఈవెంట్ అక్టోబర్ 11 నుంచి 13వతేదీ వరకు జరగనుంది. 2012లో ఇండియన్ ఆయిల్ ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని రనపాంరభించింది. ఈ చెస్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే వారికి ఇండియన్ ఆయిల్ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య శుభాకాంక్షలు తెలిపారు,.

# లేజర్ ప్రింటర్ల స్మార్ట్ రేంజ్‌ను ఆవిష్కరించిన మినోషా ఇండియా

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: భారతదేశంలో రికో ఉత్పత్తుల విశిష్ట భాగస్వామి అయిన మినోషా ఇండియా లిమిటెడ్ తరువాత తరం లేజర్ ప్రింటర్‌ల అసాధారణ శ్రేణిని సగర్వంగా ఆవిష్కరించింది. సంచలనాత్మక ఉత ్పత్తి శ్రేణి రెండు విభిన్న విభాగాలను కలిగి ఉంద మోనో కలర్ వీటిలో ప్రతి ఒక్కటి కూడా ఆఫీస్ ప్రింటింగ్‌లో విప్లవాత్మక మార్పులు చేయడానికి ఉత్పాదకత ను పెంచడానికి నాణ ్యతను అందించడానికి వీలుగా రూపొందించబడింది. సాంకేతికతలో గణనీయమైన పురోగతిని సూచిస్తాయి అంతేకాకుండా మినోషా రికో రెండింటికి ప్రసిద్ధి చెందిన శ్రేష్టత అభివృద్ధి స్ఫూర్తిని ప్రతిబింబిస్తాయి. ఆవిష్కరణ బహుముఖ ప్రజ భద్రతపై ప్రత్యేక దృష్టితో మినాషా ఇండియా లిమిటెడ్ భారతదేశం అంతటా వ్యాపార సంస్థల డైనమిక్ అవసరాలను తీర్చిడానికి అధిగమించడానికి రూపొందించడిన ఆఫీస్ ప్రిటింగ్ సోల్యూషన్స్ కొత్త శకానికి నాంది పలుకుతుంది అన్ని ప్రింటర్‌లు పని చేసేలా ఉంటూ విలువైన జాతీయ స్థాయిలో సేవా భాగస్వాముల పటిష్ట నెట్‌వర్క్‌తో కూడిన అత్యుత్తమ ఆన్‌సైట్ సేవను అందిస్తాయి.

# నాగార్జున సిమెంట్ నునంచి విసిస్తా స్టీల్‌క్రెట్ ప్రారంభం

జగదాంబ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: బిల్డింగ్ కనస్ట్రక్షన్ మెటీరియల్‌స పరిశ్రమలో ఒఇక బలీయమైన ప్లేయర్ అయిన ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, నాగార్జున సిమెంట్ విసిస్తా స్టీల్‌క్రీట్ అనే రెండు గేమ్-ఛేంజ్ సిమెంట్ బ్రాండ్‌లను లాంచ్ చేస్తున్నట్టు సగర్వంగా ప్రకటించింది. నాలుగు దశాబ్దాలుగా విస్తరిస్తున్న శష్ట వారసత్వంతో, ఆవిష్కరణ అగ్రశ్రేణి నాణ్యతపట్ల తిరుగులేని నిబద్ధతకారణంగా కంపెనీ నిర్మాణ పరిశ్రమలో థరంగా విశ్వాసం, ప్రశంసలను పొందిందని లాంచ్‌పై మాట్లాడుతూఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ గౌతమ్‌కె అన్నారు. ఎన్‌సిఎల్ఇండస్ట్రీస్ లిమిటెడ్ పర్శ్రిమ ప్రమాణాలను పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉన్న నాగార్జున సిమెంట్ విసిత్ర, ఈమియం పోర్ట్‌ల్యాండ్ పోజోలానా సిమిఎంట్ (పిపిసి)ని పరిచయం చేయడం పట్ల థ్రిల్‌గా ఉందన్నారు.

# స్కోడా ఆటో అంతర్జాతీయ విస్తరణ

ఆరిలోవ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: స్కోడా ఆటో వియత్నాంలో కూడా ప్రారంభించబడటంతో దాని అంతర్జాతీయ విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురా యిని సూచిస్తుందని మీడియా ప్రతినిధి తెలిపారు. స్కోడా ఆటో వియత్నాంలో తన మార్కెట్ ఎంట్రీని ఒక ప్రత్యేక కార్యక్రమంలో సెలబ్రేట్ చేసుకుందని ఈ కార్యక్రమం స్థానిక పంపిణీ ఉత్పత్తి భాగస్వామి థాన్ కాంగ్ గ్రూప్ తో కలిసి నిర్వహించబడిందన్నారు. దేశంలోని స్కోడా యొక్క మొదటి డీలర్‌షిప్‌లో దిగుమతి చేసుకున్న వాహానాల అమ్మకాలు సెప్టెంబర్ 25న హనోయిలో ప్రారంభమవుతా యని స్థానిక సి కె డి ఉత్పత్తి 2024లో ప్రారంభమవు తుందన్నారు. స్కోడా ఆటో డీలర్ నెట్‌వర్క్‌ను 30 మంది భాగస్వాములకు వేగంగా విస్తరించాలని 2030 తర్వాత 40,000 యూనిట్లకు పైగా వార్షిక అమ్మకాలను కలిగి ఉంటుందని అంచనా వేస్తుందన్నారు.

# అత్యాచారానికి పాల్పడిన కామాంధులను కఠినంగా శిక్షించాలి

## -దళితసేన నేత గొల్లమాల అప్పారావు



జగదాంబ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: ఆడపిల్లలపై చెలరేగిపోతున్న కామాంధులకు కఠిన శిక్షలు విధించాలని దళితసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు డిమాండ్‌చేసారు. దళజతసేన కార్యాలయంలో మధ్యప్రదేశ్ బాద్‌నగర్ లో జరిగిన అమానుష ఘటనను ఖండిస్తూ నిరసన కార్యక్రమంచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన డియాతో మాట్లాడుతూ మధ్య ్ర పదేశ్‌లో ఉజ్జయినికి 15 కిలోమీటర్ల దూరంలో మధునగర్ రోడ్‌లో చోటుచేసుకున్న ఘటన దృశ్యాలు దళితసేనకు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన భాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని స్పష్టం చేసారు. అత్యాచారానికి గురైన బాలికకు న్యాయం చేయాలని, రేప్‌చేసిన ఆటోడ్రైవర్‌రాకేష్‌తో పాటు మరో ముగ్గురిని తక్షణమే ఉరితీయాలని డిమాండ్‌చేసారు. దేశంలో రోజురోజుకు ఆడిపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని దళితసేన మహిళా విభాగంసిటి కన్వీనర్ గొల్లమాల మీనా ఆవేదనను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో నగర అధ్యక్షుడు పుచ్చకామేశ్వరరావు, ఉపాధగీక్షుడు తాటిపూడి సీతారాం, ప్రధానకార్యదరి ్శ చింతల మల్లిఖార్జునరావు, కోశాధికారి లంకా రామారావు, టి సెక్రటరీ పట్నాల ఝాన్సీ, సిటీ కన్వీనర్ గొల్లమాల మీనా, రాంజీ అభ్యుదయ సేవ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పై వేల మందికి మెడికవర్ శిక్షణ



జగదాంబ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: హార్ట్ సేవర్స్ ప్రపంచ హృదయ దినోత్స వం సందర్భంగా ఆకస్మిక గుండె మరణా లతో ప్రాణాలను కోల్పోకుండా సిపిఆర్ ద్వారా ప్రాణాలను కాపాడేందుకు మెడికవర్ హాస్పిటల్స్ కృషిచేస్తుంది. దీనిలో భాగంగా దేశవ్యాప్తంగా 30,000 మందికి పైగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. మెడికవర్ హాస్పిటల్స్ దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో అందరికి సిపిఆర్ శిక్షణ ప్రారంభించింది. దేశంలోఆకస్మిక కార్డియాక్ డెత్ (ఎస్‌సిడి) కారణంగాప్రతి సంవత్సరం సుమారు 5-6 లక్షల మంది మరణిస్తున్నారని తెలిపారు. వీరిలో ఎక్కువ మంది 50 సంవత్సరాల కంటే తక్కువ వయస్సుఉన్నవారు, మారుతున్న జీవనశైలికారణంగా హృదయ సంబంధ వ్యాధుల సమస్య రోజురోజుకు ఎరుగున్నాయి. ముఖ్యమైన ప్రజారోగ్యసమస్యలను పరిష్కరించడానికి ప్రసిద్ధి చెందిన వైద్య ప్రచురణఅయిన న్సెట్ కమిషన్‌కూడా ఎస్‌సిడిపై ఆందోళనను హైలైట్ చేసింది. 30 మంది అంతర్జాతీయ నిపుణులచే కమిషన్‌ను ఏర్పాటు చేసింది. మెడికవర్ హాస్పిటల్‌సలో సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాకర్ కుమార్ నారాయణణ్ ఈ కన్సార్టియంలో గౌరవ సభ్యుడు డాక్టర్ నారాయణన్ ప్రకారం ప్రపంచంలోని చాలా ప్రాంతాల్లో ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ తర్వాత మనుగడరేటు 10 శాతంకంటే తక్కువగా ఉందన్నారు. ఈ మనుగడ రేటు పెంచడానికి ఆకస్మిక గుండె మరణానికి ప్రతిస్పందనగా బైస్టాండర్ కార్డియోపల్మనరీ రెషిస్టేషన్ (సిపిఆర్) ఆటోమేటెడ్ ఎక్సె టర్నల్ డీఫిబ్రిలేటర్లు (ఎఇడిలు)కి పబ్లిక్ యాక్సెస్‌కు ప్రాధాన్యత ఇవ్వడంచాలా కీలకం అని వివరించారు.

# ఫ్లిప్‌కార్టు ది బిగ్ బిలియన్ డేస్ సేల్‌లో మోటో ప్రత్యేక ధరలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: ఫ్లిప్‌కార్టు బిగ్ బిలియన్ డేస్ సేల్ సందర ్భంగా భారతదేశపు అత్యుత్తమ 5జీ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ మోటరోలా తన స్మార్ట్‌ఫోన్లపై తక్కువ ధరలతో భారీ డిస్కౌంట్స్ ప్రకటించింది మోటోరోలా ఎడ్జ్ మోటో జీ, మోటో ఈ సిరీస్ లలోని అనేక ఫోన్లు చాలా ఆకర్షణీయమైన ఒడుగ స్పెషల్ బిలియన్ డేస సేల్ ధరలకు కోనుగోలు చేయవచ్చు, అంతేకాకుండా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బిగ్ బిలియన్ ప్రత్యేక సందర్భంగా మొదటిసారిగా పండగ ధరతో మోటరోలా ఎడ్జ్ 40నియో 8ప్లస్ 128 జీబీ వేరియంట్ రూ. 19,999 8పల్లస్ 128 జీబీ వేరియంట్ రూ. 21,999 కు లభించనుంది. 5జీ స్మార్టఫోన్ మోటరోలా ఎడ ్జ 40నియో బిగ్ బిలియన్ డేస్ స్పెషల్స్ సందర్భంగా మొట్టమొదటిసారి అమ్మకానికి వస్తోంది.

# జగన్ ఆంధ్రకు ఎందుకు కావాలిపై సమీక్ష



విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి ముఖ్య నాయకులుతో జగన్ ఆంధ్రకు ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) అంశంపై శుక్రవారం వైఎస్‌ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ భారీ పరిశ్రమలు పెట్టుబడులు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ హాజరైన ఈ కార్యక్రమం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అధ్యక్షతను అనకాపల్లిలోని పెంటకోట కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈకార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు భీశెట్టి సత్యవతి అనకాపల్లి జిల్లా శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్‌గణేష్, గొల్లబాబురావు, అన్నంరెడ్డి ఆదీప్‌రాజు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PEDDINTI NAGAREDDY (OLD NAME), S/o Peddinti Sai Babu, D. No 12-636, Gandhinagar, Thotagaruvu, Arilova, Visakhapatnam. I have Changed my Name to PIDDINTI NAGAREDDY (New Name). Here after, my Name is known as PIDDINTI NAGAREDDY (NEW NAME) for all purposes.

(Ro.No.28837)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

వార్త

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో మునగపాక, అచ్చుతాపురం, అనకాపల్లి టౌన్, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 05-10-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993

## తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్

మాధవధార, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త

విశాఖపట్టణం సర్కిల్‌లో గల విద్యుత్ వినియోగదారులకు ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్. నకు సంబంధించిన సేవలను ప్రజలు మీ-సేవ కేంద్రాలకు బదులుగా గ్రామ, వార్డు సచివాలయాలలో వినియోగించాలని గృహ, వాణిజ్య సర్వీసు కనెక్షన్లు కొరకు దరఖాస్తు, వ్యవసాయ సర్వీసు కనెక్షన్లు కొరకు దరఖాస్తు, అదనపు లోడ్ దరఖాస్తు, కేటగిరి మార్పు, సర్వీసు కనెక్షన్ పేరు మార్పు, మీటరు టెస్టింగ్‌కు సంబంధించి, మీటరు ఆగిపోయినా లేక నెమ్మదిగా తిరుగుతున్నా మీటరు కాలిపోవటం, బిల్లులకు సంబంధించిన సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ సంబంధించిన ఫిర్యాదులు వోల్టేజ్ హెచ్చు తగ్గుల, పోలు షిఫ్టింగ్, విద్యుత్ వినియోగదార్లకు, ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్. పర్యవేక్షక ఇంజనీర్ ఎల్.మహేంద్ర నాథ్ తెలిపారు. ప్రజలు గతంలో పొందుతున్న పైన పేర్కొనబడిన సేవలను మీ-సేవ కేంద్రాలకు బదులుగా గ్రామ, వార్డు సచివాలయాలలో పొందగలరని, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఈ సేవలను మరింత త్వరగా, చేరువగా పొందగలరని ఎల్.మహేంద్ర నాథ్ పర్యవేక్షక ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్, ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్. తెలియజేస్తున్నారు.

## ఘనంగా గణపతి కుంకుమ పూజ



విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

దొండపర్తి అల్లూరి వారి వీధిలో వినాయక చవితి సందర్భంగా బాల గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో దొండపర్తి అల్లూరు వీధిలో అల్లూరి అప్పల రెడ్డి నివాసంలో ఉత్సవాల్లో భాగంగా 11వ రోజున కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు. 13 రోజులు పాటు జరుగుతాయని ఇది బాల గణేష్ సేవ సమితి అసోసియేషన్ వారి కమిటీ సభ్యులు తెలిపారు. ఈరోజు కుంకుమ పూజ సహస్ర దీపారాధన రుద్రభిషేకం అన్నదానం లక్ష్మీ గణపతి హెూమం, ఘనంగా 30వ తేదీన నిమజ్జన కార్యక్రమం ముగుస్తుందని కమిటీ సభ్యులు తెలిపారు.

## భారీ అన్న సమారాధన కార్యక్రమం



యలమంచిలి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో హరిజన పేటలో వాటర్ ట్యాంక్ సమీపంలో గల వినాయక నవరాత్రులు భాగంగా శుక్రవారం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ ఎస్సై పాపి నాయుడు ప్రారంభించారు. యువకులు నవరాత్రి ఉత్సవాల్లో ఎటువంటి ఘర్షణలను పడకుండా శాంతి యుతంగా ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ఈ అన్న సమారాధన కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్, యువకులు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

## శ్రీ పైడితల్లి అమ్మవారి సినిమాను ఉత్సవాల ప్రచారం కోసం ప్రత్యేక రథం



గాజువాక, సెప్టెంబర్29, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర కొంగు బంగారం, కోరినకోర్కెలు తీర్చే కల్పవల్లి, విజయనగరం శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి సినిమాను ఉత్సవాల ప్రచారం కోసం ప్రత్యేక ప్రచార రథాన్ని ఏర్పాటు చేశారు. ఈ రథం విజయనగరం నుంచి విశాఖపట్నం వరకు పలు ప్రాంతాల మీదుగా ప్రయాణిస్తుంది. సినిమాను ఉత్సవాల ప్రత్యేకతలను చాటుతుంది. అక్టోబర్ 10న తోలేళ్ల ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. అలాగే 31న సినిమానోత్సవాన్ని, నవంబర్ 7న తెప్పోత్సవాన్ని, 14వ తేదీన ఉయ్యాల కంబాల ఉత్సవాన్ని, 15వ తేదీన చండీ దీక్ష విరమణ పూర్ణాహుతి తదితర కార్యక్రమంలో చేపట్టనున్నట్టు పైడిమాంబ దీక్ష పీఠం వ్యవస్థాపకులు ఆర్.సూర్య మహాపాత్రో తెలిపారు. సెప్టెంబర్ 15వ తేదీ నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు సినిమాను సంబరాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఆలయానికి రాలేని భక్తులు తమ గోత్రనామములతో ఈ సేవలను అందుకోవచ్చని దీనికోసం ఆలయ వెబ్ సైట్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## నేడు గాజువాక ఆసుపత్రిలో జగనన్న సురక్ష శిబిరం

గాజువాక, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం (30న) జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్టు జీవీఎంసీ ఏడీసీ వర్మ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. శిబిరానికి హాజరైన వారికి ఆరోగ్య పరీక్షలు జరిపి, ఉచితంగా మందులు అందజేస్తారని చెప్పారు. పరిసర ప్రాంత ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ముస్లిం మైనార్టీలకు వైకాపా ప్రభుత్వంలో సముచిత స్థానం

### ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వై.వి.సుబ్బారెడ్డి



గాజువాక, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ఈద్ మిలద్-ఉన్-నబీ సందర్భంగా గాజువాక ముస్లిం మైనార్టీ సోదరులకు శుక్రవారం సాయంత్రం టిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీ ఆత్మీయ సమావేశం( ఈద్-మిలాప్) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తరాంధ్ర జిల్లాల కో-ఆర్డినేటర్ శ్రీ వై.వి సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ ప్రజలకు 4% రిజర్వేషన్ కల్పించి వారికి ప్రత్యేక స్థానం కల్పించిన ఘనత దివంగత నేత మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చెల్లిందని అలాగే ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో రెండు అడుగులు ముందుకు వేసి మైనార్లటీలకు అండగా నిలిచారని, ముస్లిం సోదరీమణుల కోసం ప్రత్యేక హెూదా కల్పిస్తూ అనేక పదవులు ఇవ్వడమే కాకుండా వారికి సముచిత స్థానం కల్పించారని అన్నారు. మైనార్టీల కోసం అనేక కార్పొరేషన్లు ఏర్పాటుచేసి చైర్మన్లు, డైరెక్టర్లు, డిప్యూటీ మేయర్లుగా పదవులు ఇచ్చి గుర్తించిన ఘనత, పేద కుటుంబాల ఆడపిల్లల పెళ్ళిలకు షాధి తోఫా కానుక, అలాగే ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే హజ్ యాత్రకు కూడా అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందించడమే కాకుండా యాత్రికులకు అదనపు భారం కాకూడదని భావించి ప్రభుత్వమే భారాన్ని వెచ్చి స్తుందని తెలిపారు. అనంతరం శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గాజువాక నియోజక వర్గంలో మైనార్టీల కొరకు పలు అభివృద్ధి పనులు రాజీవ్ నగర్లో ఈద్గా విస్తరణ పనులు, బిహెచ్‌పివి దగ్గర బర్రియల్ గ్రౌండ్ ఆధునీకరణ, బీసీ రోడ్డు ఈద్గా విస్తరణ పనులు అలాగే రానున్న కాలంలో షాధిఖాన భవనం కూడా ఏర్పాటు చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఇన్‌చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్,తిప్పల గురుమూర్తిరెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశిరెడ్డి, మహ్మద్ ఇమ్రాన్, కేబులు మూర్తి, ఊరుకుటి చందు, బర్కత్ అలీ, గుడివాడ లతిష్, రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ గౌస్, పల్లాచినతల్లి, రోజారాణి, వైస్సార్సీపీ నాయకులు బోగది సన్నీ, ధర్మాల శ్రీను, బొడ్డ గోవింద్, మైనార్టీ నాయకులు ఫారుకి, లుక్మాన్, ఇర్ఫాన్, దుబాయ్ బాషా, ఇక్బాల్, సర్దార్, మోతి, సాహిద్, మసీదు మౌలానాలు, మసీదు కమిటీలు, కమ్యూనిటీ సభ్యులు, యూత్ కమిటీలు పాల్గొన్నాయి.

## గంజాయి రవాణాపై టాస్క్ ఫోర్స్ ఉక్కుపాదం

### ఫోర్త్ టౌన్,ద్వారక పీఎస్ పరిధిలో దాడులు -11.5 కేజీల గంజాయి, 5 సెల్ ఫోన్లు స్వాధీనం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గంజాయి రవాణా నియంత్రణకై టాస్క్ ఫోర్స్ పోలీసులు దృష్టి సారించారు. పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్, ఎస్బీ ఏడిసిపి నాగేంద్రుదుల ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ త్రినాథరావు నేతృత్వంలోని సిటీఎఫ్ బృందాలు శుక్రవారం ఫోర్త్ టౌన్, ద్వారక పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి రవాణాపై దాడులు నిర్వహించారు. ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని రైల్వే న్యూ కాలనీ, శ్రీనివాస కళ్యాణమండపం ప్రాంతంలోని అక్రమం గా గంజాయి రవాణా దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు వారి నుండి 4 కేజీల గంజాయి, 4 సెల్‌ఫోన్స్‌ను స్వాధీన పరచుకున్నారు. అలాగే ద్వారక పీఎస్ పరిధిలో రమాటాకీస్, రీజనల్ ఐ హాస్పటిల్ ప్రాంతంలో దాడి నిర్వహించి ఒకరిని అదుపులోకి తీసుకొని 7.5 కేజీల గంజాయి, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారణ నిమిత్తం సంబంధిత పోలీసులకు అప్పగించారు.

## శ్రమదానంలో భాగంగా డ్రైనేజ్ శుభ్రం చేసిన డిప్యూటీ సిఎం

### పారిశుధ్య కార్మికులకు కాఫీలు అందించిన డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు



మాడుగుల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన పరిసరాలను రూపొందించడమే లక్ష్యంగా శ్రమదాన్ కార్యకలాపాలను చేపట్టేందుకు పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా ప్రచారాన్ని ఈ సంవత్సరం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు దేవరపల్లి మండలంలో శ్రమదానం చేసి మురికి కాలువను శుభ్రం చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల నుండి పాఠశాల విద్యార్థులు అధికారు లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. తదుపరి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాఫీ విత్ క్లాప్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు కాఫీలు అందించారు. పారి శుధ్య కార్మికులు అందిస్తున్న సేవలను మంత్రి కొనియాడారు. వారిని శాలువాతో ఘనంగా సత్కరించి రైస్ బ్యాగ్లను అందించారు. ఇందులో భాగంగా సంపూర్ణ స్వచ్ఛ గ్రామం ప్రాముఖ్యతను ప్రచారం చేయ దానికి, పారిశుధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత అనే భావనను బలోపేతం చేయడానికి, కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల భాగస్వామ్యంతో స్వచ్ఛ భారత్ దివస్ (అక్టోబర్ 2)కి నాందిగా చెత్త రహిత గ్రామీణ భారతదేశం దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు చేపడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి, జిల్లా ఆర్డీఓ అధికారులు, వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ, ఎంపిపి కిలపార్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం, పలువురు ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, వాహన మిత్ర పథక లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెడకు ఉరి తాళ్ళు వేసుకుంటూ దేశం శ్రేణులు నిరసన



మాడుగుల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఆందోళన నిరసన కార్యక్రమాల్లో 17వ రోజేనా శుక్రవారం మాడుల నియోజకవర్గం ఇంచార్జ్ వివిజి కుమార్, సీనియర్ నాయకులు పైల ప్రసాదరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మెడకు ఉరితాళ్లు బిగించుకుని నిరసన తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ తప్పు చేయకుండా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్నారని మండిపడ్డారు. చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిఎన్ఎస్ఎఫ్ దీక్షకు పైలా సంఘీభావం



మాడుగుల, సెప్టెంబరు 29, ప్రభాతవార్త

తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చేపట్టిన నిరాహార దీక్షకు మాడుగుల నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు సంఘీభావం తెలిపారు. ఈ మేరకు దీక్షా శిబిరాన్ని శుక్రవారం సందర్శించి ప్రణవ్ గోపాల్‌తో మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన చంద్రబాబుపై కక్షతో జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తున్నదని అన్నారు. 48 గంటల పాటు నిర్వహించిన ఈ దీక్షలో తెలుగు మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఉరుకుటి డేవిడ్ రాజ్, వాణిజ్య విభాగం అధ్యక్షులు మొల్లేట్టి కుమార్ స్వామి, ఐటీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు కోటా నరేష్,ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రహమతుల్, టిఎన్ఎస్ఎఫ్ జనరల్ సెక్రెటరీ ప్రీతం, ఐటిడిపి జనరల్ సెక్రెటరీ పాసర్ల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈతనాల్ యూనిట్ ఏర్పాటు ద్వారా ఫ్యాక్టరీకి జవసత్వాలు

### చెరకు గిట్టుబాటు ధర రూ.2919 -ఖర్చులు తగ్గించి ఫ్యాక్టరీ అభివృద్ధిపై దృష్టి సారించాలి -మహాజనసభలో మంత్రి, విప్, కలెక్టర్ సూచన



చోడవరం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

నష్టాల ఊబిలో చిక్కుకొని ఇప్పుడిప్పుడే బయట పడుతున్న గోవాడ చక్కెర కర్మాగారం మేలుకొని రైతుకు అండగా నిలవాలంటే ఫ్యాక్టరీ ఆవరణలో ఇతనాల్ కర్మాగారం ఎంతో అవసరమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, జిల్లా కలెక్టర్ రవి పటాన్‌శెట్టి అభిప్రాయపడ్డారు. శుక్రవారం సాయంత్రం గోవాడ షుగర్స్ ఆవరణలో షుగర్స్ ఎండి విఎస్ నాయుడు అధ్యక్షులు జరిగిన మహాజనసభలో వారు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఒకప్పుడు లాభాల బాటలో పైనుంచి ఆదర్శంగా ఉండే ఈ ఫ్యాక్టరీ నష్టాలు పాటు పట్టిందంటే ఎందుకు కారకులెవరో అందరికీ తెలిసిందని ప్రస్తుత పరిస్థితుల్లో వాదోపవాదాలు విమర్శలు ప్రతిమవర్శలు చేసుకోవడం కన్నా ఈ ఫ్యాక్టరీని ఏ విధంగా నిలబెట్టుకోవాలి రైతులకు కార్మికులకు ఏ విధంగా న్యాయం చేయాలి తీసుకు రావాలి అనే అంశాలపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని కోరారు ముఖ్యంగా ఫ్యాక్టరీ యాజమాన్యం అనవసర ఖర్చులకు వెళ్లకుండా నాణ్యమైన పరికరాలను వాడుతూ క్రషింగ్ సామర్థ్యాన్ని పెంచాలన్నారు. అనడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేయూత అందించడం వల్లే ఈ ఫ్యాక్టరీ మనుగడు సాగిస్తుందని లేదంటే తుమ్మపాల ఫ్యాక్టరీ పరిస్థితిని ఎదుర్కొన్నది అన్నారు. ఈనాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సహకారంతో నష్టాలను అధిగమించే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు ఇంకా ఇప్పటికే సభ్య రైతులకు ఫ్యాక్టరీ సిబ్బందికి బకాయిలు చెల్లించవలసి ఉన్నందున ముఖ్యమంత్రిని తాజాగా కలిసి విన్నవించమని దీంతో అప్పుగా కాకుండా ఆదేశాలు చేయాలని తాను ధర్మశ్రీ మంత్రి అమర్నాథ్ ముఖ్యమంత్రి కోరడంతో రూ.12.50కోట్లు మంజూరు చేశారని అవి విడుదలైన వెంటనే బకాయిలు చెల్లించడం జరుగుతుందనీ చెప్పారు. ఇక భవిష్యత్తు మరింత ఘనంగా ఉండాలంటే ఈ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఇతనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు ఎంత అవసరమని ఎందుకు ముఖ్యమంత్రి కూడా అంగీకారం తెలిపారని ఆయన అన్నారు. ముఖ్యంగా ఫ్యాక్టరీ అధికారులు రైతులకు నమ్మకం కలిగించే విధంగా నిర్వహణ చేయకపోతే ఇబ్బందులు తప్పవని సూచించారు. సభ్యులు అడిగే ప్రశ్నలకు లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని ఎండింగ్ సూచించారు. ఈ సభలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ తాము అధికారంలోకి రాకముందు ఈ ఫ్యాక్టరీ 160 కోట్లు అప్పులో ఉండేదని, తదుపరి తమ ముఖ్యమంత్రి సహకార మూలంగా నేడు 45 కోట్లు అప్పు మిగిలిందని చెప్పారు. ఈ ఫ్యాక్టరీ నష్టాల్లోకి వెళ్ళేందుకు కారకులు అందరికీ తెలిసినవారు. ఈ నేపథ్యంలో రాజకీయలకు అతీతంగా ఈ ఫ్యాక్టరీని బాగు చేయాలని పూర్వ వైభవాన్ని తీసుకురావాలని తలచి ఎందుకు ఈతనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు ద్వారా నష్టాలను అధిగమించి లాభాలు బాట పట్టడంతో పాటు రైతులకు కావలసిన గిట్టుబాటు ధర అందించవచ్చని సకాలంలో పేమెంట్ చేయవచ్చని క్రషింగ్ సామర్థ్యం పెంచుకోవచ్చని చెప్పారు ఇందుకు ముఖ్యమంత్రి కూడా అంగీకారం తెలపడంతో పాటు 102 కోట్లతో ప్రతిపాదన కూడా తయారు చేస్తున్నట్టు చెప్పారు. వచ్చే నెలలో ఈ ఫ్యాక్టరీకి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారని ఆయన అన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా సహకార అందిస్తుందని చెప్పారు. కాబట్టి రాజకీయాలు పక్కన పెట్టి ఫ్యాక్టరీ అభివృద్ధికి అందరూ చేయూతనందించాలని కోరారు. ఫ్యాక్టరీ చైర్‌పర్సన్ జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి మాట్లాడుతూ ఫ్యాక్టరీలో ఇప్పుడున్న పరిస్థితులు అధిగమించాలంటే ముందుగా ఖర్చులు అదుపు చేసుకోవాలని, క్రషింగ్ సామర్థ్యం పెంచేందుకు చర్యలు చేపట్టాలని, ఆదాయంపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా నష్టాలు నుంచి గట్టెక్కి లాభాల బాట పట్టి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలంటే అదనంగా ఫ్యాక్టరీలో ఇతనాలు యూనిట్ అవసరమని ఇందుకు పర్యావరణ అనుమతి కూడా లభించిందని, 102 కోట్లతో ప్రాజెక్ట్ రిపోర్ట్ కూడా తయారు చేయడం జరిగిందని వివరించారు. అలాగే ఈ ఏడాది రూ.2919 టన్నుకి గిట్టుబాటు ధర చెల్లించడం జరుగుతుందనీ కలెక్టర్ వివరించారు. అలాగే ఫ్యాక్టరీలో గతంలో జరిగిన అవకతవకలపై 51 ఎంక్వైరీ కూడా పూర్తయిందని బాధ్యులపై చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు ఫ్యాక్టరీ ఎండి విఎస్ నాయుడు నివేదికను సమర్పించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ ఫ్యాక్టరీల సమస్యలు అధిగమించాలంటే డిస్టలరి ఫ్యాక్టరీ ఏర్పాటు కావాలని అవసరమైతే అఖిలపక్షంతో ముఖ్యమంత్రిని కలుద్దామని సూచించారు. దీంతో అదనపు ఆదాయం పెంచుకోవచ్చు అన్నారు. జనసేన ఇన్చార్జి పివిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ రైతులకు సకాలంలో పేమెంట్లు చేసి గిట్టుబాటు ధర చెల్లించాలని తమ పార్టీ అధికారంలోకి వస్తే పండక్కి నాలుగు వేల రూపాయలు అందిస్తామని చెప్పారు. ఇంకా ఈ సభలో ఫ్యాక్టరీ సభ్యుడు దొండ చిన్న వెంకయ్య దొర ఫ్యాక్టరీలో జరుగుతున్న వ్యవహారాలపై సుదీర్ఘంగా మాట్లాడుతూ కో జనరేషన్ అదేపనిగా ఎందుకు నిలిచి పోతుందని ఎన్ని కోట్లు పెట్టుబడి పెడుతున్నారని రైతులకు జవాబుదారిగా ఉన్నారా అంటూ ప్రశ్నలు అందించారు. వృధా ఖర్చులు చేస్తూ రైతులకు సకాలంలో పేమెంట్ చేయడం లేదని మండపడ్డారు. ఇ నేపథ్యంలో రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మరోపక్క గిట్టుబాటు ధర చెల్లించాలంటూ, టన్నుకి 3500 ఇవ్వాలని పలుమార్లు డిమాండ్ చేశారు. సభ జరగడానికి ముందు పెద్ద ఎత్తున వర్షం పడటంతో కూలిపోగా మరల వర్షం తగ్గిన తర్వాత యధా ప్రకారం సభ కొనసాగించారు అయితే పోలీసులు అడ్డుకోవడంతో అనేక మంది సభ్యులు వెలుపల ఉండిపోయి వెనుతిరిగారు. గుర్తింపు కార్డు లేకుండా సాకుతో అనేక మంది రైతులు హాజరుకాక సభ ప్రాంగణంలో అనేక కుర్చీలు ఖాళీగా కనిపించాయి. పెద్ద మొత్తంలో పోలీసులను మోహరించడంతో సభ్యులు విస్తుపోయి తమ ఫ్యాక్టరీకి రావడానికి కూడా హక్కు లేదా తనిఖీలు ఎందుకు చేస్తున్నారంటూ ప్రశ్నించారు. రైతులను లోపల పంపించాలంటూ పలుమార్లు ఉపముఖ్యమంత్రి, ప్రభుత్వ విప్ పోలీసులను ఆదేశించారు.

## పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని కలిసిన వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.హేమలత దేవి



పాడేరు,సెప్టెంబర్29, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.హేమలత దేవి భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. పాడేరు ప్రభుత్వ ఆస్పత్రి ఇన్‌చార్జి డా.కె.కృష్ణారావు పాల్గొన్నారు.

## ఖాకీ చొక్కా వేసిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



పాడేరు,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త

వైఎస్ఆర్ వాహన మిత్ర ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులకు అందించడానికి వచ్చిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి డ్రైవర్లు వేసుకునే ఖాకీ చొక్కాను వేసుకొని కార్యక్రమం ఐనంత వరకూ చొక్కాతోనే ఉండి చెక్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఖాకీ చొక్కాతో కార్యక్రమంలో పాల్గొనడంతో వాహన మిత్ర కార్మికులను ఆకర్షించారు.

## అక్టోబర్ 8వ జిల్లా ప్రైవేటు ఎలక్ట్రీషియన్ అసోషియేషన్ సమావేశం



పాడేరు,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

అక్టోబర్ 8వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రైవేటు ఎలక్ట్రీషయన్ అసోషియేషన్ సమావేశం పాడేరులో ఏర్పాటు తేదీని ఖరారు చేశారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోగల పాడేరు రెండు యూనియన్ల నాయకులతో రాష్ట్ర యూనియన్ నాయకులు సంప్రదించడం జరిగింది. నూతనంగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా సమావేశం అక్టోబర్ 8వ తేదీ ఆదివారం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం అధ్యక్షులు బి మాదన్న, సెక్రెటరీ రాము, జీ.వెంకట రమణ, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కనిగళ్ళ కోటేశ్వరావు,, బ్రహ్మానందం, సురేష్ హాజరై రెండు యూనియన్ల మధ్య సమస్యను చర్చించి పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు యూనియన్ల అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, పాడేరు అధ్యక్షులు బబ్లు, కిల్లు కృష్ణ బాబు, అరకు వెల్లి అధ్యక్షులు గోవిందరావు, సందడి దామోదరం, మఠం స్వామి నాయుడు, సరమండ వరప్రసాద్, ఉగాది నాయుడు వెంకటేశ్వరరావు, రామకృష్ణ, హరిబాబు, ప్రకాష్, చిన్న, మధు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## కూడు పెట్టని చదువులు.. తరుముతున్న పేదరికం.. మంచాన పట్టిన తల్లిదండ్రులు

### ఆపై ప్రమాదానికి గురైన శ్రీనివాస్ -అర్థాకలితో ఆ కుటుంబం ఆదుకోండంటూ ఆర్తనాథాలు



చోడవరం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

అతడు డబల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశాడు. పేరుకే పెద్ద కులమైనప్పటికీ ఆ కుటుంబం నిరుపేద వర్గానికి చెందినది. ఎంత చదువు చదివిన ఉద్యోగ అవకా శాలు లేక విద్యార్థులకు ఉచితంగా సోషల్ చెబుతూ తండ్రి చేసే చిరు తిండి వ్యాపారానికి తోడుగా ఉండేవాడు. ఈ నేపథ్యంలోనే తల్లిదండ్రులు ఇద్దరు అనా రోగ్యంతో మంచాన పడ్డారు. దీంతో కుటుంబ బాధ్యత అతనిపై పడింది. ఈ లోగా విధి వక్రీకరించింది ఒక వ్యాను సదరు వ్యక్తిని ఢీకొనడంతో అరుదైన ఆపరేషన్ చేసి ఒక అవయవాన్ని తొలగించారు. దీంతో పూట గడవడమే కష్టంగా ఉంటూ ఆదుకోవాలని రెండు చేతులు జోడించి బోరున విలపిస్తున్నాడు ఆ బాధితుడు. వివరాలు పరిశీలిస్తే అనకాపల్లి జిల్లా రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన పడమటి శ్రీనివాసరావు దిన పరిస్థితి తెలుసుకుంటే.. పగవాడికి కూడా ఈ పరిస్థితి రాకూడదని కోరుకుందాం. ఎంఏ ఎకనామిక్స్, ఎమ్మెల్యే ఎడ్యుకేషన్ చేసిన ఇతడు ఉద్యోగం రాక కొన్నాళ్లు ఖాళీగా ఉంటూ విద్యార్థులకు ఉచితంగా ప్రైవేటు చెప్పేవాడు. గ్రామంలో ప్రతి ఒక్కరికి సాయంగా ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ ఇంటి వద్ద తండ్రి నిర్వహించే చిల్లర దుకాణాన్ని చూసుకుంటూ కుటుంబానికి చీ తోడుగా ఉండేవాడు. ఇలాంటి సమయంలో అనుకోని విధంగా విధి వక్రీకరించింది ఈనెల 14న అదే గ్రామానికి చెందిన ఒక విస్తరి వ్యాపారికి చెందిన వ్యాను ఎదురుగా ఉన్న ఆర్టీసీ బస్సును తప్పించే ప్రయత్నంలో ఇంటి వద్ద ఉన్న శ్రీనివాసును ఢీ కొనడంతో బలమైన గాయాలతో విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందాడు. ఈ నేపథ్యంలో విశాఖ కేజీహెచ్ లో అతడికి అరుదైన శాస్త్ర చికిత్స నిర్వహించారు. కుటుంబాన్ని పోషించు కోవడానికి తల్లిదండ్రులతో కలసి చిరు తిండ్లు తయారుచేసి అమ్ముకుని జీవనం సాగిస్తూ ఉంటారు. విద్య మీద మక్కువతో ఖాళీ సమయాల్లో గ్రామంలో విద్యార్థులకీ ఉచితంగా ట్యూషన్స్ చెబుతూ ఉంటాడు. తన తల్లి గుండె, కాలేయ, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో మంచాన పడగా, అకస్మాత్తుగా ఇతను కూడా ఒక ప్రమాదానికి గురికావడం జరిగింది. తన శరీరంలో స్ప్లీన్ అనే భాగం ప్లీహం అంటారు. ఇది బాగా డామేజ్ అయింది. విశాఖపట్నం కే.జీ.హెచ్‌లో ఆపరేషన్ చేసి ప్లేహం బాగాన్ని తొలగించారు.ఇప్పుడు వారి కుటుంబం చాలా దీనావస్థలో అంది. వారికి ఆర్థిక సహాయం అవసరం. గ్రామంలో ఆర్య వైశ్య సంఘం వారు, మిత్ర బృందం వారు అలానే గ్రామంలో ఎంప్లాయిస్ గ్రూపు వారు వారికి తోచిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఇతనికి ఇంకా ఆర్థిక సహాయం అవసరం. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తగు ఆర్థిక సహాయం చేయదలచుకొనే వారు తనకి ఫోన్ పే, గూగుల్ పే లాంటి సదుపాయాలు లేకపోవడంతో తన మిత్రుడైన ఉపాధ్యాయుడు కే.కిరణ్ కుమార్ నెంబర్‌కి 9885825912 పంపగలరనీ కోరుతున్నాడు.

## వాహన మిత్ర ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకోండి

### 3353 మంది వాహన మిత్రలకు రూ.3 కోట్ల 35 లక్షలు లబ్ధి -పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

వైఎస్సార్ వాహన మిత్ర ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. విజయవాడ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదవ విడత వాహనమిత్ర ఆర్థిక సహాయం విడుదల కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని శుక్రవారం కలెక్టరేట్ నుండి వీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 3353 మంది వాహన మిత్ర లబ్దిదారులకు రూ.3కోట్ల 35 లక్షల 30 వేల ఆర్థిక సహాయం లబ్దిదారులకు సి.ఎం.జమ చేశారని చెప్పారు. ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు తమ వాహనాలకు సంబంధించిన బీమా ధృవ పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు ఉంచుకోవాలని సూచించారు. పాదయాత్రలో డ్రైవర్ల వినతి మేరకు వైఎస్సార్ వాహన మిత్ర పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పాత వాహనాలు కొనుగోలు చేసినపుడు తప్పని సరిగా మీ పేరు మీదకు బదలాయింపు చేసుకోవాలని సూచించారు. డాక్యుమెంటేషన్ పక్కాగా చేసుకోవాలన్నారు. డాక్యుమెంటేషన్ సక్రమంగా లేకపోతే పథకాలు వర్తించవని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యం, వ్యవసాయరంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. విధిగా వాహనాలకు భీమా చేసుకోవాలని సూచించారు. వాహన మిత్రలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. లబ్దిదారులకు నమూనా చెక్కును పంపిణీ చేశారు. డిఆర్‌డిఎ పిడి వి.మురళి, జిల్లా రవాణా అధికారి ఎస్.లీలా ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, కె.వాసు, పరిపాలనాధికారి జి.శ్యామ్ ప్రభు, సిబ్బంది టి.అన్నాజీరావు, హరిశ్చంద్ర ప్రసాద్, వాహన మిత్ర లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల ఆశ్రమ, కళాశాల, వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

### ఐటిడిఏ వద్ద ధర్నా.. ర్యాలీ : ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కమిటీ



పాడేరు,సెప్టెంబర్29, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా గిరిజన ప్రాంతంలో విద్యను అభ్యసిస్తున్న విద్యా ర్థిని, విద్యార్థులకు పాఠశాల, కళాశాలల, వసతి గృహాలలో సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అల్లూరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అల్లూరి జిల్లాలో చలో కలెక్టరేట్ నిర్వహించామని రాష్ట్ర నాయకులు ప్రభు మాట్లాడుతూ ఈ ధర్నాలో భాగంగా ఏపీవోని కలవడం జరిగిందని, మీ డిమాండ్స్‌పై అధికారులకు తెలియజేస్తామని ఎపీఓ హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లాలో ఆశ్రమ, కస్తూర్బా ఏకలవ్య, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు, వసతి గృహాలు ఉన్నాయని కానీ విద్యార్థిని విద్యార్థులకు మాత్రం కనీస వసతులు లేవని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు విద్యార్థులకు ఇచ్చిన మెనూ కూడా పూర్తిగా ఇంప్లిమెంటేషన్ లేకపోవడం, వసతి గృహాలు సరిపోకపోవడం, మరుగుదొడ్లు లేకపోవడం, రన్నింగ్ వాటర్ సప్లై లేకపోవడం తినే ఆహారంలో నాణ్యత లేకపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు మృత్యువాతకు గురవుతున్నారని,ఇది కేవలం పౌష్టికాహార లోపమని, ఇది విద్యార్థులకు దురదృష్టకరమని బాధను విన్నవించుకుంటుమన్నారు. అలాగే జూనియర్, కస్తూర్బా ఏకలవ్య పాఠశాల కళాశాలలో పూర్తిస్థాయిగా ఉపాధ్యాయులు లెక్చరర్స్ లేకపోవడం మరింత విద్యార్థు లకు విద్యను అభ్యసించడానికి ఆందోళనకారంగా మారిందని తెలియపరుస్తూ ఈ కారణంగా అనేక మంది విద్యార్థులు డ్రాప్ అవుట్ అవుతున్నారని ఈ విషయం పట్ల సంబంధిత అధికారులు చొరవే లేదన్నారు. పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా ఇచ్చే విధంగా చూడాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిన్నారావు జీవన్ కృష్ణ జిల్లా కమిటీ నాయకులు నరేష్ మత్స్యరాజు కార్తీక్ సింహాద్రి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళుతున్న ఎంఎస్ ఆంజనేయులుకు ఘనంగా వీడ్కోలు.. ఘన సత్కారం



పాడేరు,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

పాడేరు తలారీసింగి సిఏహెచ్ పాఠశాలలో మ్యాచ్ అసిస్టెం ట్‌గా పనిచేస్తూ నాతవరం మండలం జిటిడబ్ల్యుఏ రామన్న పాలెంలో గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పై వెళ్లిన ఎంఎస్ ఆంజనేయులుకు స్థానిక తలారి సింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలకు, విద్యార్థులకు అందించిన సేవలును కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఆర్.జాన్, ఉపాధ్యాయులు పలాసి కృష్ణారావు, ఆర్.సూర్యనారాయణ, కె.రామారావు, సిహెచ్ చిట్టిపదాల్ తదితరులు పాల్గొన్నారు.

## డుంబ్రిగుడ స్పందనకు విశేష స్పందన

### రికార్డ్ స్థాయిలో 337 విజ్ఞప్తులు -మండల స్థాయి సమస్యలు త్వరితగతిన పరిష్కారం: సంయుక్త కలెక్టర్ శివ శ్రీనివాసు



పాడేరు,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

శుక్రవారం డుంబ్రిగుడ మండల కేంద్రంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు తమ సమస్యలకు తగు పరిష్కారం కోసం వినతులు సమర్పించారు. రికార్డు స్థాయిలో 337 విన్నపాలు సమర్పించటం విశేషం. కలెక్టర్ ఆదేశాల మేరకు సంయుక్త కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారితో సహా జిల్లా అధికారులందరూ మండల స్థాయి స్పందనకు హాజరు కావటంతో ప్రజలు పెద్ద ఎత్తున సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. అందులో అధిక శాతం పాఠ శాలల రక్షణ గోడల కోసం, అంగన్వాడి కేంద్రాల భవనాల కోసం, రోడ్లు, డ్రైనేజీల కోసం దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు, ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ, ప్రజలకు మరింత చేరువగా మెరుగైన సేవలు అందించటానికి, వారి సమస్యలు అత్యంత దగ్గరగా పరిశీలించ టానికి మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన వేదికగా ఉంటుందని చెప్పారు. ప్రతి సమస్యను పరిశ్కరించే దిశగా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని, ప్రతి సమస్యపై ఒక విచారణ అధికారిని నియమించి సకాలంలో పరిష్కారం అందించాలని ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసుతో పాటు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, తహశీల్దార్ సి.హెచ్ నాగమ్మ, ఎంపిడిఓ ఎం. ఉషా రాణి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 16న సీఎం రాక

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తరాంధ్ర ప్రజలకు శుభవార్త.ఐటీ దిగ్గజం సేవలు ప్రారంభం అయేయందుకు ముహూర్తం ఖరారైంది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అక్టోబర్ 16న విశాఖలో పర్యటించనున్నారు. రుషికొండలో ఐటీపార్కులో ఏర్పాటుచేసిన ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనునా న్నరు. ఇన్ఫోసిస్‌లో ఉత్తరాంధ్రతోపాటు , ఉభయగోదావరి జిల్లాల వారికే అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ముందుగా 650 మంది ఉద్యోగులతో తన కార్యకలాపాలను ఆరంభించనున్నది.ఇదీ ఇలా ఉండగా, విశాఖలో ఉన్న ఐటీ కంపెనీలకు వేలాది మంది ఐటీ నిపుణులు అవసమవుతారని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (ఐటాప్) అంచనా వేసింది. విశాఖలోని ఐటీ కంపెనీలపకు అవసరమైన మానవ వనరులను ఏపీ స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ ఇచ్చి, శిక్షణ పూర్తికాగానే ఉపాధి కల్పించే విధంగా ఏర్పాట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ శాఖ తెలిపింది. ఇందుకోసం రెండు నెలల్లో కనీసం రెండు వేల మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో పలు ఐటీ కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయని , ఈ పెట్టుబడులను తక్షణం వాస్తవ రూపంలోకి తీసుకురావడంతో పాటు ప్రస్తుత ఐటీ కంపెనీల అవసరాలను తీర్చడంపై ప్రధానంగా ప్రభుత్వం దృష్టి పెట్టింది. త్వరలోనే మిగిలిన కంపెనీలు కూడా ప్రారంభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

## మంత్రి కారుమూరికి ....

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

యాదవ కులసంక్షేమ సంఘానికి అరెకరం స్థలం కేటాయించినందుకు సహకరించిన పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, యాదవ కులానికి చెందిన కార్పొరేటర్లు పలు యాదవ కులసంఘాల సభ్యులు ప్రభుత్వ అతిథి గృహంలో శుక్రవారం కృతజ ్ఞతలు తెలియజేస్తూ సాల్వతో సత్కరించారు ఈసందర్బంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి యాదవుల సంక్షేమ భవనం నిర్మించుకునేం దుకు స్థలం లేనందున స్థలం ఏర్పాటు చేయాలని అర్జీ సమర్పించిన వెంటనే క్యాబినెట్ మీటింగ్‌లో చర్చించి ఎండాడ వద్ద అరెకరం స్థలం కేటాయించారని స్థలం కేటాయింపు కొరకు పైరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట అన్నారు.

## వరుసగా ఐదవ ఏడాది ...

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

వాహన మిత్ర పథకంలో సొంత వాహనం గల ఆటో మిని క్యాబ్ డ్రైవర్ లకు రూ.10 వేల చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన విజయవాడ విదా ్యధరపురం నుంచి ఈకార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్బంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రవా ్యప్తంగా 2లక్షల 75వేల 931 మందికి రూ. 275.93కోట్ల ఆర్థిక సాయం జమ చేయడం జరుగుతోందన్నారు. వాహనం డ్రైవర్లకు ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా ఆటో మినీ క్యాబ్ పూర్తి ఫిట్నెస్ తో ఉండడం మూలంగా అందులో ప్రయాణించే వారికి కూడా పూర్తి భరోసా లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాల న్నారు. గాజువాకకు చెందిన లబ్దిదారుడు ఆటో డ్రైవర్ శ్రీయల హరిరాము తన మనోభావాలను వ్యక్తపరిచారు పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం ఇచ్చి మమ్మల్ని ఆదుకున్నారని అంతేకాకుండా తనకు ఇంటి పట్టా ఇచ్చారని అమ్మఒడి పథకం కింద రూ. 15వేలు అందజేశారని తనలాంటి వారికి ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్న ముఖ్యమంత్రి మా అందరికీ ప్రత్యక్ష దైవం అని కొనియాడారు. మల్కాపురానికి చెందిన లబ్దిదారుడు ఆటోడ్రైవర్ కె రాంబాబు మాట్లాడుతూ తనకు వరుసుగా 5వ ఏడాది వాహన మిత్ర పథకం కింద 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందడం చాలా ఆనందంగా ఉందన్నారు. అతని బార్యవాలంటీరుగా పని చేస్తుందన్నారు. అమ్మఒడి ద్వారా కూడా తమ కుటుంబానికి 15వేల రూపాయలు లబ్ది చేకూరిందన్నారు. పేదల సంక్షేమం కోసం సమాజంలో వెనుకబడిన వారికి ఎవరూ ఊహించని విధంగా వివిధ పదకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు ప్రజాప్రతినిధులతో కలిసి వాహన మిత్ర లబ్దిదారులకు చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో పెట్రో కెమికల్ అథారిటీ చైర్‌పర్సన్ చొక్కాకుల లక్ష్మీ, నగరాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లా సుజాత జాయింట్ రవాణా కమీషనరు వడ్డీ సుందర్, ఉపరవాణా శాఖ అధికారులు, లబ్దిదారులైన ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆపు బాబు నాటకం..జగన్ మా నమ్మకం!

అనకాపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించుటం అదే విధంగా అదేవిధంగా ప్రజలకు మరింత చేరువయ్యేందుకు చేపట్టనున్న కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసేందుకు వైసీపీ అధిస్టానం రంగం సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కొద్దిరోజుల కిందట మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగింది. ఒక ఎత్తు..ఇకపై జరిగేది మరొక ఎత్తు.. ఇక మనం గేరు మార్చాల్సిందే అంటూ పార్టీ క్యాడర్ను ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన విధానాలను వివరించేందుకు వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో అనకాపల్లిలోని హాలో పెంటకోట కళ్యాణ మండపంలో శుక్రవారం ఎమ్మెల్యేలు ఎంపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, జడి ్పటీసీ ,ఎంపీపీలు, ఎంపీటీసీలు పార్టీ నియోజకవర్గం పరిశీలకులు ఇన్చార్జిలతో విస్తృత స్థాయి సమావేశంలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. గతంలో జగనన్న సురక్ష పథకం కింద లక్షలాదిమందికి వివిధ సర్టిఫికెట్లను చేశామని చెప్పారు. ఈనెల 30వ తేదీ నుంచి నవంబర్ 15వ తేదీ వరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేయనున్నా మని ఇది పూర్తిగా ప్రభుత్వ కార్య క్రమాన్ని ఆయన వివరించారు. సచివాలయాల పరిధిలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వివిధ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులు కూడా అందజేస్తామని ఆయన తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో కోట 60లక్షల కుటుంబాలకు వైద్య పరీక్షల నిర్వహిస్తారని సుబ్బారెడ్డి తెలిపారు. రోగులను వైద్య శిబిరాలు వద్దకు తీసికొచ్చే బాధ్యత గృహ సారథులు, వాలంటీర్లుదని ఆయన వివరించారు. రోగులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా వైద్య పరీక్షలు చేయించుకుని ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమ తొలిరోజు ఆఖరి రోజు వైద్య శిబిరాలు వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు మండల ముఖ్యనాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు తప్పనిసరిగా పాల్గొనాలనిఆదేశించారు. పైన పేర్కొన్న తేదీలలో వీరంతా గ్రామాలకు వెళ్లాల్సి వస్తుంది. ప్రతి గ్రామంలోనూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలి. అలాగే దానికి సమీపంలో పార్టీ జెండా ను కూడా ఆవిష్కరించాలని ఆయన సూచించారు. వెళ్లిన ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటిపై పార్టీ జెండాను ఎగరవేయాలని సూచించారు. రాత్రికి అదే గ్రామంలో బసచేసి అక్కడే భోజనాలు చేసి గ్రామస్తులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలకు విజ ్ఞప్తి చేశారు. అంతేకాకుండా చంద్రబాబునాయుడు తన హయాంలో ప్రజలను ఏ విధంగా మోసం చేసాడో కూడా ప్రజలకు చెబుతూ ఆపు బాబు నాటకం... జగనే మానమ్మం అంటూ నివదించి రావాలని సుబ్బారెడ్డి దిశ నిర్దేశం చేశారు. మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గడచిన నాలుగున్నర సంవత్సరా లలో జగన్మోహన్‌రెడ్డి విస్తృతంగా అమలు చేసి దేశంలోని ముఖ్యమంత్రులకు ఆదర్శంగా నిలిచారని అదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ఏపీను మరింత అభివృద్ధి చేయడానికి జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా చేసుకునేందుకు కార్యకర్తలంతా నడుం బిగించాలని సూచించారు గతంలో నిర్వహించిన జగనన్న సురక్ష పథకానికి అనూహ్య స్పందన వచ్చిందని ఇప్పుడు చేపట్టబోయే ఆరోగ్య సురక్ష కార్యక్రమం కూడా అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పార్టీ శ్రేణులతో విజ్ఞాప్తి చేశారు ఈకార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో తొలిసారిగా తుమ్మపాలలో శనివారం నిర్వహించనున్నామని తెలిజేశారు. ఏపీను ఆరోగ్యదేశ్గా చేయాలన్నది జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని తెలిపారు. చంద్రబాబు తప్పు చేశాడని ప్రజలు నమ్మడం వల్లే ఆయనకు మద్దతుగా ఎవరూ బయటికి రావటం లేదని అయన అన్నారు. చంద్రబాబు జగన్మోహన్‌రెడ్డి పాలనల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించే సమయం ఆసన్నమైందని అమర్నాథ్ అన్నారు ఈకార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అధ్యక్షత వహించారు.

## విశాఖను బాలల హక్కుల ...

7వ పేజీ తరువాయి..

పరిరక్షణకు సంబంధించి వివిధ అంశాలను చర్చించారు. బాలల భిక్షాటన అంశాలు, లకార్మిక వ్యవస్థ, బాలల క్రమరవాణా, బాల్యవివాహాలు, ఫ్రెండ్లీ పోలీసుస్టేషన్లు, నగరంలో నమోదవుతున్న వివిధ పిల్లల కేసులుపైనా, కారణాలు ప్రభావిత అంశాలపై ప్రస్తావించారు. ఈ సందర్భంగా నగర పోలీసకమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ మాట్లాడుతూ బాలల హక్కుల పపర్యవేక్షణ, భద్రతనుదృష్టిలో ఉంచుకుని నగరంలోని అన్నిపోలీస్ స్టేషన్లుకు స్పష్టమైన ఆదేశాలు జారీచేయనునానమన్నారు. బాలల స్నేహ పూర్వక పోలీస్‌స్టేషన్లుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలతో అడుగులు వేస్తామన్నారు. పోలీస్ అధికారులను సమన్వయపరచి పిల్లలకు సంబంధిత అన్ని అంశాల పరిష్కారానికి సమావేశాలను ఏర్పాటుచేస్తామని అన్నారు.కమిషన్ సభ్యుడు డా.గొండుసీతారాం మాట్లాడుతూబాల్యవివాహాలు, యాచకులు, బాల హక్కులు,చట్టాలతో ముడిపడిఉన్న వివధ అంశాలు పరిష్కారదిశగా నగర పోలీస్ కమిషనర్ భేటీలో చర్చకురావడంహర్షణీయమన్నారు.బాలలహక్కుల పరిరక్షణకు పోలీస్ అధికారుల సహాయ సహకారాలు అవసరమన్నారు.ఈ భేటీలో జిల్లా ప్రొబేషనరీ ఆఫీసర్ ఎం.శరత్ పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం. భీమిలి నియోజకవర్గంలో గల జీవీఎంసీ వార్డులలో ప్రతీ పంచాయితీ లలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లు ఏర్పాటు చేశారు. ప్రతీ పేద మధ్యతరగతి ప్రజల అనారోగ్య సమస్యలు పరిష్కారం చేసి ప్రతీ ఒక్కరికీ ఆరోగ ్య సేవలు అందేలా చేయాలని కోరారు.వార్డు కార్పొరేటర్ వార్డు ఇంచార్జి వార్డు ప్రెసిడెంట్ మూడు మండలాల యంపిపి జెడ్పిటీసీ వైస్ యంపిపి సర్పంచ్ యంపిటిసి సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు ముఖ్యనాయకులకు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపు ఇవ్వడం జరిగింది.

## చంద్రబాబు అరెస్టుకు...

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు 49వ వార్డులో బర్మా కా ్యంపు నూకాలమ్మ గుడి వద్ద ఆ వార్డు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సంగువాసు అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈనూకలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ నూకాలమ్మ అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్షేమంగాఉండాలని త్వరలో విడుదల కావాలని కోరుకుంటూ కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా నల్ల బెలూన్ లు గాలిలో వదిలి నిరసన తెలియజేశారు. అనంతరం స్వర్గీయ తారాకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బాబు విడుదల కావాలి అయన క్షేమంగా ఉండాలని కోరుతూ సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదాలు చేశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ జగన్ గెలుపు తాత్కాలికమే...భవిష్యత్తులో న్యాయమే గెలుస్తుంది జనసేన తెలుగుదేశం పార్టీల కలయికతో రానున్న రోజుల్లో రాష్ట్రంలో సుభిక్ష సురక్ష పాలన ఏర్పాటుతుంది గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో కలిసి పనిచేసే అవకాశం నాకు కలిగిందని అప్పుడు చంద్రబాబు నాయుడు ని మరింత దగ్గరగా చూసానని ఏదైనా కార్యక్రమం చేద్దామని ఆయన వద్దకు తీసుకెళ్లినప్పుడు సదరు కార్యక్రమం న్యాయబద్ధంగా హేతుబద్ధంగా ఉన్నదా అని ఎటువంటి డివియేషన్స్ లేకుండా ఉన్నాయా అని అడిగి మరీ తెలుసుకునేవరాఉ అంతటి మహానాయుకుడిని ఆ రోజు అక్రమ కేసులు కేవలం రాజకీయ కక్షతో కేసులు బనాయించి పైశాబికత్వాన్ని నిరూపించుకున్న జగన్ కి ప్రజలు త్వరలో బుద్ధి చెబుతారని తెలిపారు. చంద్రబాబు నాయుడు ని అర్ధరాత్రి అరెస్టు చేసిన వైనాన్ని తెలుసుకున్న జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ అతనిని కలిసి సంఘీ భావం తెలుపుటకి వెళ్లడం అనేది ఎంతో స్ఫూర్తిదాయకమైన నాయకత్వాన్ని సూచిస్తుందని తెలిపారు. అప్పుడే ఆయన జనసేన తెలుగుదేశం పార్టీలు కలిసి పనిచేస్తాయని ఇది పక్కా అని తెలిసినప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి, వైయస్సార్ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. మొన్న బ్రాహ్మణి మాటలకు కాల చెంది ఎందరో మహిళలు ప్రజలుస్వచ్ఛందంగా బయటికి వచ్చి కాగడా ప్రదర్శనలు కొవ్వోత్తులు ప్రదర్శనలు చేసి వారి సంఘీభావం తెలిపారు. అన్నారు. జగన్మోహణ్‌రెడ్డి దగ్గర పడిందని ప్రజలు జనసేన నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి జగన్‌కకి సౌండ్ లేకుండా రౌండ్ వేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి గండి బాబ్జి విశాఖ ఉత్తర నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పసుపులేటి ఉషాకిరణ్ జనసేన డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ బొడ్డేపల్లి రఘు మెగాస్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్లాజి , రాష్ట్ర తెలుగుదేశం తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుట్టా కార్తీక్ , జిల్లా పార్లమెంటరీ పార్టీ వైస్ ప్రెసిడెంట్ బొడ్డేటి మోహన్ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు కోయిలాడ వెంకటేష్, వాసుపల్లి రాజు, జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి బొడ్డేపల్లి లలిత జాన్ శెట్టి మోహన్‌దాస్ జిల్లా తెలుగు యువత కార్యదర్శి ధణాజీ గౌడ్ జిల్లా పార్లమెంటరీ పార్టీ మహిళ కార్యదర్శి లు యాగంటిఆదిలక్ష్మీ, సౌజన్య లక్ష్మీ, లావణ్య విసారపు వెంకటలక్ష్మీ, 14వ వార్డు సెక్రటరీ గొంప ధర్మారావు, 24వ వార్డు సెక్రటరీ గొంప ధర్మారావు, 24వ వార్డు సెక్రటరీ దేముడు బాబు, ఐ టి డిపి గంటా శ్రీను, 25వ వార్డు ప్రెసిడెంట్ నమ్మి రవికుమార్, 26వ వార్డు ప్రెసిడెంట్ ముక్కా కిషోర్, 42 వ వార్డు ప్రెసిడెంట్ కన్నం వెంకట రమణరావు, సెక్రటరీ కన్నం వెంకటరమణరావు సెక్రటరీ ముక్కి రామకృష్ణ 44వ వార్డు ప్రెసిడెంట్ కాళ్ల గౌరీ శంకర్ నాయుడు, తెలుగు మహిళ అధ్యక్షురాలు మల్ల లక్ష్మీ, 46వ వార్డు ప్రెసిడెంట్ పుక్కెళ్ళ పైడికొండ జోష్ యాదవ్ 47వ వార్డు ప్రెసిడెంట్ చెంగల శ్రీను, సెక్రటరీ సత్యనారాయణ రాజు, ఏడుకొండలు 50వ వార్డు సీనియర్ నాయకులు సనపల రామచంద్రరావు విశాఖ ఉత్తర నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో పద్మశ్రీ చింతలపాటి వెంకటపతిరాజుచే ...

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ విశాఖ మ్యూజిక్ అండ్ అర్ట్ క్లబ్ తరంగ్‌లో మూడు రోజుల వర్క్ సాప్ నిర్వహించింది ఈ వర్క్‌షాప్ కు ప్రముఖ ఏటికొప్పాక బొమ్మల తయారీదారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతలపాటి వెంకటపతి రాజు వారి బృందం రావడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ లభించిన ఏటికొప్పాక బొమ్మల తయారీని మన దేశం ,మనసంస్కృతి మన బాలలు అన్న నినాదంతో భారతీయ సంస్కృతికి వారసత్వం సంపదకు మూలాలైన బొమ్మల తయారీ కళ ను విద్యార్ధులకు దగ్గరుండి ఏర్పించి అవగాహన కల్పించాలని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ సంకల్పంచింది ప్రధాని నరేంద్ర మెడీ చే మన్‌కి బాత్‌లో ప్రశంసలు అందుకున్న వెంకటపతి రాజు, వారి బృందం సహజసిద్ధమైన రసాయనాలు లేని బొమ్మల తయారీ ఎలా చేస్తున్నది విద్యార్థులకు వివరించి చేయించారు కాలుష్య రహితమైన ఈ బొమ్మల తయారీకి అంకుడు కర్ర ను ఉపయోగించి వివిధ ఆకృతులను తయారు చేస్తారు లక్కను ఉపయోగించి కర్రకు అందాన్ని తీసుకురావడం జరగుతుందిమొగలిరేకులు పసుపు ఉపయోగించి ఆ బొమ్మలకు సహజసిద్ధం మైనటువంటి రంగును అద్దడం జరుగుతుంది అని అన్నారు విద్యార్ధులచే భరిణెలు పక్షులు, జంతువులుపలు రకాల ఆకృతలు చేయించారు. ఇదే కాక వివిధ రకాల ప్రయోగాలను చేస్తూ వేప, నేరేడు వంటి చెక్కలను కూడా ఉపయోగించి రానున్న తరాలకు బొమ్మల తయారీ అందించాలని ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు మనదేశ వారసత్వం మూలాలైన ఇటువంటి కళలను దూరం చేసుకోకుండా వాటిని మరింత అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో విద్యార్థులకు నేర్పించడం జరిగిందని పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష చెప్పారు. విద్యార్థులు చేసిన వివిధ ఆకృతులను పరిశీలించి అభినందించారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా ...

విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈసదర్బంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా వచ్చి వివరించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిస్కరించారు మరికొన్ని సంబందిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## విశాఖలో అంతర్జాతీయ....

విశాఖ క్రైమ్-ప్రభాతవార్త

విశాఖ పరిసర ప్రాంతాల్లో వందలాదిమంది అమాయక యువకులు బెట్టింగ్ ఉచ్చులో చిక్కుకున్నిరు. దీంతో పోలీసులు దృష్టి సారించడంతో విశాఖలో భారీ క్రికెట్ దంగా బట్టబయలు అయ్యింది. సుమారు రూ.350 కోట్లు క్రికెట్ బెట్టింగ్ వెలుగులోనికి వచ్చింది. ఓ భాధితుని ఫిర్యాదుమేరకు పోలీసులు దర్యాప్తు చేసి చిక్కాప్రణాళికతో విశాఖ వేదికగా అంతర్జాతీయ స్థాయిలో బెట్టింగ్‌చేస్తున్న ముఠాలోని 12 మందిని విశాఖ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేసారు. దీనికి సంబంధించిన వివరాలనుశుక్రవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిపి-1 శ్రీనివాసరావు వెల్లడించారు. పట్టుబడబడిన మహాదేవ్‌ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా సభ్యులు విచారణలో కీలక విషయాలను వెల్లడించి నట్టు పోలీసులు తెలిపారు. ఎర్రా సత్తిబాబు అనే యువకుడు బెట్టింగులో రూ.8లక్షలు పోగొట్టుకున్నా డని, అతడి ఫిర్యాదు ఆదారంగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్టు పేర్కొన్నారు. సూరిబాబు , దినేష్ అలియాస్ మోను, వాసుదేవరావు ప్రదాన బుకీలుగా గుర్తించారు. ఈ ముగ్గురిసమా 11 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. 11 రకాల ఆన్‌లైన్ సైట్‌లు, యాప్‌ల ద్వారా బెట్టింగులకు పాల్పడుతున్నట్టు తెలిపారు. మొత్తం 63 బ్యాంక్ ఖాతాలను గుర్తించి సీజ్ చేసినట్టు చెప్పారు.36 ఖాతాల నుంచి వచ్చిన డేటా ప్రకారం రూ.367.62 కోట్ల లావాదేవీలు జరిగినట్టు తేలింది. ఒక్క మోను బ్యాంకు ఖాతా నుంచే రూ.145 కోట్ల లావాదేవీలు జరిగాయని డిసిపి వివరించారు. అనామక మొబైల్ అప్లికేషన్స్ ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్నారని చెప్పారు.ప్రధాన నిందితుడు సూరిబాబు తొలుత పలు యాప్‌లు, సైట్‌లలో బెట్టింగ్ ఆడటం మొదలుపెట్టాడు. కొంతకాలానికి ఈఎక్స్ సిహెచ్ 666 నుంచి ఆథరైజేషన్ తీసుకుని బెట్టింగ్ బుకీగా మారి అంతర్జాతీయ మ్యాచ్‌లు, ఐపిఎల్ టైంలో బెట్టింగులకు పాల్పడినట్టు చెప్పారు. ఒక్కొక్క మ్యాచ్‌కి రూ.4లక్షల వరకు బెట్టింగ్ చేసేవాడు.ఇలా ఏడాదికి రూ.5 నుంచి 6కోట్లు టర్నోవర్ జరిగేది. వసూలు చేసిన మొత్తాన్ని దినేష్ కుమార్‌కు పంపి..కమిషన్ తీసుకున్నట్టు తేలింది. ఈ విధంగా తనకు తెలిసిన వ్యక్తులను కూడా బుకీలు మార్చి కమిషన్‌కోసం బెట్టింగ్ నిర్వహించినట్టు వెల్లడయ్యింది.

## రూ.11 కోట్లతో గాజువాక కూర్మన్నపాలెం ..

7వ పేజీ తరువాయి..

వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు స్థానికులు సహకరించాని కోరారు. ఈ వంద అడుగుల రోడ్డు నిర్మాణంతోచుట్టు పక్కల ఉన్న ప్రాంత ప్రజలకు కూడా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎన్నాళ్ళ నుంచో వందఅడుగుల రోడ్డుకోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఈ ఆకాంక్ష ఇప్పటికి నెరవేరిందని దామాసుబ్బారావు తెలిపారు.ఈ రోడ్డు నిర్మాణానికి సహకరించిన మూడు జిల్లాల ఇన్‌చార్జి వై.వి.సుబ్బారెడ్డికి, మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీడ్‌బాల్స్ వేయడానికి ...

జగదాంబ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

సీడ్‌బాల్స్ వేసేందుకు అనుకూలమైన కొండప్రాంతాలను ఎంపికచేయాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ నేవల్ అధికారులను కోరారు. నగరంలోని పలు కొండలపై సీడ్‌బాల్స్‌ను హెలికాప్టర్ ద్వారా జారవిడిచేందుకు నేవల్ అధికారుల సమహకారం తీసుకుంటున్నట్టు తెలిపారు. అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని నగరపరిధిలో 7 కొండలపై వాటిని జారవిడిచేందుకు చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా ఒకటో జోన్‌మూడు నాలుగు వార్డుల పరిధిలోని భీమిలి పావురాల కొండ ప్రాంతంలో రెండుచోట్ల, కాపులుప్పాడ కొండ, 3,5 జోన్లలోని 9,12,14, 45 వార్డుల పరిధిలో సింహాచలం కొండ,8వ జోన్ 92,94,95 వార్డుల పరిధిలో మేఘాద్రి వద్ద ఉన్న పొర్లుపాలెం, కొండ,ఆరవ జోన్ 88, 64, వార్డుల పరిధిలోని వెదుర్ల నవరకొండ, యారాడ కొండలపై విత్తనాలు జారవిడిచేందుకు నేవల్ అధికారులతో చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, జోనల్‌కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ అనకాపల్లి జిల్లా ముఖ్యనాయకులతో వై ఏపీ నీడ్స్ జగన్‌పై సమావేశం



విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి ముఖ్య నాయకులతో జగన్ ఆంధ్రకు ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) అంశంపై శుక్రవారం వైఎస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ భారీ పరిశ్రమలు పెట్టుబడులు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ హాజరైన ఈ కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అధ్యక్షతను అనకాపల్లిలోని పెంటకోట కన్వెన్షన్ హాల్లో జరిగింది. కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు భీశెట్టి సత్యవతి అనకాపల్లి జిల్లా శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్‌గణేష్, గొల్లబాబురావు, అన్నంరెడ్డి ఆదీప్‌రాజు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి లాఫింగ్ క్లబ్ నూతన కార్యవర్గం



అనకాపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

అనకాపల్లి లాఫింగ్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వినకోట బుచ్చిరాజు ఆధ్వర్యంలో లాఫింగ్ క్లబ్ కు 2023-25 ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని బుచ్చిరాజు గౌరవ అధ్యక్షులు దాడి త్రినాథ్ స్వామి అధ్యక్షులు దాడి వెంకట అప్పారావు, ఉపాధ్యక్షులుబుద్ధ శ్రీనివాసరావు దాడి స్వామినాయుడు కార్యదర్శి బొడ్డేడ మరళీ సహాయకార్యదర్శి మళ్ల పూరిబాబు, బుద్ధ కిషోర్ కోశాధికారి రాపేటి నారాయణరావు, ఏకగ్రీవంగా ఎన్నుకోవడవం జరిగిందని బుచ్చిరాజు తెలిపారు. అనంతరం కార్యక్రమం కరపత్రం విడుదల చేశారు. నూతన అధ్యక్షులు దాడి వాసు మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీ అనగా ఆదివారం గవరపాలెం మళ్ళ జగన్నాథం కళ్యాణ మండపంలో లాఫింగ్ క్లబ్ పున :ప్రారంభం సందర్భంగా జబర్ధస్త్ కామెడీ షో లాఫ్టర్స్ ఫన్ క్లబ్ విశాఖ కోరుకొండ రంగారావు, పిప్రవీణ్‌కుమార్, ఎమ్ రమకుమారి కె జోషిత, కామెడీ స్కిట్స్ అండ్ జోక్స్ కార్యక్రమం జరుగునని వాసు తెలిపారు. ఈకార్ ్యక్రమానికి కళాభిమానులు హాస్య ప్రియలందరూ వివిధ రకాల క్లబ్ సభ్యులందరూ తప్పక విచ్చేసి జయప్రదం చేశారు. కార్యక్రమంలో కె ఎం నాయుడు బొడ్డేడ రాజేష్ కాండ్రేగుల సీతారాం, బాబ్జి, ధరాల పైడి శెట్టి బుద్ధ రాజేష్, పెంటకోట రమేష్ దాడి స్వామినాయుడు, ఉద్దగిరి శ్రీనివాసరావు, బుద్ధ శ్రీనివాసరావు, వెలగా దవాన్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు ఎడ్లబండిపై నిరసన

బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసులు బనాయించి జైలుకు తరలించినందుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్లతో పార్లమెంట్ కార్యాలయం ఊరేగింపుగా రింగ్ రోడ్డు ఎన్టీఆర్ విగ్రహం వరకు జగన్‌రెడ్డి నియంత పాలనకు హద్దేలేదా జగన్‌రెడ్డికి బుద్ధి లేదా చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని సిబిఎన్ తో నేను ప్లే కార్డులుపట్టుకొని నినాదాలు చేస్తూ తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి అని చంద్రబాబు జిందాబాద్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలతో కార్యకర్తలు నాయకులు హోరెత్తించారు. ఈసందర్బంగా మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు కు నిరసనగా ప్రజలు పైకి వచ్చి వైసీపీ ప్రభుత్వానికి నిరసనలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలు ప్రజలు చంద్రబాబు జైలు నుంచి బయటికి రావాలని అక్రమ అరెస్టులతో చంద్రబాబుని భయపెట్టలేరని వచ్చేది టీడీపీ ప్రబుత్వమేనని 17ఏ ఉపయోగించుకొని ఈరోజు చంద్రబాబు అక్రమ అరెస్టు చేసినప్పటికి రానున్న రోజులలో వైసీపీకి అదే గతి పడుతుందని చంద్రబాబు చట్టప్రకారం విడుదల అవుతారని జగన్‌రెడ్డి అవినీతి అక్రమాలు ప్రజలకు ఇప్పటికే వివరించారని దాన్ని చూసి తట్టుకోలేక అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ఈరోజు వైసీపీ ప్రభుత్వం పై నిరసన కార్యక్రమాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేసినం దుకు అభినందనులు తెలిపారు. డా. కె కె వి ఏ నారాయణరావు బొలిశెట్టి శ్రీనివాసరావు, నడిపెల్లి గణేష్ సూరే సతీష్ పెనుమత్స సాయిరాజ్ మల్ల గణేష్ బోడి వెంకట్రావు కుప్పిలి జగన్మోహన్ ధనాల విష్ణు చౌదరి , విల్లూరి రమణబాబు కాయల ప్రసన్న కూరాకుల భారతి కొట్ని ఉమ వేదుల సూర్యప్రభ బొమ్మల దేవి కొన శ్రీనివాసరావు, మామిడి చిన్నారావు, కడిమిశెట్టి సింగు తదితరులు పాల్గొన్నారు.

## గీతంతో బొటానిక్ హెల్త్‌కేర్ ఎంఓయు

### -ప్రకృతి సిద్ధ ఔషధ పరిశోధనలకు సహకారం



విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ప్రకృతి సిద్ధ ఔషధ పరిశోధనలలో పరస్పర సహకారంతో అధ్యయనాలను నిర్వమించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో కర్ణాటక కేంద్రం గా గల బొటానిక్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ శుక్రవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చు కుంది గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కన్సెల్టెన్సీ కొలాబరేషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు సమక్షంలో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్‌తరన్‌దాస్ మరియు బొటానిక్ హెల్త్ కేర్ ప్రేవేటట్ లిమిటెడ్ గ్లోబల్ బిజినెస్ డవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ఎస్ శివప్రసాద్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈసందర్బంగా కన్సల్టెన్సీ మరియు కొలాబరేషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు మాట్లాడుతూ పరిశ్రమలతో మెరుగైన సంబందాలకు గీతం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు పరిశోధనల ద్వారా రానున్న సంవత్సరాలలో గీతం ప్రపంచ ఖ్యాతిని పొందాలన్న లక్ష్యంతో ప్రణాళికాయుతంగా కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. దీనికి గాను భారీవ్యయంతో విశాఖ, హైదరాబాద్ బెంగళూరులలో మూర్తి పేరిట అధునాతన ప్రయోగశాలలను నెలకొల్పుతున్నటుల వెల్లడించారు. బొటానిక్ హెల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ గ్లోబల్ బిజినెస్ డవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ ఎస్ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన ఔషధ ఉత్పత్తులలో తమకు 20సంవత్సరాల అనుభవం ఉందని ప్రపంచంలోని అమెరికా న్యూజిలాండ్ అస్ట్రేలియా కెనడా, దక్షణ కొరియా యూరప్ తదితర దేశాలలో తమకు శాఖలు ఉన్నాయని తెలిపారు. గీతంతో సంయుక్త పరిశోధనలను నిర్వహించ డానికి తాము ఆసక్తితో ఉన్నామని పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్‌దరన్ దాస్ మాట్లాడుతూ ఫార్మశీ పరిశోధనలలో తమ ఫ్యాకల్టీ సభ్యులు వివిధ ప్రాజెక్టులను నిర్వహిస్తు న్నారని బొటానికల్ హెల్త్‌కేర్ సంస్థ ద్వారా సంయుక్త అధ్యాయనాలు జరుపుతామన్నారు. ఈకార్యక్రమంలో గీతం కన్సల్టెన్సి కొలాబరేషన్స్ డిప్యూట ఈడైరెక్టర్ సోంభట్ శాస్త్రి గీతంస్కూల్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ రాజా డాక్టర్ సునీతా పాల్గొన్నారు.

## మూలకణ పరిశోధనలపై గీతం జాతీయ సదస్సు



విశాఖపట్నం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

మూలకణ పరిశోధనలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో శు క్రవారం జాతీయ సదస్సు నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె నాగేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై సదస్సును ప్రారం భించారు బయోటెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులపై విద్యార్థులు పరిధశోధకులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్ బయోటెక్నాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ షేక్ ఖాశీంబీబీ సదస్సు కో కన్వీనర్ ఆర్ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయోలజీ శాస్త్రవేత్త డాక్టర్ బి కిరణ్‌కుమార్ గౌరవ అతిధిగా హాజరై కంటిలో కార్నియా చికిత్సలో మూలకణాల ప్రాధాన్యతను తెలిపారు. గీతం బయోకెమిస్ట్రీ విభాగం అధిపతి ప్రొఫెసర్ మళ్ళ రామారావు రొమ్ముకేన్సర్ మూల కణాలపై ప్రసంగించారు. అమెరికాలోని టెక్సాస్‌లో గల ఎ అండ్ ఎమ్ విశ్వవిద్యాలయం రీసెర్చి డైరెక్టర్ ప్రొఫెసర్ ప్రేమకుమార్ బి సగంటి అతరిక్షంలోకి వెళ్ళే వ్యోమ గాములలో శారీరక మార్పులు రేడియేషన్ ప్రభావం పై తమ పరిశోధనలను వివరించారు. కార్యక్రమంలో భాగంగా పదవీవిరమణ పొందిన బయెటెక్నాలజీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కె పద్మావతి దొరోతిని ఘనంగా సన్మానించారు.

## చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసన



ములగాడ,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త

స్కిల్ డవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్య మంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ విశాఖ పశ్చిమనియోజవర్గం పారిశ్రామిక ప్రాంత జీవీయంసీ 40వ వార్డు తెదేపా శ్రేణులు వినూత్నం గా మోకాలపై కూర్చోని నిరసన గళం విప్పారు. శుక్రవారం సింధియా, ఏకేసి కాలనీ ప్రధాన రహదారి వద్ద, వార్డు తెదేపా అధ్యక్షుడు ఆర్ఆర్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశాఖ పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు పాల్గొని మాట్లాడుతూ అరెస్టులతో తెదేపా కేడర్‌ను ముఖ్యమంత్రి జగన్ భయపెట్టలేరని అన్నారు. కడిగిన ముత్యంలా నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయట పడతారని అన్నారు. ప్రజలు తెదేపా వెంటే ఉన్నారని, రానున్న ఎన్నికలలో ఓటుతో ప్రజలు బుద్ధిచెబుతారని హెచ్చరించారు. తేదేపా నాయకులు, కార్తకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 58వ వార్డులో అన్న సమారాధన

ములగాడ,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాలలో భాగంగా రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గం జీవీయంసీ 58వ వార్డులో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విశాఖ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ చుక్కవరలక్ష్మి రెడ్డి తన చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన, సేవా భావం కల్గిఉండాలని అన్నారు. శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ప్రతినిధులు ప్రతీ ఏడాది వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి, అన్నసమారాధన కార్యక్రమాన్ని చేపట్టడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. కార్యక్రమంలో భక్తులు,మహిళలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయకుని మండపంలో కుంకుమ పూజలు



పీఎం పాలెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం గ్రామంలో గ్రామ పెద్దలు గ్రామస్తుల ఆధ్వర్యంలో చంద్రంపాలెం రచ్చబండ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో శుక్రవారం సందర్భంగా సగురుపల్లి తమ్మయ్య మనవళ్లు ధన సహాయంతో ప్రత్యేక కుంకుమ పూజలు ఏర్పాటు చేయగా అర్చకులు పట్నాల హరిప్రసాద్ శర్మ మహిళలచే కుంకుమ మార్చనలు నిర్వహించారు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు, మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జై హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ఎటిపాక, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో వరసిద్ధి వినాయక ఉత్సవాలలో భాగంగా చివరి రోజు జై హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భక్తులు గ్రామ ప్రజలు వర సిద్ధి వినాయకుని దర్శించుకొని తమ కోర్కెలు తీర్చాలి అని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తిరువీధుల ప్రవీణ్, నవీన్, గణేష్, నాగరాజు, నాగ వంశీ,పెట్లేం శ్రీను, అజిత్, దానూరి అచ్యుత్,బరపటి రాము, పిడియల నాని గణేష్, వెంకన్న, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పేద వాడికి ఆరోగ్య భరోసా

### ప్రతి ఇంటిని జల్లెడ పట్టి వైద్య పరీక్షలు



రంపచోడవరం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ప్రతీ పేదవాడికి ఆరోగ్య భరోసా కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సృష్టం చేశారు. గ్రామ స్థాయి నుండి జిల్లా కలెక్టర్ వరకు అందరూ భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. జగనన్న సురక్షా అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్న సురక్షా కార్యక్రమాన్ని తాడేపల్లిలోని సి.ఎం.క్యాంపు కార్యాలయం నుండి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. 45 రోజుల ఆరోగ్య సురక్షా కార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామాన్ని ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సేవలు అందించాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి పూర్తిగా నయం అయ్యేవారికి తోడుంటామని సి.ఎం. సృష్టం చేశారు. రోగులకు సంతృప్తికర మైన వైద్యం అందించాలని చెప్పారు. రంపచోడవరం నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 297 స్పెషలిస్టు మెడికల్ క్యాంపులకు ప్రణాళిక వేశామన్నారు. 165 మంది ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొంటారని అన్నారు. ప్రతి మండలంలోను రెండు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతీ రోజు 10 నుండి 12 వైద్య శిబిరాలు నిర్వహించడానికి చర్యలు చేపట్టామని అన్నారు. నవంబరు వరకు వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. గర్భవతులు, పోషకాహారం లోపంతో బాధపడే పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి వైద్య సేవలు అందిస్తామన్నారు. పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షాపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అంటువ్యాదులు, సంక్రమించని వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సేవలను అందిస్తామన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ హేమలతా దేవి, డిసిహెచ్ఎస్ డా.కృష్ణారావు, జిల్లా క్షయ నివారణాధికారి డా.టి. విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రంపచోడవరం ఐటిడిఎ అండ్ హెచ్ఓ జి.ప్రకాశం. తాసిల్దార్ జయ కుమార్, ఎంపిడిఓ హరికృష్ణ, సిడిపిఓలు ప్రసన్న లక్ష్మి, సిహెచ్ లక్ష్మి, సంధ్యారాణి, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ దొర, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 30న పీఎంతో అంగన్వాడి కార్యకర్తలతో ముఖాముఖి ప్రోగ్రాం



రంపచోడవరం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ఈనెల 30వ తారీఖున భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంగన్వాడి కార్యకర్తలతో ముఖాముఖి ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలు నుండి కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ ద్వారా సంకల్ప సప్తాహ ప్రోగ్రాం ప్రారంభోత్సవ సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంగన్వాడి కార్యకర్తలతో ముఖాముఖి మారేడుమిల్లి వై రామవరం గంగవరం మండలాలకు సంబంధించిన అంగన్వాడి కార్యకర్తలతో అంగన్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలకు గర్భిణులకు బాలింతలకు ప్రతిరోజు పోషకాలతో కూడిన ఏ ఏ ఆహార పదార్థాలు సరఫరా చేయుచున్నారు అనే అంశంపై ఢిల్లీ నుండి ఉన్నతాధికారులతో ట్రైలర్ నిర్వహించడం జరిగిందని ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సుగ్గలక్ష్మి, సిడిపిఓలు ప్రసన్న లక్ష్మి, సంధ్యారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేస్తూ కార్మికుల వేతనాలు పెంచాలి...

### సిఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఏవి.నాగేశ్వరరావు

రంపచోడవరం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



రంపచోడవరం మండలం రంపచోడవరం సిఐటీయూ జిల్లా కమిటీ సమావేశం మట్ల, వాణిశ్రీ అధ్యక్షతన జరిగింది. సిఐటీయూ జిల్లా కమిటీ సమావేశంలో సిఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఏవి.నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి ఈ రోజు మాట మడమ రెండు తిప్పేసారని అన్నారు. రాష్ట్రం లక్ష ఏభై వేలకు పైగా కాంట్రాక్టు ఉద్యోగస్తులు ఉంటే అందులో కొంత మందిని పర్మినెంట్ చేస్తామని చెప్పడం సరైనది కాదని ఇచ్చినటువంటి హామీని పూర్తిగా అమలు చేసి మాటను నిలపెట్టుకోవాలని అన్నారు. కార్మికులందరికి కనీసవేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యాలు అన్ని కల్పించాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎక్కడికక్కడ నిర్బంధాలు చేసి కార్మికుల హక్కులను అనగా దొక్కే ప్రయత్నం ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా కార్యదర్శి పి.వెంకట్, జిల్లా నాయకులు పి.సత్యనారాయణ, బి.నిర్మల, కె.రాణి, కె.చెల్లాయమ్మ, కె.వీరబాబు, కె.శాంతిరాజు, ఎల్లక్క, కె.రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి కొత్తపేటలో భారీ అన్న సమారాధన ..తరలి వచ్చిన భక్తులు

నక్కపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్నంలోని కొత్తపేటలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ భారీ అన్న సమారాధన కార్యక్రమానికి హాజరై ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సుమారు 6000 మంది వరకు ఈ అన్న సమారాధనలో భాగస్వాములు అయ్యారు. ఈ కార్యక్రమంలో మండల చెందిన పలు రాజకీయ నాయకులు హాజరయ్యారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 17వ రోజున రిలే నిరాహార దీక్ష

యలమంచిలి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గంలో ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్ష 17వ రోజు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ పప్పల చలపతి రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పప్పల చలపతిరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పెట్టిన అక్రమ కేసులకు వ్యతిరేకంగా ప్రతీ కార్యకర్త ప్రతి గ్రామాలలో ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వివరించాలని చెప్పారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎప్పుడు కూడా ఇలాంటి కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదని ఈ ప్రభుత్వం కావాలనే ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చెప్పిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు వాళ్ళ కుటుంబంపై ఈ ప్రభుత్వం కావాలనే బురద జల్లుతుందని, చంద్రబాబు నాయుడు మచ్చలేని వ్యక్తిని అలాంటి వ్యక్తిపై ఈ ప్రభుత్వం కావాలనే అక్రమ కేసులు బనాయిస్తుందని తెలిపారు. ఈ అక్రమ కేసులపై జాతీయ పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో బాబుతో నేను అనే కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని, ఈ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను వారికి వివరించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయబాబు, జిల్లా కార్య మండల అధ్యక్షులు జనపరెడ్డి నరసింగరావు, ఇత్తం శెట్టి రాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రటరీ ఆడారి రమణబాబు, తెలుగు రైతు అధ్యక్షులు కొటారి సాంబ, దొడ్డి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కసిరెడ్డి ప్రసాద్, రాష్ట్ర అంగన్వాడి సంఘం ఉపాధ్యక్షురాలు రాజన నారాయణమ్మ, జనసేన నాయకులు, ఆది మూర్తి, శ్రీనివాసరావు, బూత్ ఇన్చార్జులు, గ్రామ శాఖ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చలర్లకు అక్టోబర్ 3న ఇంటర్వ్యూలు

నక్కపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జూలాజి గెస్ట్ లెక్చరర్ పోస్ట్కి అక్టోబర్ 3న కళాశాలలో ఇంటర్వ్యూ జరగనున్నాయని అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 3న హాజరుకావలెనని డా.ఎం.శివయ్య శుక్రవారం తెలిపారు. నక్కపల్లి కళాశాల నందు ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

## వేంపాడులో బాబుతో నేను...



నక్కపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడులో బాబుతో నేను కార్యక్రమాన్ని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష పూర్తి నిర్ణయాలను వివరిస్తూ బాబుతో మనందరం అని చెబుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కుంచె మధుబాబు మాట్లాడుతూ ఏ రోజుకైనా న్యాయం గెలుస్తదని నిర్దోషిగా చంద్రబాబు బయటికి వస్తారని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని దానికి నిదర్శనం ప్రపంచవ్యాప్తంగా తన అరెస్టును మేధావులందరూ ఖండిస్తున్నారని అన్నారు. అటువంటి నాయకుడి పైన కక్ష పూరితముగా వ్యవహరిస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, మండల నాయకులు పల్లా రాంబాబు, దారబాల బుజ్జి, పల్లా నాగరాజు, దావీదు, పాపారావు తదితరులు ఉన్నారు.

## వెదుళ్ళపాలెంలో బాబుతో నేను...



నక్కపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని వెదుళ్ళపాలెంలో బాబుతో నేను కార్యక్రమాన్ని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్ష పూర్తి నిర్ణయాలను వివరిస్తూ బాబుతో మనందరం అని చెబుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఏ రోజుకైనా న్యాయం గెలుస్తదని నిర్దోషిగా చంద్రబాబు బయటికి వస్తారని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని దానికి నిదర్శనం ప్రపంచవ్యాప్తంగా తన అరెస్టును మేధావులందరూ ఖండిస్తున్నారని అన్నారు. అటువంటి నాయకుడి పైన కక్ష పూరితముగా వ్యవహరిస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మండల మహిళా అధ్యక్షురాలు శాంతి, నక్కపల్లి పట్టణ దేశం నాయకులు పెద్దిరెడ్డి రమేష్ ఆకేటి సత్యనారాయణ, కొప్పిశెట్టి జగదీష్, వెదుళ్ల పద్మ, కరణం కాసులమ్మ, రోకళ్ల కాసామ్మ, సాంబయ్యతోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి పొంగుతున్న వాగులు



పెదబయలు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

పెదబయలు మండలం నలుమూలల భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. అలానే వాహనదారులు చాలా ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై నిలిచిన వర్షపు నీటితో పాదాచారులు అష్టకష్టాలు పడ్డారు. పంట పొలాలు సైతం నీటమునిగాయి. పొలాల గట్లు వర్షపు నీటికి కొట్టుకు పోయాయి. రోడ్డులు జలమయం అయిపోయాయి.

## శ్రీ పైడితల్లి అమ్మవారి సినిమాను ఉత్సవాల ప్రచారం కోసం ప్రత్యేక రథం

గాజువాక, సెప్టెంబర్29, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర కొంగు బంగారం, కోరినకోర్కెలు తీర్చే కల్పవల్లి, విజయనగరం శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి సినిమాను ఉత్సవాల ప్రచారం కోసం ప్రత్యేక ప్రచార రథాన్ని ఏర్పాటు చేశారు. ఈ రథం విజయనగరం నుంచి విశాఖ పట్నం వరకు పలు ప్రాంతాల మీదుగా ప్రయాణిస్తుంది. సినిమాను ఉత్సవాల ప్రత్యేకతలను చాటుతుంది. అక్టోబర్ 10వ తేదీన తోలేళ్ల ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. అలాగే 31న సినిమానోత్సవాన్ని, నవంబర్ 7న తెప్పోత్సవాన్ని, 14వ తేదీన ఉయ్యాల కంబాల ఉత్సవాన్ని, 15వ తేదీన చండీ దీక్ష విరమణ పూర్ణాహుతి తదితర కార్యక్రమంలో చేపట్టనున్నట్టు పైడిమాంబ దీక్ష పీఠం వ్యవస్థాపకులు ఆర్.సూర్య మహాపాత్రో తెలిపారు. సెప్టెంబర్ 15వ తేదీ నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు సినిమాను సంబరాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఆలయానికి రాలేని భక్తులు తమ గోత్రనామములతో ఈ సేవలను అందుకోవచ్చని దీనికోసం ఆలయ వెబ్ సైట్ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## నేడు గాజువాక ఆసుపత్రిలో జగనన్న సురక్ష శిబిరం

గాజువాక సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం (30న) జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్టు జీవీఎంసీ ఏడీసీ వర్మ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. శిబిరానికి హాజరైన వారికి ఆరోగ్య పరీక్షలు జరిపి, ఉచితంగా మందులు అందజేస్తారని చెప్పారు. పరిసర ప్రాంత ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అరకులోయలో ఉరుములు మెరుపులతో భారీ వర్షం

అరకులోయ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



అరకులోయ మండల కేంద్రంలో శుక్రవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉదయం వరకు ఎండ కాసినప్పటికీ, మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పు లు చోటుచేసుకుని కుండపోత వర్షం పడింది. దీనికి తోడు ఉరుములు, మెరుపులతో వర్షం భారీగా కురవడం తో రోడ్డుపై వర్షపు నీరు ప్రవహించింది. సుమారు గంటకు పైగా భారీ వర్షం కురవడంతో కాలువల్లో ఉన్న చెత్తాచెదారాలు రోడ్డుపైకి వచ్చాయి. నేల బావులు, పంట పొలాలు భారీ వర్షం కారణంగా నీటితో నిండిపోయాయి. కాగా మండలంలోని మారు మూల ప్రాంతాల నుండి వారపు సంతకు వచ్చిన గిరిజనులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

### చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ మేము సైతం మీతో....

## చీడిగుమ్మలలో నిరసన కార్యక్రమం



గొలుగొండ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు నిరసిస్తూ చీడిగుమ్మల టిడిపి నాయకులు మేము సైతం చంద్రబాబుతో అంటూ నిరసన తెలియజేశారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కామరెడ్డి గోవింద, పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు భీమిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన కాలం వినిపిస్తూ మేము సైతం బాబుతో అంటూ నినాదాలు చేశారు. తమ నాయకుడిని తక్షణం విడుదల చేయాలంటూ నిరసన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా గుణపాఠం చెప్పాలన్నారు. సైకోను రాష్ట్రం నుండి వెళ్లగొట్టేందుకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలపాలని పిలుపునిచ్చారు. హత్యా రాజకీయాలను రాష్ట్రానికి అంటగట్టుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసే విధంగా ప్రజలు టిడిపికి మద్దతు పలకాలని కోరారు. నేడు చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసిస్తూ రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో నిరసన కార్యక్రమాలకు కొనసాగుతున్నాయని అన్నారు. ఇంతటి దుర్మార్గమైన పాలన మును పెన్నడు ప్రజలు సవి చూడలేదని సైకో జగన్ పోయి సన్మార్గమైన మార్గం రావాలని ఒక్క టీడీపీతోనే సాధ్యమని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారు. టిడిపి గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏటికొప్పాక గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే

యలమంచిలి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త




యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో కేంద్రమంత్రి రైల్వే, జౌళీ శాఖ సహాయ మంత్రి దర్శన్ జార్దోష్, యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా హస్తకళాకారులు లక్క బొమ్మలు తయారు చేయు విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్కి బాత్ కార్యక్రమంలో ఏటికొప్పాక లక్క బొమ్మల గురించి ప్రస్తావించిన నేపథ్యంలో మంత్రిగా ఈ గ్రామంలో పర్యటించి ఏటికొప్పాక లక్క బొమ్మల తయారు చేయు కార్మికులతో సమావేశమయ్యారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. హస్త కళాకారులకు కేంద్ర ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుందని హస్త కళాకారులు వృద్ధాప్యంలో ఉన్న వారికి జీవనోపాధిక అవసరమయ్యే ప్రతినెల పారితోషకం కూడా ఇస్తున్నట్లు తెలిపారు లేపాక్షి వారి సౌజన్యంతో హస్తకళాకారులను ప్రోత్సహించే విధంగా కిట్లను కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. వారి ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తున్నట్లు తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం హస్త కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా వారికి మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ హస్త కళాకారులకు ప్రధానంగా లక్కబొమ్మలు తయారు చేసే వారికి అంకుడు కర్ర చాలా అవసరమని దీనిని ప్రభుత్వమే అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్ డిప్యూటీ కలెక్టర్ జాహ్నవి ప్రభుత్వ అధికారులు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర ప్రకటించేందుకు చర్యలు చేపట్టాలి



చోడవరం, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త

గోవాడ షుగర్ ఫ్యాక్టరీ సర్వ జన మహాజన సభలో ఫ్యాక్టరీ మనుగడ కోసం, రైతులకు గిట్టుబాటు ధర ప్రకటించేందుకు చర్యలు చేపట్టాలని రైతులంతా ఐక్యంగా డిమాండ్ చేయాలని రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో సభ్య రైతులకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు, జిల్లా కమిటీ సభ్యులు బి.జగదీశ్వరరావు పాల్గొన్నారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ జనరల్ బాడీ మీటింగ్కి చెరుకు రైతులకు రూ.9 కోట్లు, కార్మికులకు, రూ.2.5 కోట్లు బకాయిలు, ఫ్యాక్టరీ ఓవర్ హాలింగ్ పనులకు, రానున్న క్రషింగ్ సీజన్ తక్షణ అవసరాలకు మొత్తంగా కలిపి రూ.25కోట్లను, మూడు నెలల క్రితం ఫ్యాక్టరీ సమీక్షా సమావేశంలో మంత్రి అమర్నాథ్ హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని రైతులకు టన్ను చెరకు కు రూ.4వేలు మద్దతు ధరగా ప్రకటించాలని ఫ్యాక్టరీ పరిధిలో చెరుకు సాగు 32 వేల ఎకరాల నుండి 10వేల ఎకరాలకు ఘోరంగా పడిపోయింది. మరలా సాగు విస్తీర్ణం పెంచేందుకు, రైతులను ఆదుకునేందుకు రైతులకు టన్నుకు ప్రోత్సాహకంగా రూ.500, తెగుళ్ళతో, ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోతున్న రైతులకు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించాలని 24 వేల మంది సభ్య రైతులు, కార్మికులు, ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మంది ప్రజల జీవనోపాధి ఆధారపడిన దృష్ట్యా ఫ్యాక్టరీ మనుగడ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్ల గ్రాంట్ను విడుదల చేయాలని ఫ్యాక్టరీలో ఏర్పాటు కావలసిన, మూడు దశాబ్దాలుగా మాటలకే పరిమితమై పెండింగ్లో ఉన్న మొలాసిస్ ఆధారిత ఇథనాల్ ప్లాంట్ను, ఫ్యాక్టరీకి అనుబంధంగా వెంటనే ఏర్పాటు చేయాలని ఫ్యాక్టరీకి చెరకు తోలిన రైతులకు చట్ట ప్రకారం 15 రోజుల్లోగా పేమెంట్లు చెల్లించాలని ఫ్యాక్టరీ రైతులకు సబ్సిడీపై అందిస్తున్న ఎరువులను పురుగుమందులను, ఇతర సామాగ్రిని సకాలంలో, సరిపడా సరఫరా చేయాలని ఫ్యాక్టరీని పూర్తిస్థాయి క్రషింగ్ సామర్థ్యంతో, సమర్ధవంతంగా నడిపేందుకు అవసరమైన ఆధునికీకరణ చర్యలు చేపట్టాలని ఫ్యాక్టరీలో పంచదార, మొలాసిస్ అమ్మకాల్లో జరిగిన అక్రమాలపై అధికారుల బృందం పూర్తి చేసి ఇచ్చిన నివేదికను బహిర్గతం చేయాలి. దోషులపై కఠిన చర్యలు చేపట్టి, నష్టాన్ని రికవరీ చేయాలని కోరారు.

## కుటుంబ కక్షలతో పంట నాశనం

గొలుగొండ, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త



గొలుగొండ మండలం రావణాపల్లి పంచాయితీ అనిమిరెడ్డి పైడియ్యకు చెందిన 2 ఎకరాల వరి పంటను కుటుంబ కక్షలతో అదే గ్రామానికి చెందిన అనిమిరెడ్డి వరహాలు కుటుంబ సభ్యులు అర్ధరాత్రి సమయంలో ఏపుకు వచ్చిన పంట పొలాన్ని గడ్డి మందుతో నాశనం చేశారు. ఆరుగాలం కష్టపడి రెక్కలు ముక్కలు చేసుకుని చేతికి అందివచ్చిన పంటను నాశనం చేశారని పైడియ్య కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఇంతకాలం కష్టపడితే నే సంవత్సరం పొడుగునా కడుపు నిండుతుందని తల్లి పిల్లలు ఏం తిని బ్రతకాలని బోరున విలపించారు. సుమారు 60 నుండి 70 బస్తాలు పండేవి అని లక్షా యాభై వేల రూపాయలు నష్టం వాటిల్లుతుందని ఆవేదన చెందారు. సంబంధిత అధికారులు, పోలీసు వార దీనిపై పూర్తి పరిశీలన చేసి దురాగతాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గొలుగొండ పోలీసులకు తెలియజేశామని కేసు నమోదు చేసి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరమన్నారు. ఆరుగాలం కష్టపడి చేతికి అంది వచ్చిన పంటను నాశనం చేసిన వారు హత్య చేయడానికి వెనుకాడరని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.

## వైఎస్సార్ వాహన మిత్ర పథకంలో విశాఖపట్నం జిల్లాకు ప్రథమ స్థానం



మాధవధార, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

వైఎస్ఆర్ వాహన మిత్ర పథకానికి సంబంధించి ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోనే విశాఖపట్నం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పథకానికి సంబంధించి గతేడాది అర్హులైన లబ్దిదారులతో కలిపి ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 2,75,931 మందికి, విశాఖ జిల్లాలో 21,134 మందికి 21.13 కోట్లు ఆర్థిక సహాయం అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా తరుపున, ఏ.పి నగరాలు వెల్ఫేర్, అభివృద్ధి కార్పోరేషన్ చైర్మెన్ పిల్లా సుజాతా సత్యనారాయణ, ఏ.పి యాతవెల్ఫేర్, అభివృద్ధి కార్పోరేషన్ చైర్మెన్ పిల్లి సుజాతా నూకరాజు, విశాఖపట్నం, కాకినాడ పెట్రోలియం కెమికల్ అండ్ పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రేజీయన్ చైర్మెన్, చొక్కాకుల లక్ష్మి వెంకటరావు, జిల్లా కలెక్టర్ డా.ఏ మల్లిఖార్జునా, ఆర్.జే.టి.సి డా.వడ్డే సుందర్, డి.టి.సి జి.సి.రాజారత్నం, ఆర్.టి.ఓలు, మోటారు వాహన తనిఖీ అధికార్లు, ఇతర అధికార్లు పాల్గొన్నారు.

### సీతంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ భవిష్యత్ పోకడలపై

## అమెరికా ప్రొఫెసర్ అతిథి ఉపన్యాసం

మాధవధార, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో భవిష్యత్ పోకడలపై ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ అతిథి ఉపన్యాసానికి అమెరికాకు చెందిన బేసిక్ ఇంటర్నెట్ ఫౌండేషన్, కో ఫౌండర్, సిఒఒ, సాన్ ఫ్రాన్సిస్కో,డాక్టర్ సుధీర్ దీక్షిత్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో సాంకేతికత మన జీవితంలో చాలా ముఖ్యమైన అంశంగా మారిందని, ఇప్పుడు ఉన్న ఈ కాలంలో విద్య నుండి వైద్యం వరకు వ్యాపారం నుండి వ్యవసాయం వరకు పరిశీలనల నుండి పరిశోధనల వరకు భవిష్యత్ పోకడలు జరుగుతూనే ఉన్నాయి. అందులో ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ పరంగా కూడా ఎన్నో సాంకేతిక విషయాలు ఉన్నాయి. సాంకేతిక విద్యలో అమ్మాయిలు, అబ్బాయిలు సమానంగా రాణిస్తున్నారని ఇంతకు ముందులా కాకుండా ఇపుడు అమ్మాయిలు, అబ్బాయిలు మధ్య భేదం బాగా తగ్గిపోయిందని తద్వారా మన దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఇప్పుడున్న సాంకేతికను అర్ధం చేసుకొని పరిశోధన దిశగా ముందుకు సాగాలని, ఆ దిశగా కొత్త ఆవిష్కరణలు ముందు ముందు మరెన్నో రావాలని కోరారు. ఇప్పుడున్న పరిస్థితులలో సాంకేతిక విద్య కేవలం ఉపాధి అనే కాదు ఆవిష్కరణలు, పరిశోధనపై అవగాహన పెంపొదించుకోవాలని తెలియజేశారు. సాంకేతిక విద్యతో పాటు ఆసక్తికర రంగాలలో రియల్ టైమ్ ప్రాజెక్ట్స్ చేయడంతో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, సబ్జెక్టుపై అవగాహన పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్న సాంకేతికతలో పోటి ప్రపంచంలో ఇన్నోవేటివ్ టెక్నాలజీ అనేది ముఖ్యమని తద్వారా ఉన్నత స్థానాన్ని చేరుకోవచ్చని, అది విద్యార్థి జీవితం నుంచే సాధించవచ్చు అని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచంలో కమ్యూనికేషన్ అనేది జీవితంలో ఒక మంచి వేదిక అని అందుకు ఎలక్ట్రానిక్స్ అనేది బేసిక్ అని చెప్తూ ఎలక్ట్రానిక్స్ ప్రాముఖ్యతను వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు, డా.టి.ఎస్.ఎన్.మూర్తి, డా.చక్రవర్తి, ఈ.సి.ఈ విభాగాధిపతి డా.టి.డి.వి.ఎ.నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైవేలో కీప్ లెఫ్ట్ సూచికలు ఏర్పాటు

మాధవధార, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త




కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నేషనల్ హైవే 16, బిఆర్టిఎస్ రోడ్లపై విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ డా.ఎ.రవిశంకర్ ఆదేశాలు ప్రకారం వాహన దారులను చైతన్య పరిచేందుకు, రోడ్డు ప్రమాదాల నివారణకు గాను రోడ్డుపై కీప్ లెఫ్ట్ లెటర్స్, యారో మార్క్స్ పెయింటింగ్స్ను తాడిచెట్లపాలెంలో గల నేషనల్ హైవే జంక్షన్లో ట్రాఫిక్ ఏడీసీపీ జి.శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఏసీపీ జి.రాజీవ్ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ విభాగంలో యున్న పెయింటర్తో పెయింటింగ్లు వేయించడం జరిగింది. చిన్నవాహనాలు ఎడం వైపు ప్రయాణించే విధంగా భారీ వాహనాలు కుడివైపు ప్రయాణించే విధంగా సూచించుటకు గాను పెయింటింగ్లు వేయించడం అయినది. నేషనల్ హైవేలోను అందరూ లేన్ డిసిప్లేన్ పాటించి ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని జోన్ 2ట్రాఫిక్ ఏసీపీ జి.రాజీవ్ కుమార్ సూచించారు. కియాకారుల షోరూం సీఈవో శ్రీనివాసరావు, మేనేజర్ నరేష్లు సౌజన్యంతో పెయింటింగ్స్ సమకూర్చారని ఇలాంటి పెయింటింగ్ అన్నిజంక్షన్స్లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. కంచరపాలెం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మళ్ల అప్పారావు, ట్రాఫిక్ ఎస్ఐ పాపారావులు పాల్గొన్నారు.

## రక్తహీనత సమస్యకు మునగాకులు శ్రేష్టం



హుకుంపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

గర్భవతులు బాలింతలు, కిశోర బాలికలు ఎదుర్కొంటున్న రక్తహీనత సమస్యలు అధికమించాలంటే మునగాకు పొడి లేదా మునగాకులు ఎంతో ఉపయోగపడుతుందని స్థానిక వైద్యాధికారి శివమణి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బాలచంద్రామణి అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో శుక్రవారం అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ద్వారా ఆధ్వర్యంలో ఐసిడిఎస్, హెల్త్ డిపార్ట్మెంట్ వారి సంయుక్తంగా నిర్వహించిన పోషన మహోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.వారు మాట్లాడుతూ రక్తహీనత సమస్య ఎక్కువ శాతం గర్భిణులలో ప్రధాన సమస్యగా మారిందని వాటిని అధిగమించడం కోసం మునగాకులు గాని లేదా మునగపొడి వాడాలన్నారు. శరీరానికి కావలసిన పోషకాలు విటమిన్లు అన్నీ కూడా ఈ మునగాకు నుంచి, మునగా పొడి నుండి లభిస్తుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా వీటి యొక్క ఉపయోగాలు తెలుసుకొని ఉపయోగించుకోవాలని కోరారు. అదే కాక ప్రతి అంగనవాడి సెంటర్లలో 5 మునగా మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని వాటిని అంగన్వాడి సెంటర్ పరిసర ప్రాంతాల్లో నాటాలన్నారు. ఈ మునగాకు పొడి, మొక్కల పెంపకం కోసం గ్రామాలలో అవగాహన ఎంతో అవసరమని రాబోయే రోజులలో రక్తహీనతను అధిగమించడం కోసం ఈ మొక్కలు ఎంతగానో ఉపయోగపడుతుందని వీటిని తప్పకుండా తమ ఇంటిపరిసరాలలో తప్పక పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానసి ప్రోగ్రాం మండల కో-ఆర్డినేటర్ సురేష్, రాష్ట్ర కో-ఆర్డినేటర్లు ధనలక్ష్మి, వినోద్ కుమార్, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## నిలుపుదల చేస్తామని అల్టిమేట్ జారీ చేస్తున్న కాంట్రాక్టర్



### భయాందోళనలో గిరిజన ప్రజలు

పాచిపెంట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తవుతున్న గిరిజన ప్రజలకు స్వేచ్ఛ మాత్రం లేకుండా పోయింది. ప్రశ్నిస్తే బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఇది ఎక్కడి న్యాయం. వారికి అండగా నిలవాల్సిన అధికారులే మౌనం పాటిస్తున్నారు. మరి వారి గోడు పట్టించుకునేది ఎవరు? ఇది పాచిపెంట మండలంలో ఓ గిరిజన తండా ప్రజల ఆవేదన..! వివరాల్లోకి వెళితే గిరిశిఖర గ్రామాలకు రహదారులు లేక గిరిజనుల తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర ప్రత్యేక చొరవతో గిరిజన గ్రామాలకు రహదారుల మంజూరయ్యాయి. నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా మండలంలోని కుంతం నుంచి తుమ్మిగుడ్డి వరకు రహదారి నిర్మాణం జరుగుతుంది. అయితే ఈ రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ఓ గిరిజన వ్యక్తి వీడియో తీస్తూ తన ఆవేదన వ్యక్త పరుస్తూ సోషల్ మీడియాలో పెట్టడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన విలేకర్లు తమ బృందంతో కలిసి నిర్మాణ పనులు పరిశీలించి, వీటికి సంబంధించిన వార్తలు ప్రచురించడం జరిగింది. అయితే ఎక్కడైనా సర్వసాధారణంగా నిర్మాణ పనుల్లో నాణ్యత ప్ర మాణాలు పాటించడం లేదని పత్రికల్లో వస్తే సంబంధిత శాఖాధికారులు నిర్మాణ పనులలో నాణ్యతను పరిశీలించి నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టే బాధ్యతను తీసుకుంటారు. కానీ అందుకు భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నట్లు అస్సలు స్పందించిన పాపాన పోలేదు. ఇదే అదునుగా భావించిన కాంట్రాక్టర్ నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టమని చెప్పిన గిరిజనుడుపై సాటి గిరిజనులతో దౌర్జన్యం చేయిస్తూ మీరు విలేకర్లకు ఇలా చెప్పడం వల్లే మీ రహదారి పనులు నిలుపుదల చేస్తామని, గిరిజన ప్రజలకు తెలియజేస్తూ భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. దీనిలో భాగంగా అమాయక గిరిజనులు తమ రహదారి నిర్మాణం ఎక్కడ ఆగిపోతుందోనని భయపడి మండల కేంద్రానికి వచ్చి విలేకర్లతో మాట్లాడి మీరు రాసిన వార్తలు మూలంగానే ఈ రహదారి నిర్మాణం నిలుపుదల చేస్తామని కాంట్రాక్టర్ సందేశాలు పంపించి మమ్మల్ని భయందోనకు గురి చేస్తున్నారని, దయచేసి నిర్మాణ పనులు బాగున్నాయని మరో వార్త రాస్తూ నిర్మాణ పనులు జరిగేలా విలేకరుల బాధ్యత తీసుకోవాలని వానే మాట్లాడుతునానరు. నిజంగా ఇది చాలా బాధకరమైన విషయం ఇంత జరుగుతున్నా అధికారులు కనీసం పట్టించుకోకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం దేనికి సంకేతం అంటూ పలువురు ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు కలెక్టర్, ఐటిడిఎ పివో స్పందించి నాణ్యతతో కూడిన నిర్మాణ పనులు శరవేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రాదేయపడుతున్నారు.

## రూ.2.17 లక్షలు పంచాయతీ నిధులు స్వాహా

లక్కవరపుకోట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

వడ్డించేవాడు మనవాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చొన్న మనకు రావాల్సింది రానే వస్తోందనే చందంగా పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు అలండదండలతో పంచాయతీ నిధులు స్వాహా చేసేశారు. మండల రీసోర్స్ పర్సన్ (ఎమ్మార్పీ) తన భార్యను కంప్యూటర్ ఆపరేటర్‌గా అలవతారమెత్తించి ఆమె బ్యాంకు ఖాతాలోకి రూ.2లక్షల 17 వేల గ్రామ పంచాయతీ నిధులు దారి మళ్లించేశారు. దీంతో ఆయన చేతివాటం బట్టబయలైంది. ఈ అక్రమ బాగోతానికి సంబంధించిన వివరాల్లోకి వెళితే... సచివాలయం వ్యవస్థ రాకముందునుంచి ఎల్.కోట మండలం అభివృద్ధి కార్యాలయంలో మండల రీసోర్స్ పర్సన్ (ఎంఆర్‌పి)గా వేమనతోపాటు మరో ముగ్గురు కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఒక్కొక్కరికి జనాభా ప్రతిపాదితన బట్టి రూ.15 వేలు చొప్పున జీతాఉల ఇస్తుంటారు. అంతవరకు బాగానే ఉంది. విదులు నిర్వర్తించకుండా కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నట్లు ఎమ్మార్పీ వేమన భార్య పిన్నింటి ఉమ బ్యాంకు అకౌంట్లో రూ.2 లక్షలు 17 వేలు పంచాయతీ నిధులు నుంచి డ్రా చేయడంతో ఆయన చేతివాటం నిరూపించుకున్నాడు. పిన్నింటి ఉమ బ్యాంకు అకౌంట్ నెంబర్ 173910100020791లో గత ఏడాది ఏ 16న రంగరాయపురం పంచాయతీ నుంచి రూ.85,800 డ్రా అయ్యింది. అదే అకౌంట్ నెంబర్లో ఈ ఏడాది మార్చి 20న లచ్చింపేట పంచాయతీ నుంచి 82,458, అదే తేదీన పోతంపేట పంచాయతీ నుంచి రూ.48,744 డ్రా చేశారు. ఇదే కాకుండా మరికొన్ని పంచాయతీ నుంచి కూడా ఈ తరహా అవినీతికి పాల్పడినట్ల పలువురు చర్చించుకుంటున్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

గజపతినగరం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



తమ నిరసనలో భాగంగా నియోజకవర్గ ఇన్‌చార్జి కె.ఎ.నాయుడు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం తమ రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తూ, సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. బొండపల్లి నాయకులు, మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ ఆధ్వర్యంలో ఆ మండ నాయకులు బొండపల్లి మండల కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం బైకు ర్యాలీగా గజపతినగరంలో చేపడుతున్న రిలే నిరాహారదీక్ష శిబిరానికి వచ్చారు. సంతకాలసేకరణ చేపట్టారు. దీక్షా శిబిరంలో మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ కృష్ణ, పార్లమెంటు పార్టీ అధికార ప్రతినిధి బండారు బాలాజీ, మాజీ ఎ.ఎం.సి చైర్మన్ బుద్దరాజు నరసింహవర్మ, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలు చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నారు : ఎమ్మెల్సీ

శృంగవరపుకోట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



చంద్రబాబు అక్రమ అరెస్టును రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు ఖండిస్తున్నారని ఉత్తరాంధ్ర టీడీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్‌లను ఖండిస్తూ ఎస్.కోటలోని దారగంగమ్మ ఫంక్షన్‌హాల్ వద్ద మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆధ్వర్యంలో గత 17 రోజులుగా నిర్వహిస్తున్న నిరసన రిలేనిరాహారదీక్షలు కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చిరంజీవిరావు మాట్లాడుతూ గతంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ప్రజలు టీడీపీ పార్టీ వైపే మొగ్గు చూపారని చంద్రబాబు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలిచేరని అదేవిధంగా ఇటీవల చంద్రబాబు నిర్వహించిన సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి సీం జగన్ తట్టుకోలేక ఆయనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో వైసిపి పార్టీపై పూర్తిస్థాయిలో ప్రజా వ్యతిరేకత ఉందని రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీ పతనం ఖాయమన్నారు. ఏదిఏమైనా చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఆయన నిజాయితీగా జైల్లో నుంచి బయటకు వస్తారని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ చంద్రబాబు జైల్లో నుంచి బయటకు వచ్చేవరకు నిరసన రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా మాజీ మంత్రి స్వర్గీయ కోళ్ళ అప్పలనాయుడు జ్ఞాపకార్థం, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆధ్వర్యంలో గత 58 రోజులుగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. అలాగే నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు కార్యక్రమంలో పలువురు శెట్టి బలిజ కుటుంబాలు పాల్గొని సంఘీభావం తెలిపారు. రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పల రాంప్రసాద్, టీడీపీ నాయకులు రెడి వెంకన్న, ఇందుకూరి శ్రీనురాజు బీశెట్టి అరుణ, మల్లేశ్వరరావు, రమణాజీ, నియోజకవర్గ పలువురు నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటింటికి జనసేన కార్యక్రమం ప్రారంభం : జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



జనసేన పార్టీ సిద్దాంతాలను వివరించి ప్రజలకు చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా ఇంటింటికి జనసేన కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నుంచి ప్రారంభిస్తున్నామని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొనానరు. ఈ మేరకు కార్యక్రమం కరపత్రాలను, టీషర్ట్‌ని శుక్రవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ సిద్ధాంతాలను, భావజాలాన్ని, ఆయన త్యాగనిరతని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాల్సిన బాద్యత తనపై ఉందని భావిస్తున్నామని వివరించారు. ప్రజలను చైతన్యవంతులను చేసే దిశగా కృషి చేస్తారని వెల్లడించారు. టీడీపీ జనసేన కూటమి అధికారంలోకి వస్తే ప్రజలకు ఏ రకమైన పిరపాలన అందిస్తుందనే విషయంపై ప్రజలకు వివరిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలపై సంబంధిత అధికారులకు విన్నవిస్తూ ఆ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తూ ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలనపై పవన్‌కల్యాణ్ మొదటి నుంచి పోరాటం చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీతో కలిసి పోటీ చేస్తామని చెప్పడం శుభకసంకేతమన్నారు. రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే ఈ దుర్మార్గపు పాలన అంతమవుతుందన్నారు. జగన్మోహన్‌రెడ్డికి గుణపాఠం తప్పదన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవని, ఎక్కడ చూసినా అవినీతి తీవ్రస్థాయిలో ఉందని చెప్పారు. చిన్న ఆధారం కూడా చూపకుండా చంద్రబాబును అరెస్టు చేయడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. లోకేష్ పవన్‌కల్యాణ్‌పై వైసిపి సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇరుపార్టీల కార్యకర్తలు అదే సోషల్ మీడియా వేదికగా తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.రామచంద్రరాజు, రౌతు సతీష్, కాటం అశ్వని, మాతగాయరతి, ప్రసన్నకుమారి, పి.లక్ష్మి, దుప్పాడ జ్యోతి, ఎల్.రవితేజ ,పిడుగు సతీస్, ఆడబాల వెంకటేష్, బాలు, చక్రవర్తి, ఎం.పవన్‌కుమార్, వజ్రపు నవీన్‌కుమార్, పృద్వీబార్గవ్, లంకాపట్నం కుమార్, అభిలాష్, కె.సాయి, సురేష్‌కుమార్, హేమంత్‌కుమార్, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు అమానుషం : మాజీ ఎమ్మెల్యే మీసాల గీత

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్టు అమానుషమని మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. చంద్రబాబు జైలు నుంచి త్వరగా రావాలని కోరుతూ నగరంలోని హుకుంపేట ప్రాంతంలో వినాయకుడు గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. గుమ్చీ వద్దగల బార్గవ్‌స్టడీ రూమ్‌లో విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేసి పోస్టు కార్డులపై సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ చంద్రబాబును కక్షపూరితంగా అరెస్టు చేశారని ఆరోపించారు. వైసిపి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని ఆమె అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## చెరువు అభివృద్ధికి ప్రత్యేక కృషి : డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



నగరంలోని చెరువుల అభివృద్ధికి కృషి చేసి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని పెద్దచెరువు, అయ్యన్నకోనేరు, నీలాటి చెరువులను శుక్రవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. పెద్దచెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు ఏ మేరకు అడిగి తెలుసుకున్నారు. నీలాటి చెరువు వద్ద విద్యుత్ లైట్లను కొంతమంది ఆకతాయిలు దొంగలించారని ఈ విషయమై సమగ్ర విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలోని చెరువులను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా దుర్గంధంగా ఉండే పెద్ద చెరువు ప్రక్షాళన చేసి వాకింగ్ ట్రాక్ వంటి ఏర్పాటు చేశామన్నారు. అయ్యకోనేరును అభివృద్ధి చేయడం ద్వారా వాకింగ్ చేసేవారే సంఖ్య పెరిగిందన్నారు. చెరువులను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజారోగ్యం మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. దాసన్నపేటలోని నీలాటి చెరువును అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఈఈ శ్రీనివాసరావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 5న బహిరగ సభను జయప్రదం చేయండి

విజయనగరం అర్బన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అక్టోబర్ 5న విశాఖపట్నంలో జరగబోవు బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఎల్బీజీ భవనంలో అందుకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదం అశేష త్యాగాలతో సాధించుకున్న మణిహారం విశాఖస్టీల్ ప్లాంట్ అన్నారు. లక్షమందికి ఉపాధి కల్పిస్తోందని మరో 25 వేల ఉద్యోగాలకు అవకాశం ఉంచాలని వెల్లడించారు. విశాఖ, ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. రూ. మూడులక్షల కోట్ల ఆస్తి కలిగి ఉంది ప్లాంట్ ఏర్పాటుకు కేంద్రం 4980 కోట్లు పెట్టుబడి పెడితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 54 వేల కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ బంగారు బాతును కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అమ్మకానికి పెట్టడం సరికాదని అన్నారు. ఈ ప్రజా ద్రోహ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉక్కు, సంకల్పంతో స్టీల్‌ప్లాంట కార్మికులు, కార్మిక ప్రజాసంఘాలు 950 రోజులకు పైగా పోరాడుతున్నాయన్నారు. ప్రజలు అండగా ఉన్నారన్నారు. స్టీల్‌ప్లాంటును కాపాడాల్సిన అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశం అన్యాయాన్ని ప్రశ్నిస్తానన్న జనసేన పార్టీలు మోడీ ప్రభుత్వం ముందు సాగిలపడుతున్నాయని విమర్శించారు. ద్రోహం చేస్తున్న బిజెపిని వదిలేసి అధికార యావత్ తమలో తాము కలహించుకుంటున్నారు. మోడీ ప్రభుత్వానికి కావాల్సినది ఇదే దీంతో స్టీల్‌ప్లాంట్ నష్టాలోకి నెట్టి అమ్మాలనే కుట్రలో ఉంది. ఉత్తరాంధ్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. కాబట్టి స్టీల్‌ప్లాంట్‌ను పరిక్షించుకోవడానికి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ రక్షణ ఉద్యమం ప్రారంభించిన నాటి నుంచి సీపీఎం పార్టీ ఈ ఉద్యమంలో తనవంతు కీలకపాత్ర పోషిస్తుందన్నారు. దీనిని రపజా ఉద్యమంగా మలిచే కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగా ఉత్తరాంధ్ర జిల్లా సీపీఎం పార్టీ కార్యదర్శులు రెండు రోజులు దీక్షలు, సెప్టెంబర్ 20 నుంచి 29 వరకు ఉత్తరా oధ్ర జిల్లాల్లో బైకు ర్యాలీ చేపట్టారని ముగింపుగా అక్టోబర్ 5న స్టీల్ ప్లాంట్ ముందు బారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు ముఖ్యవక్తగా సీపీఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతున్నారని సాయంత్రం నాలుగు గంటలకు జరిగే ఈ బహిరంగ సభలో ఉత్తరాంధ్ర జిల్లా ప్రజానీకం యావన్మంది పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రెడ్డి శంకరరావు పాల్గొన్నారు.

## బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దు

సాలూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని బొర్రపనకువలస, తుపాకివలస, బొడ్డపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలలో చేర్చవద్దని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీదరపు అప్పారావు మండల అధ్ యక్షుడు, వంతల సుందరరావు మాట్లాడుతూ బోయ వాల్మీకిల్ని గిరిజన జాబితాలో చేర్చాలని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించి శాసనసభలో తీర్మానం చేయడం జరిగిందని అనిన విధాలుగా అభివృద్ధిలో ఉన్న బోయ వాల్మీకిలను గిరిజనులో కలపాలనుకోవడం గిరిజనులకు తీవ్ర నష్టమని తెలిపారు. గిరిజనులు అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని లేదంటే ఆందోళన పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాబయ్య, తాడంగి గాసి పాల్గొన్నారు.

## బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

దత్తిరాజేరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



గ్రామస్థాయి నుంచి బిజెపి పార్టీని బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని నియోజకవర్గ కన్వీనర్ దేవర ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయ టీ టైం వద్ద విలేకర్లకు సమావేశం ఏర్పాటు చేసినా సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవాస్ యోజన పరిశీలికునిగా దత్తిరాజేరు మండలానికి బండి సత్యనారాయణని నియమించడం జరిగిందన్నారు. గ్రామస్థాయి నుంచి బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు పరిశీలకులను నియమించామని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను ప్రజల్లోకి చేరవేసి విధంగా పని చేయాలని కేంద్ర ప్రభుత్వాలు అడ్డం పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చినట్టుగా గొప్పలు చెప్పడం ఎంతవరకు సమంజసమని అనానరు. ఎరువులు వంటగ్యాస్ వంటి ఎన్నో కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ వస్తుందని తెలిపారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని పార్టీని ముందుకు తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరి రామకృష్ణ, ఇనుములు సింహచలం, దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

పార్వతీపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



జిల్ల పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆగస్టు నెలాఖరు వరకు జరిగిన నేరాలపై జిల్లా కేంద్రంం కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం జరిగిన కార్య్కమంలో అరెస్టు నెల వరకు నమోదైన దర్యాప్తులో ఉన్న తీరవమైన నేరాల కేసులను సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న గ్రేవ్ కేసులు, ఎస్‌డిపిఎస్ కేసులు, ఐటి యాక్ట్ కేసులు, మహిళల మీద జరిగే అన్యాయాలు, ప్రాపర్టీ దొంగతనాలు వంటి కేసులు వివరాలు రిజన్ వైజ్‌గా విశ్లేషించి వాటి దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం, ఈ సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాల మీద సమీక్ష నిర్వహించి తగు నిర్దేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన తరువాత ఫారం1,5,6లను నింపి సంబంధిత పత్రాలను జతచేసి అప్‌లోడ్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదా నియంత్రనకు ప్రత్యేక చర్యలు చేపట్టి, రోడ్ భద్రతా నియామకాలపై వినూత్న రీతిలో అవగాహన కల్పించి వాహన తనిఖీలు చేపట్టాలని, డ్రంక్‌న డ్రైవ్ ఓపెన్ డ్రంక్‌అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, ఎం.వి నిబంధనలు అతిక్రమించిన వారిపై చలానాలు విధించాలని, బైకు, ఇండ్ల దొంగనాలు రగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, అక్రమ మద్యం అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సైబర్ నేరాలు మీద దృష్టి సారించి అవగాహన కార్య్కమాలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో దిశా డిఎస్పీ ఎస్.ఆర్.హర్షిత, పాలకొండ సబ్ డివిజన్ డిఎస్పీ జి.వి కృష్ణారావు, ఎస్సీ, ఎస్టీ సల్ డిఎశ్పు జి.మురళీధర్, ఎస్బీ సిఐ సి.హెచ్ లక్ష్మణరావు, డిసిఆర్‌బి సిఐ ఎస్.వి ప్రభాకరరావు, జిల్లా సిఐలు ఎస్‌ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు వృత్తాంతర శిక్షణ

సీతంపేట,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



నూతన విద్యావిధానంలో భాగంగా ఉపాధ్యాయు లకు వృత్తాంతర శిక్షణా తరగతులు నిర్వహించారు. ఐటిడిఎ పీవో కల్పనకుమారి ఆదేశాల మేరకు స్థానిక గిరిజనసంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో హిందీ సబ్జెక్ట్ పై 65మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో డిప్యూటి డిఇఓ లిల్లీరాణి,జీసిడిఓ రాములమ్మ,ఏఎంఓ కోటిబాబు,డిఆర్‌పిలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకుకు వ్యతిరేకంగా టీడీపీ, జనసేన దీక్ష

మక్కువ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మండలలోని చంద్రబాబునాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా జనసేన తెలుగుదేశంపార్టీ సంయుక్తంగా నిరాహారదీక్షలు చేపట్టారు. స్కిల్ డెవలప్‌మెంటులో అక్రమాలు జరిగాయంటూ ఏ విధమైన ఆధారాలు లేకుండా అక్రమంగా చంద్రబాబునాయుడు అరెస్టు చేశారని రెండు మూడు రోజులలో ఆయన బయటకు వచ్చాక వైసిపి ప్రభుత్వం తాట తీస్తామని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ, పోలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి అనానరు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక రహదారులు చూస్తే వైసిపి ప్రభుత్వం పాలన ఏ విధంగా ఉందో అర్థమవుతుందని ఆమె అన్నారు. సాలూరు నుంచి మక్కువ రహదారుల గుండా ప్రయాణించాలంటే ఎంతో భయపడాల్సి వస్తోందని ఈ రహదారుల్లో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిని ఆమె విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డికి ఇంకా నాలుగు నెలలే సమయం ఉందని రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక జగన్ తప్పులు చిట్టా తీసి జైలుకు పంపడం జరుగుతుందని ఆమె అన్నారు. అనంతరం సాయిబాబా మందిరం వద్ద చంద్రబాబు విడుదల చేయాలని కోరుతూ పూజలు చేశారు. ఈ కార్య్కమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.పి భజంద్‌దేవ్, టీడీపీ మండల నాయకులు మావుడి ప్రసాద్‌నాయుడు, మండల అధ్యక్షుడు వేణుగోపాలరావు, జనసేన నాయకులు గేదెల రుషీవర్ధన్, పలువురు టీడీపీ శ్రేణులు జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### టీడీపీ మాజీ అద్యక్షుడు గైర్హాజరు ...

శుక్రవారం మండల కేంద్రంఉల జరిగిన టీడీపీ నిరాహారదీక్ష కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ మాజీ అధ్యక్షుడు పెంట తిరుపతిరావు అనతి అనుచరులు, హాజరు కాలేదు. అయితే మధ్యాహ్న సమయానికి ఆర్.భంజ్‌దేవ్ ఈ కార్యక్రమానికి వచ్చి నిరసన శిబిరంలో కూర్చున్నారు. మండలలో పెంట తిరుపతిరావు చెందిన వర్గం పాల్గొనకపోవడం టీడీపీ గ్రూపు రాజకీయం బహిర్గతమైంది.

## అక్రమ అరెస్ట్‌లను ఖండించాలి

### రానున్నది తెదేపా ప్రభుత్వమే -తెదేపా బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ

సీతంపేట,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను ప్రతీ ఒక్కరు ఖండించాలని తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ అన్నారు. మండల కేంద్రం సీతంపేటలో శుక్రవారం తెదేపా నియోజకవర్గ బాధ్యులు జయక్రిష్ణ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తు 17వరోజు బాబుతో నేను రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జయక్రిష్ణ మాట్లాడుతు తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పై వైకాపా ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఏవి న్యాయస్థానాల ముందు నిలబడవన్నారు. నిజాయితీతో చంద్రన్న అతిత్వరలో విడుదలౌతారని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడి నేటికి నాలుగున్నరేళ్లు గడుస్తున్న ఇప్పటి వరకు రాష్ట్రంలో అభివృద్ధి జాడలేదని విమర్శించారు. వైకాపా ప్రభుత్వ పాలనంతా కక్షసాధింపుతోనే సరిపోతుంద న్నారు. చంద్రన్న అక్రమ అరెస్ట్‌ను ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాకు ప్రజలు తగినబుద్ధి చెబుతారని అన్నారు. నిజం నిప్పులాంటిదని, న్యాయం ధర్మం ఎప్పుడు గెలుస్తాయన్నారు. చంద్రన్నకు ప్రజల నుండి వస్తున్న మద్దతు, లోకేష్ యువగళానికి యువత, ప్రజలు, మహిళల నుండి వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేని వైకాపా ప్రభుత్వం ఇటువంటి అక్రమ అరెస్ట్‌లకు పాల్పడిందన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పల నాయుడు, మాజీ ఏఎంసి చైర్మన్ కంబర క్రిష్ణమూర్తినాయుడు, గండి రామినాయుడు, మండల పార్టీ కన్వీనర్ సవరతోట మొఖలింగం, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బి చంద్రరావు, పాలకొండ టౌన్‌పార్టీ అధ్యక్షులు గంటా సంతోష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సుంకరి అనిల్‌దత్, సర్ప ంచ్ శేషాపు సుగుణాకరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు జి సుధ, సర్పంచ్ బిడ్డిక నీలయ్య, మహిశక్తి ప్రచారకర్త టి సంధ్యారాణి, తెదేపా నాయకులు వెన్నపు శ్రీనివాసరావు, కాశీంనాయుడు, జనసేన నాయకులు ఊయక కోటి, బి మోహనరావు, ఎం కిషోర్, ఎన్ శంకర్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయ పద్దతుల ద్వారా మంచిఫలితాలు : పిహెచ్ఓ గణేష్

సీతంపేట,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



సేంద్రియ వ్యవసాయ పద్దతుల పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయని, రైతు ఉత్పత్తి కంపెనీలో పనిచేస్తే మారె ్కటింగ్ వసతి కలుగుతుందని ఐటిడిఎ పిహెచ్ఓ గణేష్ అన్నారు. శుక్రవారం నౌగూడ గ్రామ సమీపంలో ఉన్న మన్యం సహజ ఉత్పత్తిదారుల కంపెనీ కార్యాలయంలో ఏడవ మహాజన సభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతు రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో మార్కెటింగ్ చేయాలని, పైనాపిల్లో వస్తు ఆధారిత అభివృద్ధి చేయించాలన్నారు. అనంతరం మన్యం సహజ రైతు ఉత్పత్తి కంపెనీ సిఇఓ బి శంకర్రావు మాట్లాడుతు ఆర్ట్స్, నాబార్డ్ సంస్థల సహకారంతో 2017లో ఈ కంపెనీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కంపెనీ ద్వారా పైనాపిల్, పసుపు, కొండచీపుర్లు, చిరుధాన్యాలు మొదలైనవి మార్కెటింగ్ చేయడం, వస్తు విలువ ఆధారిత చేయడం జరుగుతుందన్నారు. సిఇఓ పద్మ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌లు శ్రీ జై, మండల ఉద్యానవన అధికారి రవి, సహజ ఎఫ్‌పిసి, ఆర్ట్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలోని వినాయక మండపాలను సందరిశంచిన జనసేన నాయకులు

లక్కవరపుకోట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని వినాయక నవరాత్రులు సందర్భంగా వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను జనసేన వర్గ నాయకులు ఒబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో మండ నాయకులు జనసేన కార్యకర్తలు సందర్శించి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గల యువత పార్టీ అభిమానులతో సమావేశమై పలు విషయాలపై చర్చించారు. నిమజ్జన సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కళ్లేపల్లి, రంగరాయపురం, ఎల్‌కోట మేజర్ పంచాయతీలో గల వినాయక మండపాల కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట మండల బాధ్యులు షేక్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష

గజపతినగరం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

ఈ నెల 30 తేదీ నుంచి వచ్చే నెల 27వ తేదీ వరకు మండలలో జరగనున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎంపిడిఓ కె.కిశోర్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ముచ్చర్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలో ఈ కార్యక్రమానికి సంబంధించి సర్వే చేపట్టడం జరిగిందన్నారు. రెండు బృందాలు ఈ కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షిస్తాయన్నారు. అలాగే పిహెచ్‌సి వైద్య బృందం తనిఖీలు చేపడుతున్నారన్నారు.

## నేటి నుంచి ఆరోగ్య సురక్ష కార్యక్రమం

కురుపాం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఈ నెల 30 నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎంపిడిఓ శివరమప్ప తెలిపారు. ఈ నెల 30వ తేదీన అజెండా పంచాయతీఓల ప్రారంభించి అక్టోబర్ 30న మండల కేంద్రంలో ముగిస్తామన్నారు.న తహశీల్దార్, ఎంపిడిఒలు రెండు టీమ్‌లుగా మండలంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## టీడీపీకి కార్యకర్తలే బలం : కిమిడి

గరివిడి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలే వెన్నెముఖ, బలమని జిల్లా దేశం పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. చంద్రబాబు అరెస్టుకి నిరసనగా చీపురుపల్లిఓ జరుగుతున్న రిలే నిరాహారదీక్ష శిబిరం వద్ద ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఉన్నంతవరకు దేశంపార్టీ ఉంటుందన్నారు. దేశంపార్టీ పట్ల ప్రజల్లో ఎనలేని అభిమానం ఉందన్నారు. జగన్మోహన్‌రెడ్డి టీడీపీని భూస్థాపితం చేద్దామని కలలు కంటునానరని నాగార్జున ఎద్దేవా చేశారు. ఇటువంటి ఒడిదుడుకులు ఎన్నో టీడీపీ చూసిందని ఆయన పేర్కొంటూ 2024 ఎనినకల్లో టీడీపీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. పర్ల పంచాయతీ నాయకులు చేపట్టిన దీక్షలో మహంతి అప్పలనాయుడు సిరియాల కామునాయుడు, రెడ్డి వెంకరటమణ తదితరులు పాల్గొన్నారు. కాగా రౌతు కామునాయుడు, దన్నా రామచంద్రుడు, హరతి సాహు, మీసాల హైమావతి తదితరులు సంఘీభావం తెలిపారు.

# ఈడెన్‌బర్గ్ కామెడీ అవార్డును గెలుచుకున్న తొలి భారతీయురాలు




కామెడీ చేసే స్త్రీలు తక్కువ.దానికి కారణం ఎప్పటి నుంచో స్త్రీల నవ్వు మీద అదుపు ఉండటమే. నవ్వని స్త్రీలు ఎదుటి వారిని ఏం నవ్విస్తారు? థ్యాంక్స్ టు స్టాండప్ కామెడీ. ఇటీవల కొంతమంది స్టాండప్ కామెడీలో పేరు గడిస్తున్నారు. ముంబై కమెడియన్ ఉరుజ్ అష్ఫాక్ ఏకంగా ఈడెన్‌బర్గ్ కామెడీ అవార్డును గెలుచుకుంది. ఈ అవార్డు ఇలా భారతీయులకు రావడం ఇదే మొదటిసారి.

'ఈడెన్ బర్గ్ కామెడీ అవార్డ్స్'ను కామెడీ ఆస్కార్‌గా భావిస్తారు. అందువల్ల 28 ఏళ్ల ఉరుజ్ అష్ఫాక్ 2023 సంవత్సరానికి బెస్ట్ న్యూకమర్ అవార్డును గెల్చుకోవడం చాలా పెద్ద విషయంగా చెప్పుకోవాలి. ప్రతి సంవత్సరం ఈడెన్ బర్గ్‌లో జరిగే ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఒక రకంగా సంప్రదాయ ఫెస్టివల్స్ మీద తిరుగుబాటు లాంటిది. ఇక్కడ ఎంట్రీలు, ఎగ్జిట్‌లు ఉండవు. ఎవరైనా వచ్చి తమ కళను ప్రదర్శించవచ్చు. అందుకే ప్రపంచవ్యాప్త కళాకారులు భారీగా తరలివచ్చి తమ కళలను ప్రదర్శిస్తుంటారు. వాటిని చూడటానికి జనం పోటెత్తుతారు. ఈ సందర్భంగానే కామెడీ అవార్డ్స్ ఇస్తారు. ఈసారి ఉరుజ్ అష్ఫాక్ చేసే 'ఓ..నో' అనే షో బెస్ట్ న్యూకమర్ అవార్డ్ గెల్చుకుంది. భారతీయులలో అందునా స్త్రీలలో ఇలా అవార్డు గెలుచుకున్నవారు ఇంతకు మునుపు లేరు.

**తాబూదాచి నుంచి...**

ఉరుజ్ అష్ఫాక్ అబూదాబిలో పుట్టి పెరిగి స్వదేశమైన భారత్‌కు తల్లిదండ్రులతో పాటు 12 ఏళ్ల వయసులో తిరిగి వచ్చింది. ఆ తర్వాత చదువంతా ముంబైలో సాగించింది. చిన్నప్పటి నుంచి చాల మాటకారి అయిన ఉరుజ్ సైకాజీలో డిగ్రీ చేశాక 2014 నుంచి స్టాండప్ కామెడీ చేయడం మొదలెట్టింది. స్టాండప్ కామెడీ అప్పుడప్పుడే ఒక ఉపాధిగా మారుతున్నా అది మగవాళ్ల వ్యవహారంగానే ఉండింది. అందువల్ల ఆమెకు కంటెంట్ రాసే పని ఎక్కువగా దొరికేది తప్ప షో దొరికేది కాదు అయినప్పటికీ ఉరుజ్ చిన్నా చితకా సందర్భాలలో దొరికిన సమయంలో నివ్వించే ప్రయత్నం చేసేది. అయితే 2017 కేవలం మహిళా స్టాండప్ కమెడియన్స్ కోసం నిర్వహించిన 'క్వీన్స్ ఆఫ్ కామెడీ'లో ఉరుజ్ చేసిన కామెడీ విపరీతంగా గుర్తింపు పొందింది, ఇక ఆమె వెను తిరిగి చూళ్లేదు.

**మైక్రో ఫోనే ఆయుధం.....** స్టాండప్ కామెడీ చేసేవాళ్ల దగ్గర మైక్రోఫోన్ తప్ప వేరే ఆయుధం ఉండదు. ఆ మైక్రోఫోన్‌లో వారు పలికే ప్రతి మాట ఎదురుగా ఉన్న ఆడియెన్స్‌ను వ్యంగ్యంగా పదునుగా తాకి హాస్యం పుట్టించాలి. అయితే ఇక్కడ మనోభావాలు దెబ్బతీయకూడదు. అలాగే పిచ్చి జోకులు వేయూడదు. అలా చేస్తే నవ్వు కాస్త నవ్వుల పాలవుతుంది. అయితే ఉరుజ్ ప్రత్యేకత ఏమిటంటే ఆమె చాలా వేగంగా మాట్లాడుతూ సందర్భానికి తగినట్టుగా పంచ్ వేసి ఆకట్టుకుంటుంది. ఆమెవన్నీ స్వీయ జీవితంలోని సంఘటనలే. వాటినే చెప్తూ నవ్విస్తుంది. ముఖ్యంగా ఈ కాలంలోని మానవ సంబంధాలు ఎలా ఉన్నాయో చెప్తే అందరూ భుజాలు తడుముకుంటూ వింటారు. 'క్యాజువల్ రిలేషన్‌షిప్స్' పేరుతో ఈ కాలపు స్త్రీల-పురుష సంబంధాలను ఆమె విమర్శించే తీరు ఆలోచింప చేసింది. తనను తాను నాస్తికురాలిగా చెప్పుకునే ఉరుజ్ నిర్బంధ సంప్రదాయాలపై కూడా జోకులు పేల్చడం కద్దు. 'మర్యాదస్తులను ఒకో సారి చిన్నబుచ్చడానికి వెనుకాడను. సరిహద్దుల్లోనే ఉంటే హాస్యం పుట్టదు. గీత దాటాలి' అనే ఉరుజ్ కత్తి మీద సాము వంటి హాస్యంలో ఒక స్త్రీగా రాణిస్తూ ఉండటం కచ్చితంగా మెచ్చుకోవాల్సిన సంగతి. ❑



# ఇలా చేస్తే కనుబొమ్మలు ఒత్తుగా..

కొంతమందికి కనుబొమలు బాగా పలుచగా, ఉండీ లేనట్టుగా కనిపిస్తాయి. కనుబొమలు తీరైన ఆకృతితో, దట్టంగా ఉంటేనే ముఖారవిందం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. పలుచని కనుబొమ్మలను ఒత్తుగా నల్లగా మార్చుకోవడానికి ఇలా ప్రయత్నించి చూడండి.

**ఆముదం :** జుట్టు పెరుగుదలకు దోహదపడే వాటిలో ఆముదం ముందు వరుసలో ఉంటుంది. దీనిని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, విటమిన్ ఇ, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. దూదిని ఆముదంలో ముంచి పలుచని బ్రోస్ మీద అద్దుకుని ఐదు నిమిషాలు మర్దన చేయాలి. రోజూ ఇలా చేయడం వల్ల వెంట్రుకలు ఒత్తుగా పెరుగుతాయి.

**ఉల్లిపాయ రసం :** ఉల్లిపాయలో ఉండే సల్ఫర్ జుట్టు త్తుగా పెరిగేలా చేస్తుంది. ఉల్లిపాయ రసాన్ని రోజూ కనుబొమలకు రాసుకోవాలి. రెండు మూడు వారాల్లోనే చక్కని ఫలితం కనిపిస్తుంది.

**ఆలివ్ ఆయిల్ :** ఫీనాలిక్ కాంపౌండ్స్ ఉండే ఆలివ్ నూనెను కనుబొమ్మలకు రాస్తే.. వెంట్రుకలు నల్లగా పెరుగుతాయి. ❑

# పట్టు ఆధునిక శైలిలో కట్టు !



ఆడ పిల్లలు పండగలకు, వేడుకలలో పట్టు కట్టి మెరిసిపోవాలనుకుంటారు. కానీ, చీరలు ధరించి ఎక్కువ సేపు ఉంచుకోవడం కష్టమే అని వెనక్కి తగ్గుతుంటారు. దీంతో ఎంతో ఇష్టపడి కొనుక్కున్నవీ, అమ్మ, అమ్మమ్మలవీ ఎన్నో బీరువాల్లో పడి ఉంటాయి. ఇలాంటి వారి మనసు తెలుసుకునే డిజైనర్లు ఇండోవెస్ట్రన్ స్టైల్‌లో కుర్తీలు, గౌనులూ, స్కర్టులూ కుట్టేస్తున్నారు. అలాంటి కొన్ని మోడళ్లు ఇవి. మీకూ నచ్చాయి కదూ!



## చెలి చిట్కా

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో కిడ్నీ వ్యాధులు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పిల్లల్లో రెండు కిడ్నీలు బీన్స్ ఆకారంలో చిన్నాగా ఉండి వాటి నిర్వహణ పెద్దవారి కంటే భిన్నంగా ఉంటుంది. 11-13% మంది పిల్లలు కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారని అంచానా. అంటే 100మంది భారతీయుల్లో 17 మంది పిల్లలు సాధారణ యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి తీవ్రమైన కిడ్నీ ఫెయిల్యూర్‌తో బాధపడుతున్నారు. ఇది 3-15 సంవత్సరాల పిల్లల్లో ముఖ్యంగా మగ పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది.

**కారణాలు :** పుట్టుకతో వచ్చే లోపాలు (ఒక కిడ్నీ ఉండడం, సెప్సిస్), నెలలు నిండకుండా పుట్టే పిల్లలు, వంశపారం పర్యంగా వచ్చే మూత్రపిండల సిస్టులు, వ్యాధులు, న్యూమోనియా యూరిన్ ఇన్ఫెక్షన్ ఈ కొలై బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల వచ్చే హీమోలైటిక్ యురేమిక్ సింగ్రిమ్, లూపస్ వంటి చర్మ వ్యాధులు, నెఫ్రోటిక్ సింగ్రోమ్, గ్లోమిరులో నెఫ్రైటిస్, పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి, డయాబెటిస్, అధిక రక్తపోటు, హెపటైటిస్, విటమిన్ డి లోపం, మూత్ర నాళాల్లో అడ్డంకులు, కిడ్నీలో రాళ్ళు, మూత్రనాళాలు, కిడ్నీ ఇన్ఫెక్షన్స్, మూత్రం మూత్ర వాహిక నుండి కిడ్నీ వైపు వెనక్కి పోవడం (వెసికో యురెటిక్ రిఫ్లెక్స్) నిద్రలో పక్క తడపడం, తరచూ జ్వరాలు, అంటు వ్యాధులతో బాదపడేవారు, మల విసర్జన సమయంలో వెనుక నుంచి ముందు వైపుకు కడిగే అలవాటు ఉండడం, స్టీరాయిడ్స్, పసరు మందులు, నాటు మందులు ఆంటిబయాటిక్స్ ఎక్కువగా వాడడం, అతిసారం, డీ హైడ్రేషన్, రకాల స్రావాలు, శాస్త్రచికిత్స షాక్ వంటివి కొన్ని ముఖ్యమైన కారణాలు.

**రకాలు:** కిడ్నీ వ్యాధులు రెండు రకాలుగా వస్తాయి. త్వరగా తగ్గిపోతుంది. ఒక్కోసారి నెగ్లెక్ట్ చేసిన, సరైన చికిత్స తీసుకోకపోయిన అది క్రానిక్ కిడ్నీ డీసీజ్‌గా మారుతుంది.

**క్రానిక్ కిడ్నీ డిసీజ్ :** (సికెడి): ఇది 3-6 నెలలోపు మెల్లగా వచ్చి తీవ్రమైన పర్మనెంట్ కిడ్నీఫెయిల్యూర్ కల్గించే దీర్ఘకాలిక వ్యాధి.

**వ్యాధి లక్షణాలు :** శరీరం, ముఖంలో వాపు, ఆకలి తగ్గడం, ఎదుగుదల లోపం, పాలిపోయిన చర్మం, రాష్, నోరు దుర్వాసన, వినికిడి సమస్యలు, వళ్ళు నొప్పులు, ఎముకలు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, కడుపుబ్బరం, పచ్చకామెర్లు, రక్తహీనత, చలి, జ్వరం, చిరాకు, మూత్రవిసర్జన తక్కువ లేదా ఎక్కువసార్లు పోవడం, మూత్ర విసర్జన కష్టంగా, మంటగా, చుక్కలు చుక్కలుగా పోవడం మూత్రం పోసే సమయంలో ఏడవడం, మూత్రం నురుగుగా, అధిక పసుపు, ఎరుపురంగులో, పోవడం, పొత్తికడుపులో నొప్పి, చర్మం దురదలు, నీరసం అలసట, నడిచినా పడుకున్నా ఆయాసం, బరువు పెరగడం వంటి వ్యాధి లక్షణాలు కిడ్నీ వ్యాధుల్ని బట్టి ఉంటాయి.

రిస్క్ : నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు, గ్లోమిరులోనెఫ్రైటిస్, కారిడ్యాక్ ఆరెస్ట్, షాక్, సర్జరీ, రక్తస్రావాలు, తరుచుగొంతు చర్మ వ్యాధులతో బాధపడేవారు రికెట్స్, పోషకాహార లోపం తల ఆకృతి విభిన్నంగా (పుర్రె మెత్తగా ఉండడం) ఉండే పిల్లల్లో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్:** కిడ్నీ ఫెయిట్యూర్ గుండె, రక్తనాళాలవాపు, అపస్మారకం, ఊపిరి తిత్తుల్లో నీరు చేరడం, పక్షవాతం, రక్త హీనత, కండరాలు, కీళ్ళనొప్పులు, కాళ్ళు చేతుల్లో నర్వ్, డామేజ్, చర్మం పొడారి దురదలు రావడం, కన్‌ఫ్యూజన్ ఆహారం తీసుకోక పోవడం, ఎదుగుదల లోపం, తరుచు యూరిన్ ఇన్ఫెక్షన్స్ రావడం వంటి కాంపికేషన్స్, కల్గుతాయి. ❑



# ఆ గాయాలు పోయేలా..



అవాంఛిత రోమాలు తొలగించేందుకు రేజర్‌ను ఉపయోగించినప్పుడు కొందరిలో దురద, మంట వంటివి కలుగుతాయి. వంటింట్లో దొరికే కొన్ని వస్తువులతో వీటి నుంచి ఉపశమనాన్ని పొందొచ్చు..

**టీట్రీ ఆయిల్ :** గోరువెచ్చని నీటిలో కొన్ని చుక్కల టీట్రీ ఆయిల్ వేయాలి. ఆపై టవల్‌ను ఇందులో ఐదు నిమిషాలు నానబెట్టాలి. తర్వాత దాంతో గాయాల వద్ద నెమ్మదిగా ఒత్తితే మంట తగ్గుతుంది.

**కలబంద :** అలోవెరా గుజ్జును సమస్య ఉన్న చోట రాస్తుండాలి. కలబందకు మాయిశ్చరైజింగ్, యాంటీఇన్‌ఫ్లమేటరీ లక్షణాలుంటాయి. ఇది చర్మంపై ఏర్పడినమచ్చులు, మంట నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

**కొబ్బరి నూనె :** దద్దుర్లు, వాపు ఉన్నచోట కొబ్బరి నూనె రాయాలి. యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్న ఈ నూనె వాపును తగ్గిస్తుంది. గాయాన్ని నయమయ్యేలా చేస్తుంది. 4. బేకింగ్ సోడా : దీనిలో కాస్త నీటిని పోసి పేస్టులా తయారుచేసుకోవాలి. సమస్య ఉన్న చోట ఈ మిశ్రమాన్ని అప్లై చేసి, పావుగంట తర్వా కడిగేయాలి. ఇది ఎర్రటి పొక్కులను తగ్గిస్తుంది. ❑

# పుండరీకవరదుడు

పవిత్ర పండరీపురక్షేత్రంలో నడుమున రెండు హస్తాలుంచి ఠీవిగా దర్శనవిచ్చే దేవుడే విఠలుడు అని పిలువబడే పాండురంగడు. ఆయనను ఆరాధించి భక్తితో పునీతులైన వారిలో పుండరీకుడు, తుకారాం, సతీసక్కుబాయిల జన్మధన్యమై, ముక్తిని పొంది తరించారు. ఇక పాండు రంగదేవుడి కథ విషయానికి వస్తే పూర్వం ఒక శ్రోత్రీయ కుటుంబంలో పుత్రుడిగా పుట్టి, సకల వ్యసనాలకు బానిసై తల్లిదండ్రులను భార్యను భాధించిన, వాడు పుండరీకుడు అనేక దురాగతాలు చేసిన దుర్మార్గుడిగా జీవనం సాగించి, చివరకు, పశ్చాత్తాపంతో తల్లిదండ్రులసేవలో, నిమగ్నమై తనను పిలిచిన భగవంతుడిని గుమ్మంలోనే నిలిపివేసి ఆ ప్రదేశంలోనే చిరస్థాయిగా పాండురంగదేవుడిని ప్రతిష్టింప చేసిన పరమ పావనుడు పుండరీకుడు. అలాగే తుకారాం అన్న భక్తుడు తననమ్మిన విఠలుడినే విపరీతంగా అర్చించి స్వకుటుంబసౌఖ్యం విడనాడి చివరకు స్వర్గం చేరుకున్న పరమపాండురంగ సేవకుడు. సక్కుబాయి, కృష్ణుడు, విష్ణువునే, సతతం, తన మనసులో ధ్యానిస్తూ అత్తవారింట్లో అష్ట కష్టాలకులోనై నవేళ దేవుడే దిగి వచ్చి ఆమెకు సహాయం అందించాడు. ఎప్పటికైనా పుండరీపురం వెళ్లి, పాండురంగడిని కళ్ళారా ఆయనను చూడాలనుకున్న సక్కుబాయిని ఆ ఇంటి నుండి తప్పించి సాక్షాత్తు శ్రీకృష్ణుడే ఆమెను పండరికి పంపించిన ఘట్టం సతీ సక్కుబాయి విశేషభక్తికి తార్కాణం. ఇలా ఎందరో భక్తులను కరుణించి, సాక్షాత్కారాలతో వారిని తనలో ఐక్యం చేసుకున్న క్షేత్రమే పండరీపురం. మహారాష్ట్రలో చంద్రభాగ నదీ సమీపంలో పండరీపురక్షేత్రం నెలకొని 'విఠోబా' అనిపిలువగానే పలికే దైవం, పాండురంగడికి ఏటేటా అనేక ఉత్సవాలు, కన్నుల పండుగగా జరుగుతూ ఉంటాయి. మచిలీపట్నంలో చిలకలపూడిలో ఉన్న పాండురంగడిని ఎందరో భక్తులు దర్శించి పుణ్యం పొందుతారు. కృష్ణుడన్నా, విష్ణువన్నా, పాండురంగడేనని భక్తుల నమ్మకం. కొలిచిన వెంటనే కోరిన వరాలిచ్చే పాండురంగడు. అందరికీ ఆరాధ్య దైవం. రంగారంగా అని ఆప్యాయంగా రంగడి భజనాలు చేసే వారి చేంతనే ఉండి రక్షించే వాడే పాండురంగడు. సాధారణంగా దేవతల ఆకృతిలా కాక, విలక్షణ విగ్రహంతోవిఠోబా, ఏకాదశి పర్వదిన ప్రత్యేకతలతో అలవారే పుండరీకవరదుడు.

- యం.వి.రమణకుమారి

ఆధ్యాత్మికం

# రసగుల్లాలతో ఐస్‌క్రీం



**కావల్సినవి :...**

వెనీలా ఐస్‌క్రీమ్- నాలుగుకప్పులు, రసగుల్లాలు-ఎనిమిది, స్ట్రాబెరీ-ఆరు, బాదం పలుకులు-రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానమిలా :**

- గడ్డకట్టిన ఐస్‌క్రీమ్‌ను రిఫ్రిజిరేటర్ నుంచి తీసి పదినిమిషాలు బయటపెట్టాలి, రసగుల్లాలను గట్టిగా పిండి సిరప్‌ను తీసేయాలి.
- పూర్తిగా పిండకూడదు. కొద్దిగా సరిప్ తేమ ఉండేలా పిండాలి. పిండిన రసగుల్లాలను చిన్నచిన్న ముక్కలు చేయాలి.
- స్ట్రాబెరీలను కూడా కడిగి సన్నగా తరగాలి. ఇప్పుడు ఐస్‌క్రీమ్‌లో రసగుల్లాలముక్కలు వేసి కలపాలి. దీనిలో స్ట్రాబెరీ ముక్కలు, బాదం పలుకులు వేసి మరోసారి చక్కగా కలపాలి.
- ఈ ఐస్ క్రీమ్ మిశ్రమాన్ని గిన్నెలో వేసి మూతపెట్టి రాత్రంతా లేదా కనీసం నాలుగు గంటల పాటు రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి.
- రిఫ్రిజిరేటర్‌లో నుంచి తీసిన పదిహేను నిమిషాల తరువాత రసగుల్లా ఐస్‌క్రీమ్‌ను సర్వ్‌చేసుకోవాలి.

## 'వానర' విముక్తి కోసం తొలి ప్రయత్నం

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



మున్సిపాలిటీకి గత కొన్నేళ్లుగా పట్టి పీడిస్తున్న కోతుల బెడద నివారణకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఇటీవల జనరల్ ఫండ్ నుంచి కోతులు పట్టేందుకు 2 లక్షల రూపాయల నిధులు కౌన్సిల్ మంజూరుచేసిన సంగతి తెల్సిందే. తిరుపతి సమీపంలోని నిపుణులైన కోతులు పట్టే బృందం రంగంలోకి దిగింది. స్థానిక కోర్టు సమీపంలో కోతులు పట్టారు. బోనులో ఉంచిన కోతులను వైఎస్సార్ కళ్యాణమండపంలో భద్రపరిచారు. గత మూడురోజులుగా 110 కోతులు పట్టినట్లు కమిషనర్ ఎన్.రమేష్ చెప్పారు. వీటిని నిబంధనల మేరకు అడవులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. కోతుల బెడద శాశ్వత నిర్మూలన అయ్యేంత వరకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సత్యసాయి సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



స్థానిక సత్యసాయి సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో అన్ని ప్రాంతాల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శాంతినికేతన్ హైస్కూల్లో కన్వీనర్ ఆర్.గోపాలరావు ఆధ్వర్యంలో గురుదేవోభవ అనే అంశంపై పోటీలు నిర్వహించారు. 50 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. నవంబర్ 23 సత్యసాయి బాబా జయంతి నాడు విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. స్కూల్ చైర్మన్ దక్షిణ కృష్ణమూర్తిరెడ్డి, కెపియు, రోజారమణి, సునీత, పద్మజ, తదితరులు పాల్గొన్నారు. ఎం.తోటూరు సత్యసాయి స్కూల్లో కూడా 8 నుంచి 10 తరగతుల విద్యార్థులు 75 మంది పోటీల్లో పాల్గొన్నారు. సుబ్బారావు, సంధ్యారాణి పోటీలు నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ ఎస్.కృష్ణమూర్తి అభినందించారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

ఇటీవల జరిగిన పాఠశాల క్రీడా పోటీల్లో మండల స్థాయిలో, టెక్కలి డివిజన్‌స్థాయిలో, జిల్లాస్థాయిలో పురుషోత్తపురం ఏపి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ శివప్రసాద్ చెప్పారు. స్కిప్పింగ్ విభాగంలో ఏ.గణేష్, సుధీర్, బ్యాడ్మింటన్ విభాగంలో కీర్తిప్రసన్న, రగ్బీ విభాగంలో వేదిక ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ సురేష్, పాఠశాల కమిటీ చైర్మన్ అశోక్‌కుమార్, వైస్‌చైర్మన్ అనూష, ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్ తదితరులు అభినందించారు.

## ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష శిబిరంలో పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎం.పూర్ణచంద్రుడు, జిల్లా సభ్యులు దద్ద గిరీష్, 23వ వార్డు ఇన్‌ఛార్జ్ సంతోష్ రథో, దూసి మధు, నందేష్, నాయక్, దిలీప్, రాజా, హరి, తలగాన కేశవరావు, బెండి రాజారావు, కె.మధు, తదితరులు పాల్గొన్నారు.

## 'పద్మ'కుమార్‌ల ఇంట వికసించిన బ్రహ్మకమలం

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



స్థానిక దాసన్నపేట కోదండరామ ఆలయ అర్చకులు పద్మకుమార్ ఆచార్యుల ఇంట బ్రహ్మకమలం పువ్వు వికసించింది. అరుదైన ఈ జాతిపువ్వు ఈ సీజన్‌లో రాత్రిపూట వికసిస్తూ పగలుపూట ముడుచుకొని ఉంటుంది. కేవలం ఆరు నెలల పాటు ఈ బ్రహ్మకమలం పూస్తుంది. వేద పండితులు రాంప్రసాద్ సిద్ధాంతి గోర్లవీధిలో గల పద్మకుమార్ నివాసంలో ఉన్న బ్రహ్మకమలం పరిశీలించి కొంత మందికే ఇటువంటి అదృష్టం వరిస్తుందని తెలియజేశారు.

## నాభూమి-నాదేశం ప్రతిజ్ఞ

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



మండలం ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నా భూమి నా దేశం ప్రతిజ్ఞ నిర్వహించారు. హెచ్ఎం ఎస్.విశ్వనాథం ఆధ్వర్యంలో ఉదయం ప్రార్ధన సమయంలో జాతీయ జెండాతో విద్యార్థులు ప్రతిజ్ఞ నిర్వహించారు. అలాగే శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో స్కూల్ చైర్మన్ దక్షిణ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సర్టిఫికేట్ అందజేశారు.

## వ్యాపారవేత్త ఆత్మహత్య



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

ప్రముఖ వ్యాపారవేత్త ప్రత్తి రాజేష్ (49) ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు టౌన్ ఎస్సై కె.గోవిందరావు చెప్పారు. బస్టాండ్‌లో మణిగోపాల్ ఎంటర్‌ప్రైజెస్ అనే ఫర్నీచర్ షాపును నిర్వహిస్తున్నారు. గత కొంత కాలంగా అప్పులబాధతో సతమతమవుతున్నట్లు తెలిసింది. మృతునికి భార్య సునీత, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని క్లూస్‌టీం పరిశీలించాక పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబీకులకు అప్పగించారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అర్హత ఉన్నా పించను ఇవ్వడం లేదు

ఆమదాలవలస, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



ఆమదాలవలస మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 49 వినతులు అందజేశారు. మండలంలో దూసి గ్రామ పంచాయతీ నెల్లిమెట్ట గ్రామానికి చెందిన మొదలవలస మల్లేశ్వరరావు అర్హత ఉన్నా తనకు వైఎస్సార్ వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని వినతి అందజేశారు. వృద్ధాప్య పింఛను కోసం దూసి గ్రామ సచివాలయానికి దరఖాస్తు చేయగా ఎటువంటి కారణాలు చూపకుండానే గ్రామ సచివాలయం సిబ్బంది తమ కంప్యూటర్‌లో రిజెక్ట్ చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛనుకు సంబంధించి తన ఆధార్‌కార్డులో స్కూల్‌లో ఇచ్చిన స్టడీ ఆధారంగా వివరాలు నమోదు చేయించి దరఖాస్తు చేస్తే తిరస్కరణ చేస్తున్నారని తెలిపారు. గ్రామ సచివాలయ సిబ్బందిపై తగు విచారణ జరిపి పింఛను మంజూరు చేయాలని కోరారు. దీంతో పాటు పింఛన్లు కోసం 12, భూమి సమస్యల కోసం 14, హౌసింగ్ బిల్లులు మంజూరు చేయాలని 7, విద్యాశాఖకు 2, పంచాయతీరాజ్‌కు 5, ఎలక్ట్రికల్, వ్యవసాయశాఖలకు సంబంధించి మొత్తం 49 వ్యక్తిగత వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ గణపతి, జెడ్పీ సీఈఓ వెంకట్రామన్, ఎంపీడీఓ తిప్పేస్వామి, డిఎస్పీ శృతి, ఆర్‌డిఓ శాంతి, తహశీల్దార్ గణపతిరావు, ఎంపిడిఓ ఎస్.వాసుదేవరావు, సర్వశిక్ష అభియాన్ పీఓ జయప్రకాష్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న సైకో సిఎం జగన్



### జిల్లా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కూన

ఆమదాలవలస, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ ఇంటికి పంపించాలని జిల్లా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షకు మద్దతుగా యాదవులతో నాగళ్ల మురళీధర్ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై ఎండగడుతున్న టీడీపీ నాయకులను అక్రమ అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జగన్‌రెడ్డి పాలన ఉందని అన్నారు. క్యాబినెట్ ఆమోదాన్ని శాసనసభ తీర్మానాన్ని కాదని చంద్రబాబు ముద్దాయిని చేసి అరెస్ట్ చేశారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని రాక్షస పాలన ఏపీలో కొనసాగుతుందన్నారు. టీడీపీలో జనాదరణ చూసి ఓర్వలేక రాజకీయ కక్షతో పాలన కొనసాగిస్తున్న జగన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాగళ్ల మురళీ, మాజీ ఎమ్మెల్యే పీరుకట్ల విశ్వప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, గొండు రమణమూర్తి, దవళ అప్పలనాయుడు, యాదవులు పాల్గొన్నారు.

## దేశభక్తిని పెంపొందించే మేరీ మాటి మేరా దేశ్

నరసన్నపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



నరసన్నపేట మండలం సత్యవరం గ్రామ జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రభుత్వ ఆదేశాల మేరకు మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి ఇంటి నుంచి మట్టిని తెచ్చి కుండలో వేయడం జరిగింది. పిల్లలందరిచే ర్యాలీని నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పిల్లల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా ఉపన్యసించారు.

## స్వామినాధన్‌కి ఆదిత్య కళాశాల విద్యార్థులు ఘన నివాళి

మందస, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



ఆదిత్య కళాశాల మందస బాలిగాంలో హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాధన్ గురువారం స్వర్గస్తులైనారు. ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ కళాశాల విద్యార్థులు స్వామినాధన్ పేరుతో వినూత్నంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల ప్రిన్సిపాల్ బొంగి ప్రవీణ్, ప్రసాద్ పాల్గొన్నారు. విద్యార్థులకు స్వామినాధన్ చేసిన గొప్ప ప్రయోగాల గురించి , సిద్దాంతాల గురించి ఆయన పరిశోధనలు గురించి ప్రపంచ దేశాలకు ఆహార కొరత లేకుండా ఈనాటి పరిస్థితులు ఉన్నాయంటే దీనికి కారణం ఆయన నిరంతర పరిశోధనలు ఎంతో దోహదపడ్డాయి. కావున భారత ప్రభుత్వం ఆయనకు రాబోయే రోజుల్లో భారతరత్నతో సత్కరించాలని దీనికి ప్రతి ఒక్కరు ఆయనకు మద్ధతుగా నిలవాలని తెలిపారు.

## రాష్ట్ర క్రీడా పోటీలకు ఆదర్శ విద్యార్థులు ఎంపిక

బూర్జ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు బూర్జ మండలం ఓ.వి.పేట ఆదర్శ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు తెలిపారు. చెస్‌పోటీల్లో బి.దేనుక, టాప్ టెన్నిస్ పోటీలకు చింతాడ అనన్యశ్రీ ఎంపికయ్యారు. బుధవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజీ స్టేడియంలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో అండర్ 17 జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజేతలకు ఎంపీపీ కర్నేన దీప, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, సొసైటీ అధ్యక్షులు బగాది నారాయణమూర్తి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ చింతాడ కృష్ణారావు, పీఈటీ ఉపాధ్యాయులు, స్థానిక పెద్దలు అభినందించారు.

## విద్యార్థులకు మంచి భోజనం అందించాలి : ఎంపీపీ కర్నేన దీప

బూర్జ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అందించే భోజనాల్లో ఏ మాత్రం రుచిగా లేకపోయినా, నాణ్యత కొరవడిన, మెనూ పాటించకపోయినా ఉపేక్షించేది లేదని ఎంపీపీ కర్నేనా దీప హెచ్చరించారు. శుక్రవారం కొల్లివలస కస్తూర్బా గాంధీ విద్యాలయం, పాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కెజిబివి విద్యార్థులతో పాటు సహపంక్తి భోజనం చేసి స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులందరూ నిరుపేదలేనని వారి పట్ల నిర్లక్ష్యం చేయరాదని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులను తమ పిల్లలుగా భావించి విద్యను బోధించాలన్నారు. పిల్లలను బాధించకుండా, వేధించకుండా ఆటపాటలతో విద్యాబోధన చేసి వారిని ఆకట్టుకోవాలని సూచించారు. ఆమెతో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

## గోవిందపురంలో నా దేశం-నాభూమి ర్యాలీ

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం గోవిందపురం పంచాయతీలో శుక్రవారం నాదేశం నా భూమి కార్యక్రమం జరిగింది. ముందుగా గ్రామ పంచాయతీ ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి ఆధ్వర్యంలో మేరా దేశ్ మేరా మట్టి నినాదంతో ఇంటింటికి వెళ్లి మట్టి, బియ్యం సేకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ ప్రేమలీల, ఈఓపిఆర్‌డి గోపాలరావు హాజరై ఇంటింటి మట్టి.. బియ్యం సేకరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెంటయ్య, వైసీపీ సచివాలయం కన్వీనర్ రెయ్యి ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శులు ఢిల్లేశ్వరరావు, వాసు, చిన్నారావు, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, వాలంటీర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ వీరన్నపాల్గొన్నారు.

## నేడు మరువాడలో ఉచిత కంటి వైద్యశిబిరం

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం తీర ప్రాంతానికి చెందిన మరువాడ గ్రామంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఉదయం 9 గంటలకు స్థానిక పాఠశాలలో జరగనున్న ఈ శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులతో కంటి పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తారని పేర్కొన్నారు.



## గోవిందపురంలో కాఫీవిత్ క్లాప్‌మిత్ర

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం గోవిందపురం పంచాయతీలో శుక్రవారం క్లాప్ మిత్రలతో కాఫీ కార్యక్రమంను సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రేమలీల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పంచాయతీ పరిధిలోని క్లాప్ మిత్రలను సన్మానం చేసి వారితో కలిసి కాఫీ తాగుతూ వారిని సమాజంలో అందరితో పాటు గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెంటయ్య, వైసీపీ సచివాలయం కన్వీనర్ ఆర్.ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శులు ఢిల్లేశ్వరరావు, వాసు, చిన్నారావు, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, వాలంటీర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ వీరన్న పాల్గొన్నారు.

## అగ్రి బిజినెస్ పోర్ట్ పోలియోను విస్తరించిన క్రిస్టల్ క్రాప్

ఎల్.ఎన్.పేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్అండ్ డి ఆధారిత పంటల రక్షణ తయారీ మరియు మార్కెటింగ్ కంపెనీలలో ఒకటైన క్రిస్టల్ ప్రొటెక్షన్ లిమిటెడ్, కోహినూర్ సీడ్స్‌కు చెందిన సదానంద్ కాటన్ సీడ్స్ వ్యాపారాన్ని వ్యూహాత్మకంగా కొనుగోలు చేయడంతో పత్తి విత్తనాల పోర్ట్ పోలియోను బలోపేతం చేసింది. పత్తి విత్తనాల వ్యాపారంలో వాటాదారులకు సమగ్రమైన, వినూత్న, ప్రగతిశీల పరిష్కారాలను అందించాలనే క్రిస్టల్ లక్ష్యాన్ని ఈ విలీనం మరింతగా పెంచుతుంది. ఆవిష్కరణలు మరియు నాణ్యతపై నిరంతర నిబద్ధతతో, క్రిస్టల్ క్రాప్స్ దేశవ్యాప్తంగా రైతులకు వ్యవసాయ ఉత్పాదకత మరియు పంట దిగుబడిని పెంచడంలో తన అంకితభావాన్ని స్థిరంగా ప్రదర్శిస్తుంది.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

వీరఘట్టం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వీరఘట్టం బాలురు హైస్కూల్ నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సుంబుర పీడీ ఎస్.ఉమామహేశ్వరరావులు శుక్రవారం విలేకర్లకు తెలిపారు. జిల్లా కేంద్రంలో 17 సంవత్సరాల గ్రూపుకు చెందిన 1500 మీటర్ల పరుగు పందెంలో తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి.సంజన జిల్లాలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక అయిందన్నారు. అలాగే 9వ తరగతి చదువుతున్న మరో విద్యార్థి ఎం.పవన్ మూడు కిలోమీటర్ల పరుగు పందెంలో జిల్లా ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. వీరిద్దరూ నవంబర్ నెలలో పలాసదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారని వారు వివరించారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

వంగర, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యసేవలు అందించాలనే ధ్యేయంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలు చేయడం జరిగింది. ఈ మేరకు మద్దువలస గ్రామ సచివాలయం పరిధిలోని మద్దువలస గ్రామంలో జగనన్న సురక్ష సర్వేలో భాగంగా శుక్రవారం హెల్త్ అసిస్టెంట్ సాసబిల్లి మురళీకృష్ణ, ఎఎన్ఎం ఈశ్వరమ్మ, ఎంఎల్‌హెచ్‌పి రెడ్డి మౌనిక శుక్రవారం గ్రామంలో జగనన్న సురక్ష సర్వే చేపట్టారు. ఇంటింటి సర్వే జరిపి ఎటువంటి ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న విషయాలకు సంబంధించి వివరాలు నమోదు చేశారు. అలాగే 18వ తేదీన మద్దువలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో 7 రకాల వైద్యసేవలు అందించడం జరుగుతుందని వారన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త లక్ష్మి, గ్రామ వాలంటీర్లు బూరడ సీతాలక్ష్మి, బూరాడ రాణి, బలంగ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : డీఎస్పీ కళ్యాణ్ చక్రవర్తి

రాజాం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



రాజాంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ కెమెరాలు పెట్టడం వల్ల నిందితులను తక్కువ సమయంలో ఛేధించవచ్చని డిఎస్పీ కళ్యాణ్‌చక్రవర్తి తెలిపారు. పట్టణ వాసులు ఎవరైనా సుధీర్ఘంగా దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం అందించి లాకింగ్ సిస్టం కెమెరాను అమర్చుకోవాల్సిందిగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐ రవికుమార్, ఎస్సై రవికిరణ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులు

వంగర, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

ఈ నెల 30 నుంచి మండలంలోని గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులు జరుపుతున్నట్లు ఎంపిడిఓ హెచ్.శశిభూషణరావు తెలిపారు. గ్రామాల్లో రెండు టీంలుగా వైద్యులు పాల్గొంటున్నట్లు చెప్పారు. నేటి నుంచి అక్టోబర్ 28 వరకు వైద్యులతో గ్రామాల్లో మెడికల్ క్యాంపులు జరుగుతాయన్నారు. మండలంలో గల వంగర, అరసాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన నలుగురు వైద్యులు రెండు టీంలుగా గ్రామాల్లోకి వెళ్లి జగనన్న సురక్షలో భాగంగా ఆరోగ్య క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. 30న మండలంలో గల వీవీ ఆర్పేట పంచాయతీలో, అక్టోబర్ 3న అరసాడ, 4న రాజుల గుమ్మాడ, 5న బాగింపేట, 6న కొప్పరవలస, 7న శ్రీహరిపురం, 9న తలగాం, 10న కింజంగి, 11న కొప్పర, 12న కోనంగిపాడు, 13న శివ్వాం, 16న పాత మరువాడే, 17న మద్దివలస, 18న మద్దువలస, 19న ఎం.సీతారాంపురం, 20న ఓనేమగ్గూరు గ్రామాల్లో ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుపనున్నారు. అదే విధంగా 21న సంగాం, 28న కొండ చాకరాపల్లి గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించనున్నారు. ఈ మెడికల్ క్యాంపుల్లో వైద్యాధికారులు సిహెచ్.జ్యోతి, దయానా, బి.సౌమ్య, కె.ఈశ్వరరావులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు తదితర వాటిని నిర్వహించనున్నట్లు శశిభూషణరావు వివరించారు.

## నా మట్టి-నా దేశం పేరుతో విద్యార్థులతో భారీ ర్యాలీ

సంతకవిటి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందరాడలో శుక్రవారం ఆజాధికా అమృత్ మహోత్సవంలో భాగంగా మేరామట్టి-మేరా దేశ్, నా మట్టి నాదేశం పేరుతో విద్యార్థులతో భారీ ర్యాలీని హెచ్ఎం ఉరిటి రవిశంకర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా నేల తల్లికి నమస్కారం చేసి అమరవీరులకు వందనం చేసి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అమరవీరులు చేసిన దేశసేవను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరు కూడా దేశభక్తిని కలిగి ఉండాలని దేశానికి సేవ చేయాలని ఎవరికి వారే పరిశుభ్రతను పాటించాలని, స్వచ్ఛతను పాటించాలని దేశ ఉన్నతికి పాటు పడాలని వివరించారు. గ్రామ వీధుల్లో విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గడే అప్పలనాయుడు, పల్లి గౌరీనాయుడు, షేక్ జాఫర్, పోతురాజు సీతారాం, గెడ్డపు పాపారావు, రాకోటి శ్రీనివాసరావు, ఎస్.వెంకటరమణ, కూన కుమారి, జక్క ఆనంద్‌కుమార్, బి.నాగభూషణరావు, కెంబూరు ప్రతాప్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరా ద్వారా జగనన్న భూసర్వే

మెళియాపుట్టి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని పెద్ద పద్మాపురం గ్రామంలో శుక్రవారం డ్రోన్ కెమెరా ద్వారా జగనన్న భూసర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనాటి కార్యక్రమానికి మండల వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షులు బైపోతు తేజారావు, స్థానిక ఎంపీటీసీ ప్రతినిధి ఉర్లాన ఋషి, స్థానిక సర్పంచ్ ప్రతినిధి శ్రీధర్, వార్డు మెంబర్లు నూకయ్య, శంకర్, ధనుంజయ, సోమేష్, కె.ధర్మారావు, డి.రాజు, కోటేష్, జల్మాన చిరంజీవులు, శంకర్, మండల తహశీల్దార్, మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, వైసీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరి ఆరోగ్యం సురక్షం

పాతపట్నం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసనసభ్యురాలు క్యాంపు కార్యాలయంలో బైదలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సిబ్బంది ఎమ్మెల్యే రెడ్డి శాంతిని కలిసి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ ఆరోగ్య భరోసా కల్పించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఈ నెల 30న ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ నెల 15 నుంచి గ్రామ సచివాలయ వాలంటీర్లు తమ పరిధిలోని అన్ని కుటుంబాలకు వెళ్ల ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి ఎఎన్ఎంలు, క్లస్టర్ హెల్త్ ఆఫీసర్లకు సమాచారం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ సమాచారం ఆధారంగా ఎఎన్ఎంలు, సిహెచ్ఓలు ఈ నెల 16 నుంచి ఇంటింటికి వచ్చి బాధితులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అదే గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్యం అందిస్తారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రిలే నిరాహారదీక్షలో నియోజకవర్గ ఎస్సీ సెల్ సభ్యులు

పాతపట్నం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై కక్ష సాధింపులో భాగంగా ఎటువంటి సాక్షాలు లేనప్పటికి జగన్మోహన్‌రెడ్డి పార్టీ కుట్రలో భాగంగా అన్యాయంగా అరెస్ట్ చేసిన తీరును వ్యతిరేకిస్తూ బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహారదీక్షలో నియోజకవర్గ ఎస్సీ సెల్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని వారి యొక్క నిరసనను వ్యక్తం చేశారు.

## రౌర్కెలా ఎక్స్‌ప్రెస్ తాత్కాలికంగా నిలిపివేత

పాతపట్నం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

ఒడిశా నుంచి ఆంధ్రా ప్రాంతానికి నడుస్తున్న రౌర్కెలా ఎక్స్‌ప్రెస్‌ను తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు రైల్వే శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 29 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు ఇది నిలిచిపోతుందని పేర్కొన్నారు. రైల్వేలైన్ అభివృద్ధి పనుల్లో భాగంగా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. పాతపట్నం రైలు నిలయం నుంచి గుణుపూర్ వెళ్లే ప్రయాణీకులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

### నేటి నుంచి రాజ్యరాణి రైలు రద్దు...

చక్రధర్‌పూర్ డివిజన్ ప్రాంతంలో ట్రాక్ మెయింటెనెన్స్ పనులు కారణంగా పలు రైళ్లను దర్దు చేశారు. దీంతో రౌర్కెలా-గుణుపూర్ మధ్య రాకపోకలు సాగిస్తున్న రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ రైలు నేటి నుంచి అక్టోబర్ 15 తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

పాతపట్నం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల పాతపట్నం విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ద్వారా నిర్వహించబడుతున్న రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఆర్.వి.కృష్ణతార తెలిపారు. అండర్ 17 త్రోబాల్ విభాగంలో యు.రాజ్యలక్ష్మి అదే విధంగా రగ్బీకు అండర్ 14లో నలుగురు, అండర్ 17లో నలుగు, నెట్‌బాల్‌కు ముగ్గురు విద్యార్థులు, సాఫ్ట్ టెన్నిస్‌కు ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపాల్ మరియు వైస్‌ప్రిన్సిపాల్ వి.అర్చన, పి.డి.ఎన్.దుర్గమ్మ, పి.ఈ.టి ఎస్.త్రివేణి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## దొంగతనం కేసులో నిందితుడుని పట్టుకున్న పోలీసులు

రాజాం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



స్థానిక వాసవి నగర్‌లో గత వారంలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేధించి నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడు శ్రీకాకుళంజిల్లా కరజాడ గ్రామానికి చెందిన బలగ హరిబాబు (31) గుర్తించారు. నిందితుడి నుంచి సుమారు 241 గ్రాముల బంగారాన్ని, 50వేల రూపాయల సొమ్మును, తన మోటార్ బైక్‌లను, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఇంకా నిందితుడు నుంచి నాలుగు బంగారం గాజులను ఒక హారాన్ని విశాఖపట్నంలో గల ఐఎఫ్ఎల్ గోల్డ్ లోన్ కంపెనీలో తాకట్టు పెట్టినట్లు తెలిసి, ఆ సొత్తును త్వరలో రికవరీ చేస్తామని చెప్పడం జరిగింది. హరిబాబు ఢిల్లీలో గుర్గామ్ యూనివర్శిటీలో ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పొంది జల్సాలకు అలవాటు పడి చాలా చోట్ల దొంగతనాలు చేసి చివరకు రాజాం ప్రాంతాన్ని ఎంచుకుని దొంగతనం చేస్తూ పట్టుబడ్డాడు. నిందితుడిని అరెస్ట్ చేసి అదుపులో తీసుకుని రిమాండ్‌కు పంపుతున్నట్లు డిఎస్పి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సిఐ కె.రవికుమార్, ఎస్సై రవికిరణ్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

30-09Pg10exHMNWJQE:Layout 1 1/1/02 6:33 AM Page 1



# వన్డేవరల్డ్‌కప్‌తో ఆర్థికవ్యవస్థకు 13వేల కోట్ల రాబడి




న్యూఢిల్లీ: భారత్‌లో అక్టోబరు ఐదునుంచి ప్రపంచకప్ ప్రారంభం అవుతుంటే ఈ మెగా టోర్నీ నిర్వహణ వల్ల భారత క్రికెట్‌మండలికి నష్టం వస్తుంటే భారత్‌లోని టోర్నీ మార్కెట్‌కు మాత్రం వేలకోట్లు లాభం వస్తోందని తెలుస్తోంది. వన్డే వరల్డ్‌కప్ 2023కి ఆతిథ్యంకోసం సుమారు రెండువేల కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఇందులో రూ.1500 కోట్లను బిసిసిఐ భరిస్తుంది. హోస్టింగ్ ఫీజురూపంలోరూ.200 కోట్లనుసైతం బిసిసిఐ ఐసిసికి చెల్లిస్తుంది. అంతేకాకుండా భారత ప్రభుత్వానికిరూ.936 కోట్ల రూపాయలు పన్నులురూపంలో చెల్లించాలి. టికెట్లఅమ్మకాలు, ప్రసార హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు తదితరరూపాల్లో బిసిసిఐకి ఆదాయం సమకూరుతుంది. అయినా బిసిసిఐకి భారీగానే నష్టం వాటిల్లనుంది.

వరల్డ్‌కప్ నిర్వహణద్వారా బోర్డుకువచ్చే నష్టం రూ.955 కోట్లు అని అంచనా. దీనితో పన్ను మినహాయించాలని బిసిసిఐ ప్రభుత్వాన్ని కోరనున్నది. ప్రపంచకప్ ద్వారా భారత ఆర్థికవ్యవస్థకు రూ.13,500 కోట్లు ప్రయోజనం కలుగుతుందని బిక్యూప్రైమ్ రిపోర్ట్ నివేదిక విడుదలచేసింది. మ్యాచ్‌లుచూసేందుకు విదేశాలనుంచి కూడా ఫ్యాన్స్ వస్తున్నారు. విమాన టికెట్లు, హోటల్‌గదులు, క్రికెట్ మ్యాచ్‌ల టికెట్లు రూపంలో భారీ ఆదాయం వస్తోంది. విమానయానం, ఆతిథ్యరంగాలకు భలే గిరాకీ ఏర్పడింది. వీటన్నింటివల్ల భారత ఆర్థిక వ్యవస్థకు 13,500 కోట్లు లాభం కలుగుతుందని అంచనా.

భారత్‌లో పర్యాటకంపైనే 5705 కోట్లవరకూ విదేశీ ఫ్యాన్స్‌నుంచి రాబడులు అందుతాయని అంచనా. 2015లోప్రపంచకప్‌కి ఆస్ట్రేలియా న్యూజిలాండ్‌లు ఆతిథ్యం ఇస్తే ఆదేశాల ఆర్థికవ్యవస్థకు 347 మిలియన్ డాలర్లమేర లబ్ధికలిగింది. 2019లో ఆతిథ్యం ఇచ్చిన ఇంగ్లండ్ మార్కెట్‌కు 447.8 మిలియన్ డాలర్ల లబ్ధిచేకూరింది. మార్కెట్‌కు ఏకంగా 1.6 బిలియన్ డాలర్లమేర ప్రయోజనం ఉందని అంచనావేసింది.



## ఆసియా క్రీడలకు బయలుదేరిన క్రికెట్‌టీమ్

హ్యాంగ్జౌ: చైనాలోని హ్యాంగ్జౌనగరంలో జరకుగుతున్న ఆసియా క్రీడల్లో పురుషుల క్రికెట్ జట్టు రెడీ అవుతోంది. రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలోని భారత పురుషుల క్రికెట్‌జట్టు చైనాలోని హ్యాంగ్జౌ నగరానికి చేరుకుంది. ఇప్పటికే ఈ క్రీడల్లో హర్మన్‌ప్రీత్‌కౌర్ ఆధ్వర్యంలోని మహిళల జట్టు గోల్డ్‌సాధించింది. ఇతర క్రీడల్లోకూడా భారీ క్రీడాకారులు పతకాలనుసాధిస్తున్నారు. ఆసియా క్రీడల్లో చాలా ఏళ్ల తర్వాత క్రికెట్‌ను మళ్లీచేర్చారు. మహిళల జట్టు పూర్తిస్థాయి జట్టును పంపిచ్చడంతో ఆ జట్టు గోల్డ్ కొట్టింది. ఇక గైక్వాడ్ ఆధ్వర్యంలోని ద్వితీయశ్రేణి జట్టును బిసిసిఐ ఏసియన్‌గేమ్స్ కనఓసం ఎంపిక చేసింది. జాతీయ క్రికెట్ అకాడమీ చీఫ్ వివిఎస్ లక్ష్మణ్ ఈ జట్టుకు హెడ్‌కోచ్‌గా ఉన్నాడు. ఐసిసి ర్యాంకింగ్స్ తో ఈటోర్నీలో భారత జట్టు నేరుగా క్వార్టర్స్ కు అర్హత సాధించింది. భారత్‌తోపాటు పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లు కూడా క్వార్టర్‌ఫైనల్స్ కు చేరాయి. గ్రూప్‌దశ మ్యాచ్‌లు అక్టోబరు రెండుతో ముగుస్తాయి. భారత్ తన తొలిమ్యాచ్‌ను అక్టోబరు 3న ఆడనుంది. ప్రత్యర్థి ఎవరనేది ఇంకా డిసైడ్‌కాలేదు. టి20 ఫార్మాట్‌లో పోరు జరుగుతుంది. ఈమ్యాచ్ గెలిస్తే భారత్ సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. అక్టోబరు ఆరున సెఫైనల్, ఫైనల్‌మ్యాచ్ అక్టోబరు ఏడున జరుగుతుంది. ఈమ్యాచ్ గెలిచిన జట్టు స్వర్ణపతకం సాధిస్తుంది. రన్నరప్ టీమ్‌కు రజతపతకం దక్కుతుంది. మూడోప్లేస్‌కోసం జరిగే మ్యాచ్‌లో విజేతగా నిలిచిన జట్టుకు కాంస్యపతకం లభిస్తుంది. జట్టులో రుతురాజ్‌గైక్వాడ్, యశస్విజైస్వాల్, రాహుల్‌త్రిపాఠి, రింకూసింగ్, తిలక్‌వర్మ,జితేష్‌శర్మ, వాషింగ్టన్‌సుందర్, షాబాజ్ అహ్మద్; రవిబిష్ణోయ్, ఆవేశ్‌ఖాన్, అర్షదీప్‌సింగ్; ముకేశ్‌కుమార్, శివంమావి, శివందూబే, ప్రభ్‌సిమ్రన్ సింగ్ లు జట్టుసభ్యులుగా ఎంపికయ్యారు.



## తొలిమ్యాచ్‌కు ఆసీస్ కెప్టెన్ దూరం?

అహ్మదాబాద్: గతప్రపంచకప్‌కు రన్నరప్‌లుగా నిలిచిన న్యూజిలాండ్‌కు ఈ ప్రపంచకప్ ఆరంభంలో షాక్ తగిలింది. అహ్మదాబాద్‌లో జరిగే వరల్డ్‌కప్ తొలిమ్యాచ్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఆడటంలేదని తేలింది. ఈ ఏడాదిజరిగిన ఐపిఎల్ తొలిమ్యాచ్‌లోనే బౌండరీవద్ద విలియమ్సన్ గాయపడిన సంగతి తెలిసిందే. ఈగాయం వల్ల ఇప్పటివరకూ విలియమ్సన్ పెద్దగా క్రికెట్ ఆడలేదు. మళ్లీగ్రౌండ్‌లోకి వచ్చిన ఆతడిని ప్రపంచకప్ కోసం ఎంపికచేసారు. గత వరల్డ్‌కప్‌లో ఫైనల్ వరకూవెళ్లిన కివీస్ ఇంగ్లండ్‌చేతిలో ఓటమి చెందింది. ఆమ్యాచ్ సూపర్ ఓవర్‌కూడా డ్రా కావడంతో ఎక్కువ బౌండరీలు కొట్టిన జట్టును విజేతగా ప్రకటించారు. ఈసారి కూడా ఈ రెండుజట్లమధ్యనే పోటీ ఆరంభం అవుతోంది. ఇలా ఒక టీమ్ పర్మనెంట్ కెప్టెన్ గతంలో వరల్డ్‌కప్‌లో తొలతిమ్యాచ్‌ను మిస్ అయినపుడు అదే కెప్టెన్ చివరికి ట్రోఫీ నెగ్గాని ఫ్యాన్స్ కామెంట్లు పెడుతు న్నారు. 2015లో అప్పటి ఆసీస్‌కెప్టెన్ మైకేల్‌క్లార్క్ ఆ ఏడాది వరల్డ్ కప్‌తొలిమ్యాచ్ మిస్ అయ్యాడు. చివరకు ఆతని కెప్టెన్సీ లో ఆసీస్ ఆ వరల్డ్‌కప్ ట్రోఫీ ఆడింది. ఇదే విషయం చెపుతున్న అభిమానులు ఈసారి ఆ సెంటిమెంట్ వర్కవుట్ అవుతుందని చెపుతున్నారు.

## ప్రపంచకప్ కామెంటేటర్లనుప్రకటించిన ఐసిసి



దుబాయి: భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు అంతర్జాతీయ క్రికెట్‌మండలి వ్యాఖ్యాతల పేర్లను ప్రకటించింది. 31 మంది సభ్యులతోకూడిన వ్యాఖ్యాతల వివరాలను శుక్రవారంప్రకటించింది. ఈప్యానెల్‌లోభారత్; ఆస్ట్రేలియా, పాకిస్థాన్, న్యూజిలాండ్ దేశాలకు చెందిన దిగ్గజ ఆటగాళ్లు ఉన్నారు. భారత్‌నుంచి ఆరుగురికి మాత్రమే ఈసారి ఛాన్స్ లభించింది. టీమిండియా దిగ్గజ క్రికెటర్లు రవిశాస్త్రి, సునీల్ గవాస్కర్‌లతోపాటు దినేశ్‌కార్తీక్, సంజయ్ మంజ్రేకర్, అంజుమ్ చోప్రా, హర్షాభోగ్లే ప్రపంచకప్ వ్యాఖ్యాతల జాబితాలో ఉన్నారు.

టీమిండియా మాజీ ఓపెనర్ బిజెపి ఎంపి గౌతమ్ గంభీర్‌కు క్యామెంట్రీ ప్యానెల్ ఛాన్స్ రాలేదు. న్యూజిలాండ్‌నుంచి ఇయాన్ స్మిత్, సౌమన్ డౌల్, కేటీ మార్టిన్‌లకు ఛాన్స్‌వస్తే ఇంగ్లండ్‌నుంచి ఇయాన్‌మోర్గాన్, నాసర్ హుస్సేన్, మైఖేల్ ఆథర్టన్, మార్క్ నికొలస్; ఇయాన్ వర్డ్ ఉన్నారు. పాకిస్థాన్‌నుంచి రమీజ్‌రాజా వకార్‌యూనిస్ అథర్ ఆలీఖాన్, వెస్టిండీస్‌నుంచి ఇయాన్ బిషప్, శామ్యూల్‌బద్రి, దక్షిణాఫ్రికానుంచి షాన్ పోలాక్, కస్తూరినాయుడు, నటాలీ జెర్మనోస్; జింబాబ్వేనుంచి ఎంపులలో ఎంబాంగ్వా, శ్రీలంకనుంచి రెసల్ ఆర్నాల్డ్ కామెంట్రీ జాబితాలో చేరారు. వార్మప్ మ్యాచ్‌లనుంచే బాధ్యతలు స్వీకరించనున్నారు. ఐదునుంచి మెగా టోర్నీ షురూ అవుతుంటే తొలిమ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్‌లు తలపడుతున్నాయి.

## బంగ్లా క్రికెటర్లమధ్య రాజుకున్న చిచ్చు



ఢాకా: వన్డే వరల్డ్‌కప్ పుణ్యమా అని క్రికెటర్లమధ్యకూడా గొడవలు పెరిగిపోతున్నాయి. బంగ్లా జట్టులో ఇదే జరుగుతోంది. ఆ టీమ్ వెటరన్ బ్యాటర్ తమీమ్ ఇక్బాల్, కెప్టెన్ షకీబల్ హాసన్‌లమధ్య ఉప్పునిప్పుగా వ్యవహారం కొనసాగుతోంది. ఆసియాకప్‌కు కొన్నిరోజుల ముందే జట్టు కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పిన తమీమ్ క్రరికెట్‌నుంచి కూడారిటైర్మెంట్ తీసుకున్నాడు. తమీమ్ మళ్లీ యూటర్న్ తీసుకుని ఆసియాకప్ ఆడకపోయినా ప్రపంచకప్‌లో ఆడతాడని అంతా భావించారు. అయితే టోర్నీలో కేవలం నాలుగైదు మ్యాచ్‌లే ఆడతానని తమీమ్ ఆఫర్ ఇచ్చాడట. దీనితో షకీబల్ అసలు టీమ్‌లో తమీమ్ అక్కర్లేదని చెప్పాడట. ౦అంతేకాకుండా తమీమ్‌పై షాకింగ్ కామెంట్స్ చేసాడు.

బోర్డు అధికారులు తనను మిడిలార్డర్‌లో ఆడమన్నారని, కానీ తనకు అదిఇష్టంలేదన్నాడు. దీనిపై షకీబల్ హసన్ మాట్లాడుతూ ఇది చిన్నపిల్లల గొడవలా ఉందని, బ్యాట్‌నాది కాబట్టి నేనే ఆడతానంటున్నాడు. రోహిత్ వంటి బ్యాటర్లుకూడా ఏడోస్థానంలో మొదలై ఓపెనర్‌కువచ్చాడని గుర్తుచేసాడు. జట్టుకోసం కాకుండా వ్యక్తిగత ప్రాప కంకోసం ఆలోచిస్తే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని షకీబల్ మండిపడ్డాడు.ఇలాంటి అన్‌ఫిట్‌ప్లేయర్‌ను తీసుకెళ్లలేనని షకీబల్అన్నాడుదీనితో ఇరువురి మధ్య టఫ్‌ఫైట్ నడుస్తోంది.

## 38గంటలు ఎకానమీ క్లాస్‌లో నరకం!

### ఇంగ్లండ్ క్రికెటర్ జానీ బెయిర్‌స్టో



గువాహటి: ప్రపంచకప్‌కోసం ఇంగ్లండ్‌క్రికెట్‌జట్టు భారత్‌కు చేరింది. గువాహటి వేదికగా టీమిండియాతో వార్మప్ మ్యాచ్‌లో తలపడుతోంది. జట్టుప్రయాణంపై మాత్రం జానీ బెయిర్‌స్టో తీవ్ర అసహనం వ్యక్తంచేసాడు. దాదాపు 38 గంటల పాటు ఎకానమీక్లాస్‌లోనేప్రయాణించినట్లు వెల్లడించాడు. తనను అయోమయానికి గురిచేసిందన్నాడు. అంతా గందరగోళంగా మారింది. విమానం లోకి ప్రవేశించాక దాదాపు 38గంటలకు పైగా ప్రయాణం సాగిందని బెయిర్‌స్టో ఇన్‌స్టాస్టోరీపోస్టుచేసాడు. ఇమేజ్‌లో కెప్టెన్ జోస్ బడట్లర్, వోక్స్‌లుకూడా కనిపించారు. వారిద్దరితోపాటు ఇతరప్రయాణీకులు కూడా ఉన్నారు. తాజాగా గువాహటికి భారత్, ఇంగ్లండ్ ఆటగాళ్లు చేరుకున్నారు. శనివారం రెండుదేశాలమధ్య వార్మప్ మ్యాచ్ జరుగుతుంది. ఇంగ్లండ్ ఆటగాళ్లు మొయిన్ ఆలీ, ఆదిల్‌రషీద్, జోరూట్, బెన్‌స్టోక్స్‌తోపాటు సహాయక కోచింగ్ సిబ్బంది జట్టుకోసం కేటాయించిన బస్సులో హోటల్‌కుచేరారు. ఇంగ్లండ్ జట్టులో జోస్ బట్లర్, మొయిన్ ఆలీ, గ్యాస్ ఆట్కిన్‌సన్, జానీ బెయిర్‌స్టో, హ్యారీబ్రూక్, సామ్‌కరన్, లియామ్ లివింగ్‌స్టోన్, డేవిడ్ మలన్, ఆదిల్‌రషీద్, జోరూట్, బెన్‌స్టోక్స్, రీస్‌టోప్లే, డేవిడ్‌విల్లే, మార్క్‌వుడ్, క్రిస్ వోక్స్‌లున్నారు.

# వాణిజ్యం

## గూగుల్, మెటా, ఎక్స్‌కు భారత్ షాక్!

వాషింగ్టన్, సెప్టెంబరు 29: మెటా, ఎక్స్, గూగుల్ సంస్థలకు భారత్ భారీ షాక్ ఇవ్వనుంది. త్వరలో ఆయా సంస్థల నుంచి 18శాతం ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ వసూలు చేయనున్నట్లు తెలుస్తోంది. పలు నివేదికల ప్రకారం, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్ డైరెక్ట్ టాక్స్ అండ్ కస్టమ్ విభాగం ఐజిఎస్టీ నుంచి ఒఐడిఎఆర్ సంస్థలకు ఇకపై మినహాయింపు ఇవ్వబోదని తెలుస్తోంది. అక్టోబర్ నుంచి భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న విదేశీ అడ్వటైజింగ్, క్లౌడ్ సర్వీస్, మ్యూజిక్, సబ్‌స్క్రిప్షన్ సర్వీసులు, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ సేవలందిస్తున్న ఆయా కంపెనీల నుంచి ఐజిఎస్‌టిని వసూలు చేసేందుకు కేంద్రం సిద్ధమైందంటూ ఈ అంశంలో ప్రమేయం ఉన్న ఓ సీనియర్ ప్రభుత్వ అధికారి తెలిపారు. ప్రస్తుతం ఒఐడిఎఆర్ సంస్థలు ఎలాంటి టాక్స్ చెల్లించే పనిలేదు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆయా సంస్థలకు పన్ను




నుంచి మినహాయింపులు ఇస్తున్నాయి. కేవలం బిజినెస్ టూబిజినెస్ సర్వీస్‌లు అందించే కంపెనీలు మాత్రమే టాక్స్‌లు చెల్లిస్తున్నాయి. తాజాగా పన్నుల విభాగం తీసుకున్న నిర్ణయంతో ఒఐడిఎఆర్ సంస్థ లైన మెటా, ఎక్స్, గూగుల్ వంటి సంస్థలమీద పన్నుభారం పడనుంది. ఒడిఐఆర్‌ని ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ డేటాబేస్ యాక్సెస్ అండ్ రీట్రీవల్ సర్వీసెస్ అని పిలుస్తారు. ఈ విభాగంలో సేవలందించే సంస్థలు వ్యక్తులు లేదంటే కస్టమర్లతో ఎలాంటి భౌతిక సంబంధంఉండదు. ఆన్‌లైన్ ద్వారా వినియోగదారుల అవసరాల్ని తీర్చుతాయి. గూగుల్, మెటా, ఎక్స్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా కస్టమర్ల అవసరాల్ని తీర్చే కంపెనీలు ఈ ఒఐడిఐఆర్ విభాగం కిందకే వస్తాయి.

## జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ పతనం

ముంబై, సెప్టెంబరు 29: దేశంలో అత్యంత విలువైన కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పేరుగాంచింది. అయితే జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ డీమెర్జర్ అనంతరం కంపెనీ స్టాక్ విలువ దాదాపు 11శాతం పడిపోయింది. జులై 20నుంచి చూస్తే దాదాపు లక్షా 90వేల కోట్ల మార్కెట్ విలువ ఆవిరైంది. జెఎఫ్ఎస్ డీమెర్జర్ తర్వాత పరిస్థితిని గమనిస్తూ వచ్చిన బ్రోకరేజ్ సంస్థలు, రిలయన్స్‌ప్ల సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు అన్నీ బై రేటింగ్ ఇస్తున్నాయి. కొన్నైతే ఏకంగా టార్గెట్ ప్రైస్ 3వేల వరకు చెబుతుండడం విశేషం. వీటికి తోడు క్యూఐఎ, కెకెఆర్ వంటి స్ట్రాటజిక్ ఇన్వెస్టర్స్ కూడా రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌లో వాటా దక్కించుకున్నారు. ఎడిఐఎ 600 మిలియన్ డాలర్లను రిటైల్ బిజినెస్‌లో ఇన్వెస్ట్ చేయాలని చూస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే రిలయన్స్‌పై బై రేటింగ్‌కు తాము కట్టుబడి ఉన్నట్లు నోమురా ఇండియా పేర్కొంది. 2024లో తన రెఫైనరీ బిజినెస్ ద్వారా కంపెనీకి మంచి మార్జిన్ లభిస్తున్నట్లు తెలిపింది. రిఫైనరీ మార్జిన్స్‌లో పెరుగుతున్న ప్రతి డాలర్‌కు ఎబిటా 2 శాతం, ఇపిఎస్ 5శాతం ఉండనున్నట్లు పేర్కొంది. భారీగా వృద్ధి అవకాశాలు ఉన్న కొత్త రంగాల్లోకి రిలయన్స్ అడుగుపెడుతుండడం కలిసిరానున్నట్లు ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. తద్వారా దాదాపు 15 స్థిరమైన వృద్ధితో రాబడిని పెంచుకోనున్నట్లు వెల్లడించింది. బ్రాడ్‌బ్యాండ్ బిజినెస్‌లో పెరుగుతున్న చందాదారులతో పాటు గ్యాస్‌ఉత్పత్తి కూడా వృద్ధి చెందుతున్నట్లు తన నోట్‌లోపేర్కొంది. తద్వారా మార్జిన్‌లు మరింత మెరుగుపడతాయని భావిస్తోంది. మరిన్ని కొత్త స్టోర్లను జోడించడంతో కన్జ్యూమర్ రిటైల్ బిజినెస్ కూడా బాగా వృద్ధి చెందుతున్నట్లు మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది.




## మాస్టర్ కాంపోనెంట్స్ లిస్టింగ్ అంతంతే!

ముంబై, సెప్టెంబరు 29: దేశీయ స్టాక్ మార్కెట్లో శుక్రవారం మాస్టర్ కాంపోనెంట్స్ కంపెనీ ఎంట్రీ ఇచ్చింది. అయితే షేర్ల లిస్టింగ్ చాలా మందకొడిగా జరిగింది. ఐపిఒ ధర అయిన రూ.140 కంటే స్వల్పంగా 0.28శాతం అధిక ధరకు మార్కెట్లోకి అడుగుపెట్టాయి. దీంతో మంచి లాభాలను ఆశించిన ఇన్వెస్టర్లు నిరాశకు గురయ్యారు. ఐపిఒ కోసం ఒక్కో లాట్‌లో 1000 షేర్ల చొప్పున కంపెనీ విక్రయించింది. మాస్టర్ కాంపోనెంట్స్ తన ఐపిఒ ద్వారా రూ.15.43 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించింది. ఈ ఐపిఒలో మొత్తంగా 7లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. దీనిద్వారా రూ.9.80 కోట్లను సమీకరించింది. అలాగే ఆఫర్ ఫర్ సేల్ రూపంలో 4.02 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించి రూ.563 కోట్లను సేకరించింది. ఐపిఒ ద్వారా వచ్చిన సొమ్మును కార్పొరేట్ లక్ష్యాలు, వర్కింగ్ కేపిటల్ అవసరాల కోసం వినియోగించాలని నిర్ణయించింది. కంపెనీ ప్రధానంగా మౌల్డింగ్ వ్యాపా రంలో ఉంది. ఎలక్ట్రికల్, ఇండస్ట్రియల్, మెడికల్, ఆటోమోటివ్ రంగాలఉత్పత్తులకు అవసరమైన కాంపొనెంట్స్ తయా రీ వ్యాపారంలో కంపెనీ ఉంది. ఈ రంగంలో ఇప్పటికే గట్టి పోటీ ఉన్నందున కొన్ని బ్రోకరేజీలు ఈ ఐపిఒను కొనుగోలు చేయ కుండా ఉంటే మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశాయి. అందువల్ల గ్రేమార్కెట్లో కంపెనీ షేర్లకు ఎలాంటి ప్రీమియం కూడా పలకలేదు.




## భారత్ అత్యంత విలువైన బ్రాండ్‌గా టిసిఎస్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: భారత్‌లో అత్యంత విలువైన బ్రాండ్‌గా ఐటి దిగ్గజ సంస్థ 'టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్' తన స్థానాన్ని ఈ యేడాదీ నిలబెట్టుకుంది. కంపెనీ బ్రాండ్ విలువ 43 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు మార్కెటింగ్ డేటా, అనలిటిక్స్ సంస్థ తన నివేదికలో పేర్కొంది. బిజినెస్ టెక్నాలజీ కేటగిరీలో కఠినమైన పరిస్థితులు ఉన్నప్పటికీ, టిసిఎస్ ఈ ఘనత సాధించినట్లు తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న డిజిటల్ పరివర్తనను టిసిఎస్ విజయవంతంగా సొమ్ము చేసుకుంటోందని విశ్లేషించింది. ఈ యేడాది అగ్రగామి 75 విలువైన భారతీయ బ్రాండ్‌ల విలువ 4 శాతం తగ్గి 379 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్లు మార్కెటింగ్ డేటా, అనలిటిక్స్ సంస్థ కంటార్ తన నివేదికలో పేర్కొంది. కంపెనీ విక్రయాల్లో విదేశీ అమ్మకాల వాటా గణనీయంగా ఉన్న కారణంగా టిసిఎస్, ఇన్ఫోసిస్ వంటి బ్రాండ్ల విలువ తగ్గిందని తెలిపింది. అంతర్జాతీయ విపణుల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సర్వీసెస్ ప్లాట్‌ఫామ్స్, బిజినెస్ టెక్నాలజీ రంగంలోని కంపెనీల బ్రాండ్ల విలువ పడిపోయినట్లు వెల్లడించింది. అంతర్జాతీయ ఒత్తిళ్లు, మందగమన భయాలు, భౌగోళిక రాజకీయాల అనిశ్చితులు ప్రభావం చూపినట్లు వివరించింది. ఈ యేడాది టిసిఎస్ బ్రాండ్ విలువలో 6శాతం, ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువలో 17శాతం క్షీణత నమోదైనట్లు తెలిపింది. బ్రాండ్‌లవిలువ విషయంలో భారత్ బలంగా ఉందని కూడా నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్త బ్రాండ్ల విలువలో 20శాతం క్షీణత కనిపించగా, భారత్‌లో అది నాలుగుశాతంగానే నమోదైనట్లు పేర్కొంది. కరోనా తర్వాత వచ్చిన రికవరీ ప్రభావం తగ్గినప్పటికీ, దేశీయ వినియోగం వల్ల భారత్ ఈ విషయంలో బలంగా ఉందని వివరించింది. ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో బ్రాండ్ విలువ 23శాతం పడిపోగా, భారత్‌లో మాత్రం ఇది 14శాతానికే పరిమితమైందని తెలిపింది. దేశ జిడిపి యేటా ఏడు శాతం సిఎజిఆర్ చొప్పున వృద్ధి చెందినట్లు గుర్తు చేసింది. అదే బ్రాండ్‌ల విలువ మాత్రం 19శాతం పెరిగినట్లు తెలిపింది. రాబోయే యేళ్లలో మరింత వేగవంతమైన వృద్ధి నమోదవుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. కేటగిరీల వారీగా చూస్తే టెక్నాలజీ తర్వాత వాహన రంగ బ్రాండ్ల విలువలో అత్యధికంగా 19శాతం వృద్ధి నమోదైనట్లు పేర్కొంది. టిసిఎస్ బ్రాండ్ విలువం 59శాతం పెరిగి 1.90బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు తెలిపింది. తర్వాత మహీంద్రా విలువ 19శాతం పెరిగి 2.01 బిలియన్ డాలర్లకు చేరినట్లు వెల్లడించింది. మొత్తం భారతీయ బ్రాండ్‌ల విలువకు ఆర్థిక సేవలు, టెలికం విభాగాలు కూడా గణనీయ వాటాను సమకూర్చాయని తెలిపింది.




## డ్రైవర్ ఖాతాలో రూ.9వేల కోట్లు..బ్యాంకు సిఇఒ రాజీనామా

తిరువనంతపురం, సెప్టెంబరు 29: ఒక పెద్ద పొరపాటు ఏకంగా సంస్థ అధినేత రాజీనామాకు దారి తీసింది. చెన్నైకి చెందిన ఓ క్యాబ్ డ్రైవర్ ఖాతాలో పొరపాటున రూ.9వేల కోట్లు జమ అయ్యాయి. తమిళనాడు మర్కంటైల్ బ్యాంకులో ఈ ఘటన జరిగింది. చెన్నైకి చెందిన క్యాబ్ డ్రైవర్ రాజ్ కుమార్‌కు తమిళనాడు మర్కంటైల్ బ్యాంకులో ఖాతా ఉంది. పొరపాటున అతడి ఖాతాలో వారంక్రితం రూ.9వేల కోట్లు జమ అయ్యాయి. అది చూసి రాజ్‌కుమార్ ఆశ్చర్యపోయాడు. దాని నిజం అని నమ్మకుండా, స్కామ్ అని అనుమానించాడు. ఇది నిజమా లేక నకిలీయా? అని తెలుసుకుందామని చెప్పి, తన స్నేహితుడికి రూ.21వేలు బదిలీ చేశాడు. సాఫీగానే బదిలీఅయ్యాయి. అరగంట తర్వాత జరిగిన పొరపాటును బ్యాంకు గుర్తించింది. రాజ్‌కుమార్ ఖాతా నుంచి జమ అయిన మొత్తాన్ని వెనక్కి తీసేసుకుంది. ఇప్పుడు తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు ఎండి, సిఇఒ ఎస్ కృష్ణన్ తన పదవికి రాజీనామా చేశారు. తన పదవీకాలం ఇంకా రెండొంతులు మిగిలి ఉన్నప్పటికీ వ్యక్తిగత కారణాల వల్లే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, సెప్టెంబరు 29: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 320.90 పాయింట్లు పెరిగి 65,828.41 వద్ద నిలిచింది. నిఫ్టీ 114.75 పాయింట్లు పెరిగి 19,638.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.04 వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, టాటా మోటార్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, ఎస్‌బిఐ, అల్ట్రాటెక్ సిమెంట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సిఎల్ టెక్, టెక్ మహీంద్రా, టిసిఎస్, ఇన్ఫోసిస్, టైటాన్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## ఎయిర్‌టెల్‌కు ట్రాయ్ రూ.2.81 కోట్ల పెనాల్టీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 29: ప్రముఖ టెలికం సంస్థ భారతీ ఎయిర్‌టెల్‌కు టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ రూ.2.81 కోట్ల జరిమానా విధించింది. అనధికారిక వాణిజ్య కాల్స్‌ను నిరోధించడంలో విఫలమైనందుకు పెనాల్టీ విధించింది. టెలికం కమర్షియల్ కమ్యూనికేషన్స్ కస్టమర్ ప్రిఫరెన్స్ రెగ్యులేషన్స్, 2018 నిబంధనలు ఉల్లంఘించినందుకు 2021 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి గానూ ట్రాయ్ ఈ జరిమానా విధించినట్లు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఎయిర్‌టెల్ పేర్కొంది. అయితే ట్రాయ్ ఆదేశాలను సమీక్షిస్తున్నామని, ఈ విషయంలో తదుపరి ఏం నిర్ణయం తీసుకోవాలన్నది పరిశీలిస్తున్నామని ఎయిర్‌టెల్ పేర్కొంది. మరోవైపు చందాదారులను ఇబ్బంది పెడుతున్న ప్రచార సందేశాలు, కాల్స్‌ను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని గతంలో టెలికం సంస్థలకు ట్రాయ్ ఆదేశాలు జారీచేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.